


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX








ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | No: KNL/3-77(D)/2026-2028 | సంచిక : 271 | శనివారం 10 - 10 -2026 | పేజీలు : 12 | వెల-3






# మీ భూమి మీ హక్కు

## రాజముద్రతో కొత్త పాస్‌బుక్‌ల పంపిణీ

- ప్రకాశం జిల్లాలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన సీఎం చంద్రబాబు
- రూ.166 కోట్లతో పోతుల చెంచయ్య పాలేరు రిజర్వాయర్‌కు శంకుస్థాపన
- అధికారుల పనితీరుపై బహిరంగ సమీక్ష.. పనితీరు మెరుగుపరుచుకోవాలని ఆదేశం
- బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వ నిబద్ధతను పునరుద్ఘాటించిన ముఖ్యమంత్రి

2లో

రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లలా పాలన సాగిస్తామని, ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రకాశం జిల్లా జరుగుమల్లి మండలం నర్సింగోలులో శుక్రవారం ఆయన పర్యటించి, 'మీ భూమి – మీ హక్కు' కార్యక్రమంలో భాగంగా రైతులకు కొత్త పట్టాదారు పాస్‌పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ, దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. రైతు పొలంలో పంట గురించి ఆలోచించాలి గానీ, తన భూమి భద్రతపై ఆందోళన చెందకూడదన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని పునరుద్ఘాటించారు.

**భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం** గత ప్రభుత్వ హయాంలో భూ రికార్డుల విషయంలో జరిగిన అవకతవకలను సరిదిద్ది, రైతులకు పూర్తి భద్రత కల్పిస్తున్నామని చంద్రబాబు తెలిపారు. "మీ భూమి మీదే, హక్కు మీదే, ఆ హక్కును కాపాడే బాధ్యత మాది. అందుకే పాత పాస్‌బుక్‌లపై నాయకుల బొమ్మలు తొలగించి, ప్రభుత్వ రాజముద్రతో గ్యారెంటీ ఇస్తున్నాం" అని అన్నారు. వివాదాస్పద ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేశామని, రైతులను తీవ్రంగా ఇబ్బంది పెట్టిన 22ఏ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించామని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 16.48 లక్షల ఎకరాలను 22ఏ నిషేధిత జాబితా నుంచి తొలగించామని, ప్రకాశం జిల్లాలోనే 3,304 ఎకరాల భూ సమస్యలను పరిష్కరించి 7,980 కుటుంబాల

# బీసీ రిజర్వేషన్లపై వెనక్కి తగ్గేది లేదు



- స్థానిక ఎన్నికల్లో 34 శాతం బీసీ రిజర్వేషన్లకు సుప్రీంకోర్టు బ్రేక్
- ఈ అంశంపై ఏపీ ప్రభుత్వ పిటిషన్‌ను కొట్టివేసిన సర్వోన్నత న్యాయస్థానం
- 34 శాతం కోటాకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేసిన మంత్రి పార్థసారథి
- త్వరలో బీసీ గణన పూర్తి చేసి రిజర్వేషన్లు కల్పిస్తామన్న ప్రభుత్వం

2లో

అన్ని అపాయింట్‌మెంట్లు రద్దు చేసుకున్న అమిత్ షా..

# భద్రతా వలయంలో ఢిల్లీ!

- సీఈసీకి వ్యతిరేకంగా ప్రతిపక్షాల భారీ నిరసనలకు పిలుపు
- ఢిల్లీలో 20 వేల మంది బలగాలతో కఠిన భద్రతా ఏర్పాట్లు
- 57 మెట్రో స్టేషన్ల మూసివేయాలన్న పోలీసులు.. పలు రైల్ల సర్వీసులు రద్దు
- జంతర్ మంతర్ వద్ద నిరసనకు పోలీసుల అనుమతి నిరాకరణ
- పరిస్థితిపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఉన్నతస్థాయి సమీక్షలు

2లో



ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా కాక్రోచ్ జనతా పార్టీ, ప్రతిపక్ష ఇండియా కూటమి తలపెట్టిన భారీ నిరసనల నేపథ్యంలో దేశ రాజధాని ఢిల్లీ కట్టుదిట్టమైన భద్రతా వలయంలోకి వెళ్లింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది.

# అమరావతిలో చెస్ అకాడమీ..

కోనేరు హంపికి మంత్రి లోకేశ్ హామీ



- మంత్రి నారా లోకేశ్‌తో భేటీ అయిన చెస్ గ్రాండ్‌మాస్టర్ కోనేరు హంపి
- అమరావతిలో చెస్ అకాడమీ ఏర్పాటుకు సహకరించాలని విజ్ఞప్తి
- హంపి ప్రతిపాదనకు సానుకూలంగా స్పందించిన మంత్రి
- ప్రభుత్వపరంగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ
- ఒలింపియాడ్ పతకాల విజేతగా నిలిచిన హంపిని అభినందించిన లోకేశ్

2లో

# స్థానిక ఎన్నికలు ఆపేందుకు వైసీపీ కుట్ర



- ఎన్నికలు జరగకపోతే రూ. 12,500 కోట్ల కేంద్ర నిధులు ఆగిపోతాయని వెల్లడి
- బీసీలకు 34% రిజర్వేషన్లు ఇచ్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టీకరణ
- గతంలో వైసీపీయే రిజర్వేషన్లను 24 శాతానికి తగ్గించిందని విమర్శ
- ఓటమి భయంతోనే వైసీపీ కోర్టులకు వెళ్లి ఎన్నికలను అడ్డుకుంటోందని వ్యాఖ్య

వైసీపీ స్థానిక సంస్థల ఎన్నికలను అడ్డుకునేందుకు కుట్రలు పన్నుతోందని, తద్వారా రాష్ట్రానికి రావాల్సిన రూ. 12,500 కోట్ల ఆర్థిక సంఘం నిధులను 2లో

# రావమ్మా.. బతుకమ్మా..!



- ఆటాపాటకు ఊరూరా సిద్ధం
- తెలంగాణ సర్వజనం బిజీ బిజీ
- ఐక్య నారీ శక్తికి ప్రతీక.. బతుకమ్మ సంబురం ప్రత్యేక కథనం
- బతుకమ్మ ఎందుకు జరుపుకుంటారు?
- అసలు చరిత్ర ఏమిటి?
- పూల పండుగ వెనుక ఇంత కథ ఉందా!

2లో

బతుకమ్మ అంటే కేవలం పూలను పేర్చి ఆడుకునే పండుగ కాదు. తెలంగాణ ప్రకృతి, మహిళల జీవన విధానం, వ్యవసాయ సంస్కృతి, నీటి వనరులు, గౌరీదేవి ఆరాధన.. ఇలా ఎన్నో అంశాలతో ముడిపడి ఉన్న పండుగ. అందుకే బతుకమ్మకు చారిత్రక, ఆధ్యాత్మిక, సామాజిక, పర్యావరణ ప్రాధాన్యం ఉందని తెలంగాణ ప్రభుత్వం పేర్కొంటోంది.

**బతుకమ్మను ఎందుకు జరుపుకుంటారు?**

బతుకమ్మను ప్రధానంగా ప్రకృతిని ఆరాధిస్తూ.. గౌరీదేవిని కొలుస్తూ.. కుటుంబం, పంటలు, జీవితం సుభిక్షంగా ఉండాలని

# నోయిడా విమానాశ్రయానికి మోదీ పేరు..

- పేరుమార్పు తీర్మానానికి యోగి మంత్రివర్గం ఆమోదం
- మోదీ 25 ఏళ్ల ప్రజా జీవితం పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్ణయం
- మోదీకి రాష్ట్రంతో ప్రత్యేక అనుబంధం ఉందన్న యోగి

2లో



# ఓటు చోరీపై ఆధారాలు ఇవ్వాలన్న రాష్ట్రపతి..

- రాష్ట్రపతి భవన్‌కు ఇండియా కూటమి నేతలు
- విపక్షాల నిరసనలతో ఢిల్లీలో హై అలర్ట్..
- మెట్రో స్టేషన్ల మూసివేత, ఇంటర్నెట్ నిలిపివేత
- 'చలో ఢిల్లీ'తో కట్టుదిట్టమైన భద్రత..



ప్రధాన ఎన్నికల కమిషనర్ గ్యానేశ్ కుమార్ వ్యవహారంపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నేతృత్వంలోని ఇండియా కూటమి ప్రతినిధి బృందం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును

# జనసేన ఎమ్మెల్యే బాలరాజుపై పవన్ కల్యాణ్ సీరియస్..



- పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజుపై విచారణకు కమిటీ
- జనసేన అధినేత పవన్ కల్యాణ్ కీలక ఆదేశాలు జారీ
- బాలరాజు వ్యవహారశైలిపై తీవ్ర అసంతృప్తితో ఉన్న పవన్
- గతంలో హెచ్చరించినా తీరు మారకపోవడంతో ఆగ్రహం
- కమిటీ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు ఉంటాయని ప్రకటన

2లో

# ఓటు చోరీపై ఆధారాలు ఇవ్వాలన్న రాష్ట్రపతి..

కలిసింది. ఎన్నికల ప్రక్రియలో అక్రమాలు జరిగాయంటూ ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను వివరిస్తూ వినతిపత్రం సమర్పించింది. ఈ భేటీ అనంతరం రాహుల్ గాంధీ మీడియాతో మాట్లాడుతూ.. తమ వాదనలకు సంబంధించిన ఆధారాలను సమర్పించాలని రాష్ట్రపతి కోరినట్లు వెల్లడించారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ప్రధాన ఎన్నికల కమిషనర్ గ్యానేశ్ కుమార్ ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసేందుకు ప్రయత్నించారని తాము రాష్ట్రపతికి తెలిపినట్లు రాహుల్ ఆరోపించారు. అయితే, ఓట్ల చోరీకి సంబంధించిన ఆరోపణలను రాష్ట్రపతి ఖండిస్తారని తాను భావించానని, అయితే తమ వాదనలకు ఆధారాలు ఇవ్వాలని ఆమె కోరడం ఆశ్చర్యం కలిగించిందని పేర్కొన్నారు.

**ఇండియా కూటమి నాలుగు ప్రధాన డిమాండ్లు**
రాష్ట్రపతికి సమర్పించిన వినతిపత్రంలో నాలుగు ప్రధాన డిమాండ్లను ప్రస్తావించినట్లు తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ డెరెక్ ఓబ్రియన్ తెలిపారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ గ్యానేశ్ కుమార్ రాజీనామా చేయాలని, ఎన్నికల కమిషనర్లకు రక్షణ కల్పించే 2023 చట్టాన్ని రద్దు చేయాలని ప్రతిపక్ష కూటమి కోరింది. ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని, తొలగించిన 13.30 కోట్ల మంది ఓటర్ల పేర్లను తిరిగి చేర్చాలని డిమాండ్ చేసింది.అలాగే, అన్ని ఎన్నికల్లో బ్యాలెట్ పేపర్ల విధానాన్ని తిరిగి తీసుకురావాలని, గత రెండేళ్లలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలను రద్దు చేసి సమీక్షించాలని వినతిపత్రంలో కోరినట్లు సమాచారం. ఆయా ఎన్నికల్లో ఓట్ల చోరీ జరిగిందని, అందుకు తమ వద్ద స్పష్టమైన ఆధారాలు ఉన్నాయని ప్రతిపక్ష నేతలు పేర్కొంటున్నారు.

**సీజేఐని కలవనున్న ప్రతిపక్ష నేతలు..** రాష్ట్రపతితో సమావేశం అనంతరం ప్రతిపక్ష నేతలు సుప్రీంకోర్టును కూడా ఆశ్రయించనున్నట్లు రాహుల్ గాంధీ తెలిపారు. సోమవారం భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్‌ను కలిసి, రాష్ట్రపతికి సమర్పించిన వినతిపత్రం ప్రతిని అందజేయనున్నట్లు చెప్పారు. సీఈసీ వ్యవహారంపై న్యాయపరమైన జోక్యం కోరే దిశగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు.రాష్ట్రపతి భవన్‌లో జరిగిన సమావేశానికి రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్, తృణమూల్ కాంగ్రెస్ ప్రతినిధులు, సీపీఎం నేత ఎం.ఏ. బేబీ తదితరులు హాజరయ్యారు. మొత్తం పది మంది సభ్యులతో కూడిన ప్రతినిధి బృందం రాష్ట్రపతిని కలిసింది. మరోవైపు, ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో ప్రతిపక్ష ఎంపీలు సీఈసీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు.

**ఢిల్లీలో భారీ భద్రత.. 57 మెట్రో స్టేషన్ల మూసివేత**
ప్రతిపక్షాల నిరసనలతో పాటు, శనివారం జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) తలపెట్టిన 'చలో ఢిల్లీ' కార్యక్రమం నేపథ్యంలో దేశ రాజధానిలో భద్రతను కట్టుదిట్టం చేశారు. ఈ కార్యక్రమం కారణంగా ట్రాఫిక్ రద్దీ, శాంతిభద్రతల సమస్యలు తలెత్తే అవకాశం ఉందని అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. సీజేపీ నిరసన నేపథ్యంలో కేంద్ర బలగాలకు చెందిన సుమారు 26 వేల మంది భద్రతా సిబ్బందిని మోహరించినట్లు సమాచారం. తమ కార్యకర్తలు, మద్దతుదారులను దేశవ్యాప్తంగా నిర్బంధిస్తున్నారని సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే ఆరోపించారు. బెదిరింపులతో తమ ఉద్యమాన్ని ఆపలేరని వ్యాఖ్యానించారు.భద్రతా కారణాలతో అక్టోబర్ 9 రాత్రి 9 గంటల నుంచి అక్టోబర్ 10న తదుపరి ఆదేశాలు వచ్చేంతవరకు 57 మెట్రో స్టేషన్లలో ప్రవేశ, నిష్క్రమణ ద్వారాలను మూసివేస్తున్నట్లు ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ ప్రకటించింది. జనపథ్, పటేల్ చౌక్, సెంట్రల్ సెక్రటేరియట్, రాజీవ్ చౌక్, న్యూఢిల్లీ, మండీ హౌస్, ఐటీఓ, ఢిల్లీ గేట్, ఖాన్ మార్కెట్, సుప్రీంకోర్టు, కశ్మీరీ గేట్, కరోల్‌బాగ్, జామా మసీదు, హౌజ్ ఖాస్, లజ్‌పత్ నగర్ తదితర స్టేషన్లు ఈ జాబితాలో ఉన్నాయి. ప్రభావిత స్టేషన్లలో న్యూఢిల్లీ మెట్రో స్టేషన్ మినహా ఇంటర్‌చేంజ్ సదుపాయాలు అందుబాటులో ఉంటాయని తెలిపింది.

**24 గంటల పాటు మొబైల్ ఇంటర్నెట్ నిలిపివేత**
జన్‌పథ్‌కర్తవ్య పథ్ కూడలి నుంచి నాలుగు కిలోమీటర్ల పరిధిలో అక్టోబర్ 9 రాత్రి 10 గంటల నుంచి అక్టోబర్ 10 రాత్రి 10 గంటల వరకు మొబైల్ ఇంటర్నెట్ సేవలను నిలిపివేయాలని ఢిల్లీ పోలీసులు ఆదేశించినట్లు సమాచారం. కేంద్ర హోంశాఖ కార్యదర్శి అనుమతితో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా, జియో, ఎంటీఎన్ఎల్ సహా టెలికాం సంస్థలు ఈ ఆదేశాలను అమలు చేయాల్సి ఉంటుందని తెలిపారు.భద్రతా ఆంక్షలు, రహదారులపై బారికేడ్ల కారణంగా ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు కలగకుండా రహదారి మూసివేతలపై పునఃపరిశీలన చేయాలని సుప్రీంకోర్టు అధికారులను సూచించినట్లు వార్తా కథనాలు పేర్కొన్నాయి.

నిరసనల నేపథ్యంలో ఏర్పడే ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని, అక్టోబర్ 10న ఉదయం 4 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల మధ్య న్యూఢిల్లీ, హజ్రత్ నిజాముద్దీన్ స్టేషన్లకు చేరుకోవాల్సిన మెయిల్, ఎక్స్‌ప్రెస్ రైళ్లను రద్దు చేసినట్లు రైల్వే శాఖ తెలిపింది. ఇదిలా ఉండగా, శాంతిభద్రతల పరిరక్షణ చర్యల్లో భాగంగా ఢిల్లీలోని మద్యం దుకాణాలను రెండు రోజుల పాటు మూసివేయాలని ప్రభుత్వం ఆదేశించినట్లు సమాచారం. నిరసనల నేపథ్యంలో మెట్రో, రైలు ప్రయాణాలు, రహదారి రాకపోకలపై ప్రభావం పడే అవకాశం ఉండటంతో ప్రయాణికులు ముందస్తుగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

# 'మీ భూమి-మీ హక్కు'

ఆశలను నిజం చేశామని తెలిపారు. గర్భకండ్రిగ వంటి ఏళ్లనాటి భూములకు సైతం విముక్తి కల్పించామన్నారు. భూ రికార్డులన్నీ డిజిటలైజ్ చేసి, బ్లాక్‌చైన్ టెక్నాలజీతో భద్రపరిచామని, రైతులు తమ ఇంటి నుంచే తమ భూమి వివరాలను ఫోన్‌లో చూసుకోవచ్చని చెప్పారు. ప్రతి నెలా 9వ తేదీన ఈ కార్యక్రమ పురోగతిని తానే స్వయంగా సమీక్షిస్తానని, అవినీతికి ఆస్కారం లేకుండా చూస్తానని హామీ ఇచ్చారు.

**ప్రాజెక్టులకు శంకుస్థాపన.. అభివృద్ధికి బాటలు**ఈ పర్యటనలో భాగంగా, ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న పోతుల చెంచయ్య పాలేరు రిజర్వాయర్ నిర్మాణానికి, పాలేరు నదిపై హైలెవల్ వంతెన నిర్మాణానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టుల ద్వారా 9,500 ఎకరాలకు సాగునీరు, 15 గ్రామాల్లోని 30,000 మందికి తాగునీరు అందుతుందని తెలిపారు. వెలిగొండ ప్రాజెక్టు ఫేజ్-1ను నీళ్లు విడుదల చేశాకే జాతికి అంకితం చేశామని, ఫేజ్-2ను కూడా పూర్తి చేసి ఏటా నీళ్లిచ్చే బాధ్యత తీసుకుంటామని హామీ ఇచ్చారు. రాబోయే మూడేళ్లలో రూ.36 వేల కోట్లతో 35 ప్రాజెక్టులను పూర్తి చేస్తామన్నారు. రామాయపట్నం పోర్టును వేగంగా పూర్తి చేస్తున్నామని, బీపీసీఎల్ రూ.50 వేల కోట్ల పెట్టుబడితో ఈ ప్రాంత రూపురేఖలు మారనున్నాయని అన్నారు. దోనకొండను కీలక పారిశ్రామిక టౌన్‌షిప్‌గా తీర్చిదిద్దుతామని ప్రకటించారు.

**వేదికపైనే 'పబ్లిక్ ఆడిట్'.. అధికారులకు చురకలు**ఈ సభలో అందరి దృష్టినీ ఆకర్షించిన ప్రధాన ఘట్టం.. చంద్రబాబు వేదికపైనే నిర్వహించిన 'పబ్లిక్ ఆడిట్'. జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల అధికారులను వేదికపైకి పిలిచి, ప్రజా స్పందన ఆధారంగా రూపొందించిన పనితీరు గణాంకాలను (పెర్ఫార్మెన్స్ డేటా) చదివి వినిపించారు. రాష్ట్ర సగటుతో పోలిస్తే ప్రకాశం జిల్లా, కొండేపి నియోజకవర్గం ఏయే అంశాల్లో వెనుకబడి ఉందో అంకెలతో సహా వివరించారు. ముఖ్యంగా తాగునీటి సరఫరా (-7.93%), రవాణా శాఖ పన్నులు (-7.32%), రీ-సర్వే (-7.53%), అంగన్‌వాడీ సేవలు, పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వంటి అంశాల్లో ప్రతికూల పనితీరుపై అధికారులను నేరుగా ప్రశ్నించారు. "మీరు సరిగా పనిచేయకపోతే ప్రజలు నన్ను నిందిస్తారు. మీవల్ల నేను మాట పడాలా? పనితీరు మార్చుకోకపోతే కఠిన చర్యలు తప్పవు" అని తీవ్ర స్వరంతో హెచ్చరించారు. అదే సమయంలో గృహ నిర్మాణం (హౌసింగ్), ఇసుక సరఫరా, మత్స్యకార భరోసా వంటి అంశాల్లో మెరుగైన పనితీరు కనబరిచిన అధికారులను అభినందించారు.

**నాలుక చెప్పిందని కాకుండా, మంచి ఆహారం తీసుకోవాలి** రాష్ట్ర ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు చంద్రబాబు తెలిపారు. ఆరోగ్యమే అసలైన సంపద అని, తాను రోజూ మూడు కోడిగుడ్లలోని తెల్లసొనతో చేసిన ఆమ్లెట్ తింటానని, అదే తన ఆరోగ్య రహస్యమని చెప్పారు. ప్రతి ఒక్కరూ తమ వంటగదినే ఔషధశాలగా మార్చుకోవాలని, నాలుక చెప్పిందని కాకుండా శరీరానికి ఏది మంచిదో అదే తినాలని సూచించారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరి ఆరోగ్య రికార్డులను డిజిటలైజ్ చేసి, సరైన సమయంలో మందులు వేసుకునేలా గుర్తుచేసే వ్యవస్థను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.

**సంక్షేమం, రాజకీయ అంశాలపై వ్యాఖ్యలు** ఎన్డీఏ ప్రభుత్వం డబుల్ ఇంజన్ సర్కార్ వేగంతో పనిచేస్తోందని, త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచి ట్రిబుల్ ఇంజన్ సర్కార్‌తో రాష్ట్రాన్ని మరింత వేగంగా అభివృద్ధి పథంలో నడిపిస్తామని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. సూపర్ సిక్స్ పథకాలైన పెన్షన్ల పెంపు, తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏటా మూడు ఉచిత సిలిండర్లు, అన్నదాత సుఖీభవ వంటివి విజయవంతంగా అమలు చేస్తున్నామన్నారు. బీసీ రిజర్వేషన్ల అంశాన్ని ప్రస్తావిస్తూ, తాము 34 శాతానికి పెంచితే, ప్రత్యర్థులు కోర్టులకు వెళ్లి అడ్డుకున్నారని ఆరోపించారు. కోర్టు తీర్పు ఎలా ఉన్నా, పార్టీపరంగా 34 శాతం కంటే ఎక్కువ సీట్లు బీసీలకు ఇచ్చి వారి రాజకీయ ఎదుగుదలకు అండగా ఉంటామని స్పష్టం చేశారు.

**నేను నీతిమంతుడిగా ఉంటే సరిపోదు** నీతివంతమైన రాజకీయాలు చేయడమే తన లక్ష్యమని చంద్రబాబు స్పష్టం చేశారు. "నేను నీతివంతుడిగా ఉంటే సరిపోదు, నా కింద పనిచేసే అధికార యంత్రాంగం, రాజకీయ నాయకులు కూడా అవినీతికి దూరంగా ఉండాలి. చిత్రగుప్తుడిలా అందరి ఖాతాలను రాసుకుంటున్నాను. ప్రజలకు ఇబ్బంది కలిగించే ఎవరినైనా ఉపేక్షించేది లేదు. పిల్లి కళ్లు మూసుకొని పాలు తాగితే ఎవరికీ తెలియదనుకోవడం భ్రమ. నేను 360 డిగ్రీల కోణంలో అందరినీ గమనిస్తున్నాను" అని హెచ్చరించారు. ప్రజాసేవకుడిగా ప్రజల బాగోగులే తనకు ముఖ్యమని, దేశభక్తిని, రాష్ట్రంపై అభిమానాన్ని పిల్లలకు చిన్నతనం నుంచే నేర్పించాలని కోరారు. అంతిమంగా, ఆర్థిక అసమానతలు లేని సమాజాన్ని నిర్మించడమే తన ఆశయమని చంద్రబాబు పునరుద్ఘాటించారు.

# స్థానిక ఎన్నికలు ఆపేందుకు వైసీపీ కుట్ర: మంత్రి కొల్లు రవీంద్ర

నిలిపివేయాలని చూస్తోందని రాష్ట్ర ఎక్సైజ్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.స్వర్గీయ ఎన్టీఆర్ బీసీలకు రాజకీయ రిజర్వేషన్ల పునాది వేయగా, ముఖ్యమంత్రి చంద్రబాబు వాటిని 34 శాతానికి పెంచి వారి ఆత్మగౌరవాన్ని ఇనుమడింపజేశారని కొల్లు రవీంద్ర గుర్తుచేశారు. అయితే, గత ప్రభుత్వం కుట్రపూరితంగా కోర్టుల ద్వారా ఈ రిజర్వేషన్లను 24 శాతానికి తగ్గించి బీసీలకు తీవ్ర అన్యాయం చేసిందని విమర్శించారు. దీనివల్ల దాదాపు 16,800 మంది బీసీలు రాజ్యాంగబద్ధమైన పదవులను కోల్పోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నికల హామీ మేరకు 34 శాతం రిజర్వేషన్ల అమలుపై అసెంబ్లీలో తీర్మానం చేశామని, దీనిపై ఏర్పాటు చేసిన రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వంలోని బీసీ కమిషన్ నివేదిక త్వరలో ప్రభుత్వానికి అందనుందని మంత్రి తెలిపారు. స్థానిక సంస్థల పదవీకాలం ముగిసినందున 16వ ఆర్థిక సంఘం నిధులు సాధించాలంటే ఎన్నికల నిర్వహణ తప్పనిసరని, ఈ క్రమంలో ప్రభుత్వం ముందుకు వెళుతుంటే.. ఓటమి భయంతో వైసీపీ మరోసారి కోర్టులను ఆశ్రయించి ఎన్నికల ప్రక్రియను అడ్డుకోవాలని చూస్తోందని ఆరోపించారు. రాష్ట్ర అభివృద్ధికి కీలకమైన రూ.12,500 కోట్లు రాకుండా అడ్డుకోవడమే వారి దురుద్దేశమని విమర్శించారు.గత ఐదేళ్ల వైసీపీ పాలనలో గ్రామీణ వ్యవస్థ సర్వనాశనమైందని కొల్లు రవీంద్ర మండిపడ్డారు. రాజశేఖర్ రెడ్డి హయాం నుంచే బీసీల ఎదుగుదలను అడ్డుకుంటున్నారని, జగన్ పాలనలో తోట చంద్రయ్య, నందం సుబ్బయ్య వంటి బీసీ నేతల హత్యలు జరిగాయని ఆరోపించారు. ఇప్పుడు కల్లబొల్లి మాటలతో బీసీలను మభ్యపెట్టాలని చూస్తున్నారని, వారి నాటకాలను బీసీ సోదరులు ఎట్టిపరిస్థితుల్లోనూ నమ్మరని హితవు పలికారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం బీసీ కార్పొరేషన్లకు నిధులు కేటాయిస్తోందని, నాయీ బ్రాహ్మణులకు ఉచిత విద్యుత్, గీత కార్మికులకు మద్యం దుకాణాల్లో రిజర్వేషన్లు వంటి హామీలను నెరవేరుస్తోందని వివరించారు. చట్టపరంగా అన్ని అడ్డంకులను అధిగమించి బీసీలకు న్యాయం చేస్తామని, రాష్ట్ర అభివృద్ధి కోసం ఎన్నికలు నిర్వహించి తీరుతామని కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు.

# నోయిడా విమానాశ్రయానికి మోదీ పేరు.

### పేరుమార్పు తీర్మానానికి యోగి మంత్రివర్గం ఆమోదం

### మోదీ 25 ఏళ్ల ప్రజా జీవితం పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్ణయం

### మోదీకి రాష్ట్రంతో ప్రత్యేక అనుబంధం ఉందన్న యోగి

### విమానాశ్రయం తొలి దశను మార్చిలో ప్రారంభించిన ప్రధాని మోదీ

### తొలి దశలో ఏడాదికి 1.2 కోట్ల మంది ప్రయాణికులకు సేవలు

ఉత్తర్‌ప్రదేశ్‌లోని నోయిడాలో ఉన్న జెవార్ అంతర్జాతీయ విమానాశ్రయం పేరును మార్చాలని యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం నిర్ణయించింది. ఇకపై ఈ విమానాశ్రయాన్ని 'నరేంద్ర మోదీ అంతర్జాతీయ విమానాశ్రయం'గా పిలవనున్నారు. ప్రధాని మోదీ ప్రజా సేవలో 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ వెల్లడించారు. ఈ మేరకు రాష్ట్ర మంత్రివర్గం తీర్మానాన్ని ఆమోదించిందని తెలిపారు.శుక్రవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో మొత్తం 39 ప్రతిపాదనలకు ఆమోదం లభించింది. అనంతరం మీడియాతో మాట్లాడిన యోగి.. దేశ, రాష్ట్ర అభివృద్ధిలో మోదీ 25 ఏళ్ల ప్రజా సేవ కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. ఉత్తర్‌ప్రదేశ్‌తో ప్రధానికి ప్రత్యేక అనుబంధం ఉందని, వారణాసి నుంచి ఎంపీగా ఎన్నికైన ఆయన నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు సాగుతోందని చెప్పారు. 2017కు ముందు రాష్ట్రంలో మౌలిక సదుపాయాలు అంతంతమాత్రంగానే ఉండేవని యోగి పేర్కొన్నారు. ప్రస్తుతం ఎక్స్‌ప్రెస్‌వేలు, జాతీయ రహదారులు, మెట్రో, రీజినల్ ర్యాపిడ్ ట్రాన్సిట్ వ్యవస్థలతో రవాణా సౌకర్యాలు గణనీయంగా మెరుగయ్యాయని తెలిపారు. అయోధ్య రామమందిర నిర్మాణం, కాశీ విశ్వనాథ్ కారిడార్ అభివృద్ధి వంటి కార్యక్రమాలను కూడా ప్రస్తావించారు. జెవార్‌లో నిర్మిస్తున్న నోయిడా విమానాశ్రయం ఉత్తర్‌ప్రదేశ్‌కు అందించిన గొప్ప బహుమతిగా యోగి అభివర్ణించారు. ఇది భవిష్యత్తులో దేశంలోనే కీలక విమానయాన కేంద్రంగా ఎదుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ విమానాశ్రయం తొలి దశను ప్రధాని మోదీ ఈ ఏడాది మార్చిలో ప్రారంభించారు. మొదటి దశలో ఏడాదికి సుమారు 1.2 కోట్ల మంది ప్రయాణికులకు సేవలందించే సామర్థ్యం ఉండనుంది. నాలుగు దశల నిర్మాణం పూర్తయితే ఆసియాలోనే అతిపెద్ద విమానాశ్రయాల్లో ఒకటిగా నిలవనుంది.

# బీసీల పట్ల చంద్రబాబుది సవతి ప్రేమ: గోరంట్ల మాధవ్

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించే అంశంలో కూటమి ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. రిజర్వేషన్లను 34 శాతానికి పెంచుతూ జారీ చేసిన జీవోలను కొట్టివేస్తూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది.ఈ పరిణామంపై వైసీపీ నేత, మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ తీవ్రంగా స్పందించారు. చంద్రబాబు ప్రభుత్వం బీసీలను దారుణంగా వంచించిందని ఆయన ఆరోపించారు. కోర్టు తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదని వ్యాఖ్యానించారు. బీసీల పట్ల చంద్రబాబుది సవతి ప్రేమ అని, ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే కేంద్రంపై ఒత్తిడి తెచ్చి పార్లమెంటులో చట్టం చేయించాలని డిమాండ్ చేశారు. మరోవైపు, వైసీపీయే న్యాయపరమైన అడ్డంకులు సృష్టించిందని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలోనే రిజర్వేషన్లు 24 శాతానికి తగ్గాయని గుర్తుచేస్తున్నారు. తాజా తీర్పు నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందిస్తూ.. స్థానిక ఎన్నికల్లో ఎన్డీయే కూటమి తరపున 34 శాతం సీట్లను బీసీలకే కేటాయిస్తామని ప్రకటించారు.

# జనసేన ఎమ్మెల్యే బాలరాజుపై పవన్ కల్యాణ్ సీరియస్..

జనసేన పార్టీకి చెందిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజుపై వస్తున్న ఆరోపణల వ్యవహారంపై డిప్యూటీ సీఎం, పార్టీ అధినేత పవన్ కల్యాణ్ తీవ్రంగా స్పందించారు. బాలరాజుపై వచ్చిన ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపేందుకు పవన్ కల్యాణ్ ఒక ఉన్నత స్థాయి కమిటీని నియమిస్తున్నట్లు జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించింది. ఈ నిర్ణయం పార్టీలో అంతర్గతంగా కలకలం రేపుతోంది. గత కొంతకాలంగా ఎమ్మెల్యే బాలరాజు వ్యవహారశైలి, పనితీరుపై పవన్ కల్యాణ్ తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఇటీవల మీడియాలో ఆయనపై ఆరోపణలు రావడంతో ఈ వ్యవహారాన్ని అధిష్ఠానం సీరియస్‌గా తీసుకుంది. గతంలోనే బాలరాజును పార్టీ కార్యాలయానికి పిలిపించి, గిరిజన ప్రజలకు పారదర్శకమైన, నీతివంతమైన పాలన అందించాలని, వారి సేవకే అంకితం కావాలని పవన్ కల్యాణ్ వ్యక్తిగతంగా సూచించారు. అయినప్పటికీ ఆయన ప్రవర్తనలో మార్పు రాకపోవడంపై పవన్ తీవ్ర అసహనం, విసుగుతో ఉన్నట్లు పార్టీ ప్రకటనలో పేర్కొన్నారు. ఓవైపు 'అడవితల్లి బాట' వంటి కార్యక్రమాల ద్వారా గిరిజన ప్రాంతాల అభివృద్ధికి పార్టీ కృషి చేస్తుంటే, అదే గిరిజన ప్రాంతం నుంచి ఎన్నికైన ప్రజాప్రతినిధి వ్యవహారశైలిపై వస్తున్న ఆరోపణలు పార్టీకి ఇబ్బందికరంగా మారాయి. ఈ నేపథ్యంలోనే పవన్ కల్యాణ్ ఈ విచారణకు ఆదేశించినట్లు తెలుస్తోంది. ఈ కమిటీ క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, వాస్తవాలను నిగ్గు తేల్చి, పార్టీ అధ్యక్షుడికి నివేదిక సమర్పించనుంది. ఆ నివేదిక ఆధారంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజుపై తదుపరి చర్యలు ఉంటాయని జనసేన పార్టీ స్పష్టం చేసింది. దీంతో బాలరాజు రాజకీయ భవిష్యత్తుపై ఉత్కంఠ నెలకొంది.

# ఇక నుంచి కేటీఆర్ మమ్మల్ని గోకకపోయినా.. నేను గోకుతూనే ఉంటా!: వెంకట్ బల్మూర్



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ప్రభుత్వ విప్ వెంకట్ బల్మూర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కేటీఆర్ వ్యవహారశైలిపై సంచలన ఆరోపణలు చేసిన ఆయన, ఇకపై ప్రతీ వారం ఒక సీరియల్ లాగా ఆయన బాగోతాలను బయటపెడతానని హెచ్చరించారు. "ఇక నుంచి కేటీఆర్ మమ్మల్ని గోకకపోయినా, నేను గోకుతూనే ఉంటా" అని వ్యాఖ్యానించిన బల్మూర్, కేటీఆర్ ఇంటికి, పార్టీ ఆఫీసుకు 'గోకుడు మందు' (ఇచ్ గార్డ్) పంపిస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా వెంకట్ బల్మూర్ మాట్లాడుతూ.. తాము కేటీఆర్ బాగోతాలు బయటపెడితే, బీఆర్ఎస్ నేతలు తమ ముఖ్యమంత్రిపై సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టిస్తున్నారని ఆరోపించారు. 2019 నుంచి 2022 మధ్య ఓ సినీ నటితో జరిపిన సోషల్ మీడియా సంభాషణలను కేటీఆర్ ఎందుకు డిలీట్ చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. కేటీఆర్ హోటల్ వ్యాపార రహస్యాలు ప్రజల ముందు ఉంచాలన్నారు. "2015లో రూ.5 కోట్లుగా ఉన్న డెక్కన్ సెరాయ్ హోటల్ షేర్ విలువ, పదేళ్లలో రూ.175 కోట్లకు ఎలా పెరిగింది? ఈ అంశంపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసి విచారణ కోరతాం" అని స్పష్టం చేశారు.ఏ విచారణకైనా సిద్ధమని చెప్పే కేటీఆర్, పాస్‌పోర్ట్ సీజ్ చేయాలన్న పోలీసుల అభ్యర్థనపై కోర్టును ఎందుకు ఆశ్రయించారని బల్మూర్ ప్రశ్నించారు. కేటీఆర్ చెప్పేవి నీతి మాటలని, చేసేవి అవినీతి పనులని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం డ్రగ్స్‌ను అరికట్టేందుకు కృషి చేస్తుంటే, కేటీఆర్ డ్రగ్స్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా మారుతున్నారని తీవ్ర ఆరోపణ చేశారు. తాను చెప్పేవన్నీ అబద్ధాలైతే కేటీఆర్ లైవ్‌లోకి వచ్చి వాస్తవాలు చెప్పాలని, డ్రగ్ టెస్టుకు సిద్ధమని ప్రకటించాలని సవాల్ విసిరారు. ప్రస్తుతం కేసీఆర్ కూడా కేటీఆర్‌తో మాట్లాడటం లేదని, తండ్రీకొడుకుల మధ్య పంచాయతీని నవీన్ రావు తండ్రి కొండల్ రావు పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నారని బల్మూర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ ఎందుకు ఎవరితో కలవడం లేదో బీఆర్ఎస్ మిత్రులు కూడా ఆలోచించాలని ఆయన సూచించారు. అంతేకాకుండా, ఫాంహౌస్ లో కేటీఆర్ కు రహస్య ట్రీట్ మెంట్ అంటూ సంచలన ట్వీట్లు కూడా చేశారు.

# నందిగ్రామ్‌లో బీజేపీ రికార్డు విజయం.. 1.22 లక్షల ఓట్ల భారీ మెజారిటీ!

పశ్చిమ బెంగాల్‌లోని నందిగ్రామ్ అసెంబ్లీ ఉప ఎన్నికలో బీజేపీ చరిత్ర సృష్టించింది. ఆ పార్టీ అభ్యర్థి హసిరాణి రథ్ ఏకంగా 1,22,753 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించారు. 1967 నుంచి నందిగ్రామ్‌లో గెలిచిన అభ్యర్థుల మెజారిటీల్లో ఇదే అత్యధికం. ఈ ఫలితంతో బీజేపీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది.హసిరాణి రథ్‌కు 1,64,427 ఓట్లు రాగా, కాంగ్రెస్ అభ్యర్థి మిలన్ ప్రధాన్‌కు 41,674 ఓట్లు వచ్చాయి. దీంతో కాంగ్రెస్ రెండో స్థానంలో నిలిచింది. సీపీఐ అభ్యర్థి శాంతి గోపాల్ గిరికి 5,779 ఓట్లు వచ్చాయి. ఆలిండియా సెక్యులర్ ఫ్రంట్ అభ్యర్థి అలీ మహమ్మద్ సబీర్ మీరాజ్ ఖాన్ 1,607 ఓట్లతో నాలుగో స్థానంలో నిలిచారు. డెమోక్రటిక్ తృణమూల్ కాంగ్రెస్‌కు కేవలం 853 ఓట్లు మాత్రమే వచ్చాయి.ఈ ఎన్నికల్లో మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ పోటీకి దూరంగా ఉంది. ఆ పార్టీ అభ్యర్థి సంచిత ప్రధాన్ దే చివరి నిమిషంలో నామినేషన్ ఉపసంహరించుకున్నారు. అనంతరం కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు ఇస్తున్నట్లు మమతా బెనర్జీ ప్రకటించారు. అయినప్పటికీ బీజేపీకి కాంగ్రెస్ గట్టి పోటీ ఇవ్వలేకపోయింది. నందిగ్రామ్‌లో గతంలో అత్యధిక మెజారిటీ రికార్డు ప్రస్తుత ముఖ్యమంత్రి సువేందు అధికారి పేరిట ఉండేది. 2016లో తృణమూల్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన ఆయన 81,230 ఓట్ల మెజారిటీతో గెలిచారు. ఈసారి బీజేపీ అభ్యర్థి అంతకంటే ఎక్కువ మెజారిటీ సాధిస్తారని తాను ముందే అంచనా వేసినట్లు సువేందు అధికారి తెలిపారు. మైనారిటీ ఓట్లలోనూ బీజేపీ అభ్యర్థికి మద్దతు లభించిందని ఆయన పేర్కొన్నారు.

# బీసీ రిజర్వేషన్లపై వెనక్కి తగ్గేది లేదు

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రయత్నాలకు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఈ రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూ గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది.రిజర్వేషన్ల పరిమితి 50 శాతానికి మించరాదన్న నిబంధనను అధిగమించేందుకు అవసరమైన శాస్త్రీయ సమాచారాన్ని ప్రభుత్వం సమర్పించలేదని పేర్కొంటూ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు సమర్థించింది. దీంతో ప్రస్తుతానికి స్థానిక ఎన్నికల్లో 34 శాతం బీసీ కోటాను అమలు చేసేందుకు చట్టపరమైన ఆటంకాలు ఏర్పడ్డాయి.ఈ తీర్పు నేపథ్యంలో మంత్రి కొలుసు పార్థసారథి స్పందిస్తూ, తమ ప్రభుత్వం బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. "బీసీ రిజర్వేషన్ల విషయంలో న్యాయపరంగా ముందుకెళ్లాలని సుప్రీంకోర్టు చెప్పింది. రిజర్వేషన్లు ఇవ్వొద్దని చెప్పలేదు. త్వరలోనే బీసీ గణన పూర్తి చేసి, దానికి ఆమోదం పొంది రిజర్వేషన్లు కల్పిస్తాం. స్థానిక ఎన్నికలు నిర్వహించకపోతే కేంద్ర ఆర్థిక సంఘం నిధులు నిలిచిపోతాయి" అని ఆయన వివరించారు. ఈ సందర్భంగా వైసీపీపై మంత్రి విమర్శలు చేశారు. ప్రజాస్వామ్యంపై, ఎన్నికలపై వైసీపీకి నమ్మకం లేదని, గత రెండున్నరేళ్లలో ఆ పార్టీ ఎమ్మెల్యేలు ప్రజా సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడలేదని ఆయన ఆరోపించారు. చట్టపరంగా ఇబ్బందులు ఎదురైనా, తెలుగుదేశం పార్టీ పరంగా బీసీలకు సముచిత రాజకీయ అవకాశాలు కల్పిస్తామని పార్థసారథి హామీ ఇచ్చారు.

# అన్ని అపాయింట్‌మెంట్లు రద్దు చేసుకున్న అమిత్ షా.. భద్రతా వలయంలో ఢిల్లీ!

20,000 మందికి పైగా పోలీసులు, పారామిలిటరీ బలగాలను మోహరించి, దేశ రాజధానిలో భారీ భద్రతా ఏర్పాట్లు చేసింది.పరిస్థితి తీవ్రత దృష్ట్యా కేంద్ర హోంమంత్రి అమిత్ షా తన అధికారిక పర్యటనలు, అపాయింట్‌మెంట్లు రద్దు చేసుకున్నారు. గత రెండు రోజులుగా ఆయన ఉన్నతాధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ, భద్రతా చర్యలను స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. మరోవైపు, ఈరోజు జంతర్ మంతర్ వద్ద తలపెట్టిన నిరసన ప్రదర్శనకు పోలీసులు అనుమతి నిరాకరించారు.భద్రతా చర్యల్లో భాగంగా, ఢిల్లీలోని 57 మెట్రో స్టేషన్లను రెండు రోజుల పాటు మూసివేయాలని పోలీసులు మెట్రో అధికారులను కోరారు. అలాగే, న్యూఢిల్లీ, హజ్రత్ నిజాముద్దీన్ స్టేషన్లకు వచ్చే పలు రైళ్లను ఈరోజు రద్దు చేస్తున్నట్లు రైల్వే శాఖ ప్రకటించింది. జంతర్ మంతర్ పరిసరాల్లో సీసీటీవీలు, ఫేషియల్ రికగ్నిషన్ కెమెరాలతో నిఘాను కట్టుదిట్టం చేశారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ నివాసం, ఈసీ కార్యాలయం వద్ద ఇప్పటికే ఉన్న జడ్+ భద్రతతో పాటు భారీగా భద్రతను పెంచారు. ఇదిలా ఉండగా, ఢిల్లీకి వస్తున్న తమ కార్యకర్తలను నాగ్‌పూర్, భోపాల్ వంటి నగరాల్లోనే పోలీసులు అడ్డుకుంటున్నారని సీజేపీ నేతలు ఆరోపిస్తున్నారు. సోషల్ మీడియా పోస్టులపై కూడా ప్రత్యేక నిఘా పెట్టినట్లు అధికారులు వెల్లడించారు.

# అమరావతిలో చెస్ అకాడమీ..

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో అంతర్జాతీయ స్థాయి చెస్ అకాడమీని ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం సానుకూలత వ్యక్తం చేసింది. ఈ మేరకు ప్రఖ్యాత చదరంగ క్రీడాకారిణి, గ్రాండ్‌మాస్టర్ కోనేరు హంపి చేసిన విజ్ఞప్తి పట్ల రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ సానుకూలంగా స్పందించారు. అకాడమీ స్థాపనకు ప్రభుత్వం తరఫున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఆయన భరోసా ఇచ్చారు.శుక్రవారం ఉండవల్లిలోని తన నివాసంలో మంత్రి లోకేశ్‌తో కోనేరు హంపి, ఆమె తండ్రి అశోక్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఇటీవల జరిగిన చెస్ ఒలింపియాడ్‌లో అద్భుత ప్రతిభ కనబరిచిన హంపిని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ఈ టోర్నీలో భారత మహిళల జట్టు కాంస్య పతకం సాధించడంలోనూ, వ్యక్తిగత విభాగంలో బోర్డు-1పై కాంస్యం గెలవడంలోనూ హంపి పోషించిన కీలక పాత్రను ఆయన ప్రశంసించారు. భవిష్యత్ తరం క్రీడాకారులను ప్రోత్సహించే లక్ష్యంతో అమరావతిలో ఒక ప్రత్యేక చెస్ అకాడమీని ఏర్పాటు చేయాలన్న తన ఆకాంక్షను హంపి మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ బృహత్కార్యానికి ప్రభుత్వం మద్దతుగా నిలవాలని ఆమె కోరారు. దీనిపై తక్షణమే స్పందించిన మంత్రి లోకేశ్, రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. అకాడమీ ఏర్పాటుకు అవసరమైన అన్ని రకాల సహాయాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ నిర్ణయంతో ఆంధ్రప్రదేశ్‌లో చదరంగ క్రీడకు మరింత ప్రోత్సాహం లభించనుంది.

# ఎఐఎస్ఎఫ్ఎఐవైఎఫ్ చేగువేరా 59 వర్ధంతి- నివాళి.

## ప్రపంచ పోరాటాలకు చిహ్నం చేగువేరా.

**బేతంచెర్ల అక్టోబర్ 9 ( నంది పత్రిక ).** బేతంచర్ల పట్టణంలోని సీపీఐ కార్యాలయం నందు ఎఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో చేగువేరా 59వ వర్ధంతి సమావేశాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ మండల కార్యదర్శి భార్గవ్.యన్నా మండల సహాయ కార్యదర్శి తాలూకా తిరుమలేష్,డి. దస్తగిరి హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు అనంతరం మాట్లాడుతూ1928 జూన్ 14న అర్జెంటీనా దేశంలోని రొసారియా పట్టణంలో జన్మించి బ్యూనాస్ ఎయిర్స్ యూనివర్సిటీలో మెడిసిన్ పూర్తిచేసిన అనతికాలంలోనే లాటిన్ అమెరికా తిరిగి అక్కడున్న ప్రజలందరి బతుకులు మార్చడం కోసం,ఏ వైద్యం చేయగలం,ఏ మెడిసిన్ ఇవ్వగలం అంటూ మదనపడుతున్న సమయంలోనే,1955 మెక్సికోలో క్యూబా ప్రవాస విప్లవకారుడు ఫైడల్ కాస్ట్రోతో పరిచయం ఏర్పడింది. క్యూబా విప్లవంలో డాక్టర్గా చేరాడు.దోపిడీకి గురవుతున్న ప్రజలకు విప్లవాత్మక మెడిసిన్ అవసరమని భావించి విప్లవకారుడిగా పరిణితి చెంది, విప్లవ గెరిల్లా దళానికి నాయకుడయ్యాడు.క్యూబా స్వాతంత్ర్యం కోసం అస్తమా వ్యాధిని సైతం లెక్కచేయకుండా, చే నిజమైన గెరిల్లా నాయకుడయ్యాడు.1959లో ఆవిష్కృతమైన స్వాతంత్ర్య క్యూబాలో చేగువేరా పరిశ్రమల మంత్రిగా,జాతీయ బ్యాంకు అధ్యక్షుడిగా,ప్రణాళిక సంఘం అధ్యక్షుడిగా,రక్షణ కేంద్రాల అధిపతిగా,ఆర్థిక,మైత్రీ బృందాల సభ్యులుగా ఎన్నో బాధ్యతలు తన 39 ఏండ్ల ప్రాయంలోనే నిర్వహించాడు.అయితే తన కాలం కంటే ముందున్నవారు దార్శనికులు,అందరి అభిమానాన్నీ చూరగొన్నవారు అగ్రనాయకులు,సవాళ్లు సమరాల్లో ముందున్నవాళ్ళు సాహసికులు అంటారు.ఈ మూడింటికీ చేగువేరా అచ్చుగుద్దినట్టు సరిపోతాడు. అయినప్పటికీ నిరంతర సాహసికుడిగానే వెలుగొందు తుంటాడని అనడంలో ఎటువంటి సందేహం లేదు. ఎందుకంటే ఎన్ని పదవులున్నప్పటికీ అన్నింటినీ వదిలేసి తను అత్యంత ఇష్టపడే స్నేహితుడుకాస్ట్రో, క్యూబా ప్రజలకూ 1965లో వీడ్కోలు పలికి ఎన్నో దేశాలు తిరిగాడు. సైనిక ప్రభుత్వం చేత ఎంతో ఘోరంగా పీడింపబడుతున్న బొలీవియా దేశ ప్రజలను విముక్తం చేసే బాధ్యతను భుజాన వేసుకుని కమ్యూనిస్టు గెరిల్లాదళాన్ని స్వయంగా తయారు చేసుకుని విప్లవోద్యమాన్ని నిర్మించి నాయకత్వం వహించాడు. తన విప్లవ గెరిల్లా మేధస్సుతో పరిమితమైన యాభైమంది గెరిల్లాలతో 1800మంది కల్గిన బొలీవియా నియంత సైన్యాలను గడగడలాడించాడు.ఆ క్రమంలోనే దుర్మార్గమైన అమెరికా సి.ఐ.ఎ ఆయుధ సంపత్తంతా రంగంలోకి దిగి 1967 అక్టోబర్ 9న బొలీవియా పర్వతశ్రేణుల్లో నుంచి చేగువేరా పయనమై.చే ప్రపంచమంతా విప్లవోద్యమాన్ని నిర్మించాలన్న ఆయన ఆలోచనను తట్టుకోలేక అమెరికా సామ్రాజ్యవాదులు కుట్రపన్ని చే ను అంత మొందించారు. అయినా అమెరికాకు ఆశాభంగం తప్పలేదు. తత్ఫలితంగానే చేగువేరా నేల నలుదిక్కులా పయనించాడు.ప్రజల నరాల్లో చైతన్యమై ప్రవహించాడు.రగిలే అగ్నికణమయ్యాడు.చేగువేరా జీవిత చరిత్ర వందభాషల్లోకి అనువాదమైంది. లాటిన్ అమెరికా నుంచి యూరప్ ఖండం వరకు,ఆసియా ఖండం నుంచి ఆఫ్రికా ఖండం వరకు జరిగే ప్రతీ ఉద్యమ చిహ్నం చే రూపమే. యుద్ధం–యుద్ధం. అని ఊగిపోతున్న అనేకమందికి 1964లో ఐక్యరాజ్యసమితి సదస్సులో చే మాట్లాడిన మాటలు కనువిప్పు కల్గిస్తాయి. ఈ నేల మీద జరిగే ప్రతి యుద్ధం మాటున అమెరికా సామ్రాజ్య వాదుల ప్రోత్సాహం, ప్రాద్బలం వుంటుంది. అది మామూలు సందర్భాల్లో చేసుకునే వ్యాపారం కంటే వెయ్యి రెట్లు ఎక్కువ వ్యాపారం యుద్ధ సమయంలో చేసుకుంటుంది. సహజ వనరులు,దేశ సంపద దోపిడీ ఎక్కువగా జరుగుతుంది.ఫక్తు వ్యాపార దృష్టితోనే శ్వేతసౌధం యుద్ధాలను ప్రేరేపించి ఆయుధాలు అమ్ముకుంటోంది. ప్రపంచ దేశాలన్నింటా శాంతి సహజీవనం సాగించాలనే మార్క్సిస్టులుగా మేము ప్రపంచ శాంతిని ప్రేమిస్తాం.అందుకే అమెరికా కుట్రల కవ్వింపు చర్యల్లో పడి మూడో ప్రపంచ



దేశాలు తమని మృత్యు కుహరంలోకి నెట్టుకోవద్దు..! అని చెప్పిన విషయాన్ని మన దేశ పౌరులతోపాటు పాలకులు కూడా గమనించాల్సిన అవసరం నేడున్నది. చావుకు ఎన్నడూ భయపడని మహోన్నత వ్యక్తిత్వం చేగువేరాది. చావునోట్లోకెళ్ళి చావునే చీల్చి చెండాడిన ధీరోదాత్తుడు. అందుకే ప్రపంచంలో ఎక్కడ పోరాటం జరుగుతుందో అక్కడ సమాజాన్ని మరింత ఎరు పెక్కించడం కోసం పోరాడి చనిపోవడమే అరుదైన గౌరవం అంటాడు.ఆ నేపథ్యంలోనే మార్ల్బ కోరిన అంతర్జాతీయ విప్లవకారుడు,ధిక్కార స్వరం జాషువా అన్న విశ్వనరుడు చేగువేరా..! అయ్యాడు.కాబట్టే చే ఇవాళ ప్రపంచ యువతకు ఐకాన్ అయ్యాడు.ఆడా మగా అన్న తేడాలేకుండా అందరి గుండెల్లో స్ఫూర్తి నింపు తున్నాడు.చే అంటే ఎవరో తెలియ కుండానే ఫ్యాషన్గా స్వీకరించినోడు రేపైనా,ఆ పైనెప్పుడైనా చేగువేరా గురించి తెలుసుకో కుండా వుండలేదు. అలా తెలుసుకున్న నాడు, తెలుసుకున్న వారు ఇక మీదట వారిలా వుండలేరు. అన్యాయాన్ని అణుమాత్రం కూడా సహించలేని గుణం వారిని ఆవహిస్తుంది.వారు అనుక్షణం ప్రశ్నిస్తూ పయ నిస్తుంటారు.మోకాళ్ళ మీద కూర్చొని వున్నవారు కూడా అబద్ధంపై,అన్యాయంపై నిటారుగా నిలబడి కల బడతారు. అలా చేసినప్పుడే వారు చేగువేరా మిత్రుల వుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్ నాయకులు మధు, రమేష్ రెడ్డి,గౌరీ ఉదయ్,దేవరాజు,గోపి,శేషాద్రి, రాముడు,శివ,హమీద్,సమీర్, రసూల్,జగన్,రామ్ కిషోర్, రాజేష్,వినోద్,మణితేజ, భరత్.తదితరులు పాల్గొన్నారు.

# రైతు ప్రయోజనాలను తాకట్టుపెట్ట రూ.66 వేలకూ రెండెకరాల భూమి 33 ఏళ్లకు తెలుగు దేశం పార్టీకి అప్పగిస్తారా?






**రైతు ప్రయోజనాలను, ఆహార భద్రతను దెబ్బతీసే నిర్ణయాలను ఉపసంహరించుకోవాలి**

**గాంధీ చౌక్‌లో అఖిలపక్ష ఐక్యవేదిక 'ప్రజా భిక్షాటన'**

**నూనెపల్లె మార్కెట్ యార్డు భూమి కేటాయింపు రద్దు, అర్.ఏ.అర్.ఎస్ నుంచి తాత్కాలిక కలెక్టరేట్ తరలింపే ప్రధాన డిమాండ్లు**

**"ప్రజా ఆస్తులు ప్రజలకే చెందాలి"**

**గాంధీ చౌక్‌లో భారీ స్పందన ప్రజా భిక్షాటన ద్వారా సేకరించిన నిధులను సోమవారం పి.జి.అర్.ఎస్ లో కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి అందజేత**

**రైతు ప్రయోజనాల కోసం ఉద్యమం కొనసాగుతుంది**

**అఖిలపక్ష ఐక్యవేదిక**

**నంద్యాల సిటీ బ్యూరో అక్టోబర్ 9 ( నంది పత్రిక )** ప్రజలకు, రైతులకు ఉపయోగపడాల్సిన ప్రభుత్వ భూములను రాజకీయ అవసరాలకు కేటాయించడాన్ని నిరసిస్తూ నంద్యాల అఖిలపక్ష ఐక్యవేదిక ఆధ్వర్యంలో శుక్రవారం గాంధీ చౌక్‌లో 'ప్రజా భిక్షాటన' కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజాసంఘాలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, రైతులు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమానికి మద్దతు తెలిపారు.నూనెపల్లె మార్కెట్ యార్డు భూమి కేటాయింపు రద్దు, అర్.ఏ.అర్.ఎస్ ప్రాంగణంలోని తాత్కాలిక కలెక్టరేట్‌ను వెంటనే తరలించడం ప్రధాన డిమాండ్లుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు తెలిపారు.

**రూ.66 వేలకే 33 ఏళ్లకు రెండెకరాల మార్కెట్ యార్డు భూమి?**

"మార్కెట్ యార్డులను అభివృద్ధి చేసి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని చెబుతున్న ప్రభుత్వం, మరోవైపు రైతుల ప్రయోజనాలకు ఉపయోగపడాల్సిన మార్కెట్ యార్డు భూమిని నిర్వీర్యం చేసి రాజకీయ పార్టీ కార్యాలయానికి ఎలా కేటాయిస్తుంది?" అని నాయకులు ప్రశ్నించారు.నూనెపల్లె మార్కెట్ యార్డుకు చెందిన రెండు ఎకరాల భూమిని 33 ఏళ్లపాటు లీజుకు కేటాయించడం పట్ల వారు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎకరాకు సంవత్సరానికి రూ.1,000 చొప్పున రెండు ఎకరాలకు ఏడాదికి రూ.2,000, 33 ఏళ్లకు మొత్తం రూ.66,000 మాత్రమే ప్రభుత్వానికి లభిస్తుందని వారు పేర్కొన్నారు. ప్రభుత్వానికి రావాల్సిన ఈ రూ.66,000ను ప్రజల నుంచే 'భిక్షాటన' రూపంలో సేకరించి ప్రభుత్వానికి చెల్లించడం ద్వారా, ప్రజా ఆస్తి విలువను ప్రజలే గుర్తుచేస్తున్నారని తెలిపారు.ప్రజా భిక్షాటనలో సేకరించిన మొత్తాన్ని సోమవారం లిలిప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక లిలిలో జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి అందజేస్తామని ప్రకటించారు.రైతుల ఉత్పత్తుల విక్రయానికి, మార్కెట్ సదుపాయాల అభివృద్ధికి, గిడ్డంగులు, కోల్డ్ స్టోరేజీలు, ఆధునిక మార్కెటింగ్ వ్యవస్థల ఏర్పాటుకు ఉపయోగపడాల్సిన మార్కెట్ యార్డు భూమిని రాజకీయ పార్టీ కార్యాలయానికి ఎందుకు కేటాయించాల్సి వచ్చిందని వారు ప్రశ్నించారు. నూనెపల్లె మార్కెట్ యార్డు భూమి కేటాయింపును తక్షణమే రద్దు చేసి, ఆ భూమిని రైతులు, ప్రజల ప్రయోజనాలకు వినియోగించాలని డిమాండ్ చేశారు. 'జాతీయ విత్తన కేంద్రం' హామీ ఇచ్చి అర్.ఏ.అర్.ఎస్ లో కలెక్టరేట్ కొనసాగిస్తారా?రాయలసీమ వ్యవసాయాభివృద్ధికి, విత్తన పరిశోధనలకు, రైతులకు నాణ్యమైన వ్యవసాయ పరిజ్ఞానాన్ని అందించడానికి నంద్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం అత్యంత కీలకమైన సంస్థ అని నాయకులు పేర్కొన్నారు. 2014 ఆగస్టు 15న ఉమ్మడి కర్నూలు జిల్లాను 'విత్తన రాజధాని'గా అభివృద్ధి చేస్తామని ఇచ్చిన హామీని వారు గుర్తుచేశారు.జిల్లాను జాతీయ స్థాయి విత్తన కేంద్రంగా అభివృద్ధి చేయాల్సిన సమయంలో, వ్యవసాయ పరిశోధనలకు అంకితమైన అర్.ఏ.అర్.ఎస్ ప్రాంగణంలోనే తాత్కాలిక కలెక్టరేట్‌ను కొనసాగించడం వల్ల పరిశోధనా మౌలిక వసతులు, భూములు, భవిష్యత్ వ్యవసాయ అవసరాలపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.అర్.ఏ.అర్.ఎస్. ప్రాంగణంలోని తాత్కాలిక కలెక్టరేట్‌ను వెంటనే ప్రత్యామ్నాయ ప్రదేశానికి తరలించాలని,అర్.ఏ.అర్.ఎస్ పరిశోధనా భూములు, ప్రయోగశాలలు, మౌలిక వసతులను పూర్తిగా పరిరక్షించాలని డిమాండ్ చేశారు.కలెక్టరేట్ తరలింపు కోసం కూడా అవసరమైతే ప్రజల నుంచి ప్రతీకాత్మకంగా నిధులు సమీకరించి ప్రభుత్వానికి అందించడానికి సిద్ధంగా ఉన్నామని అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు తెలిపారు.

**ఉద్యమం కొనసాగుతుంది**రైతుల ప్రయోజనాలు, వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థ, వ్యవసాయ పరిశోధనా సంస్థల పరిరక్షణ ఇవన్నీ ప్రజా ప్రయోజనాలతో ముడిపడి ఉన్న అంశాలని నాయకులు స్పష్టం చేశారు.మార్కెట్ యార్డులు రైతుల ఉత్పత్తుల విక్రయానికి, అర్.ఏ.అర్.ఎస్ వంటి పరిశోధనా కేంద్రాలు రైతాంగ భవిష్యత్తుకు అండగా నిలవాలని అన్నారు.నూనెపల్లె మార్కెట్ యార్డు భూమి కేటాయింపు రద్దు, అర్.ఏ.అర్.ఎస్ నుంచి తాత్కాలిక కలెక్టరేట్ తరలింపు జరిగే వరకు ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఉద్యమాన్ని కొనసాగిస్తామని ప్రకటించారు.రాయలసీమకు న్యాయం చేయకపోతే ప్రత్యామ్నాయ రాజకీయ వేదికపై ఆలోచించాల్సి వస్తుంది రాయలసీమకు ఇచ్చిన హామీల అమలుపై అఖిలపక్ష ఐక్యవేదిక కరపత్రాలు, ప్రచార కార్యక్రమాల ద్వారా ప్రజల్లో విస్తృత అవగాహన కల్పిస్తుందని నాయకులు తెలిపారు.రాయలసీమకు సంబంధించిన సమస్యలపై టీడీపీ,వైసీపీ,కాంగ్రెస్,బిజెపి , జనసేన సహా అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు స్పందించాలని కోరారు. రాయలసీమ ప్రజల సమస్యలు, హక్కులు, అభివృద్ధి అంశాలపై రాజకీయ పార్టీలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే, ప్రజాస్వామ్య పద్ధతుల్లో ప్రత్యామ్నాయ రాజకీయ వేదికను నిర్మించాల్సిన అవసరంపై ప్రజలతో కలిసి ఆలోచించాల్సి వస్తుందని అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు తెలిపారు.

**ప్రధాన డిమాండ్లు**

1. నూనెపల్లె మార్కెట్ యార్డులో రెండు ఎకరాల భూమి కేటాయింపును తక్షణమే రద్దు చేయాలి. 2. అర్.ఏ.అర్.ఎస్. ప్రాంగణంలోని తాత్కాలిక కలెక్టరేట్‌ను వెంటనే తరలించాలి. 3. అర్.ఏ.అర్.ఎస్ ను వ్యవసాయ పరిశోధనలకు అనుగుణంగా మరింత బలోపేతం చేయాలి. 4. ప్రభుత్వ భూములను ప్రజా ప్రయోజనాలకే వినియోగించాలి. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ఐక్యవేదిక కన్వీనర్ ఏరువ రామచంద్రారెడ్డి, రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి, ఎస్.డి. పి ఐ నంద్యాల జిల్లా అధ్యక్షులు ఏజెస్ హుస్సేన్, సిపిఐ రైతు నాయకులు బాబా ఫక్రుద్దీన్, క్రిస్టియన్ జేఏసీ నాయకులు జానయ్య, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ ఐక్యవేదిక నాయకులు రామకృష్ణారెడ్డి, అనంతపురం జలసాధన సమితి కన్వీనర్ రామ్ కుమార్, కర్నూలు జిల్లా జలసాధన సమితి కన్వీనర్ శేషాద్రిరెడ్డి, విరసం నాయకులు అరుణ్, రాయలసీమ విద్యావంతుల వేదిక నాయకులు భాస్కర్ రెడ్డి, కర్నూలు జిల్లా రైతు నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, ముస్లిం ఐక్యవేదిక నంద్యాల జిల్లా వైస్ ప్రెసిడెంట్ షేక్ పెద్ద మున్నా, మున్సిపల్ కౌన్సిల్ మాజీ ఫ్లోర్ లీడర్ శంకరయ్య, మజీద్ ఖాన్, వాల్మీకి సంఘం అధ్యక్షులు బోయ పులికొండన్న, ఎస్సార్బీ సి ఆయకట్టు రైతు సంఘం నాయకులు శ్రీనివాసరెడ్డి, ఏరువ రామిరెడ్డి, తెలుగుగంగ ఆయకట్టు రైతు నాయకులు సాకేశ్వరరెడ్డి, సదాశివారెడ్డి, ఖజ కెనాల్ ఆయకట్టు రైతు నాయకులు చిన్న రామకృష్ణారెడ్డి, వెలుగోడు మండల రైతు సంఘం నాయకులు భాస్కర్, నస్రుల్లాఖాన్, గడివేముల మండల రైతు నాయకులు రామ్మోహన్, సంజీవరెడ్డి, పాణ్యం మండల రైతు నాయకులు మురళీధర్, గోస్పాడు మండల రైతు నాయకులు సుబ్బారెడ్డి, నంద్యాల మండల రైతు నాయకులు కృష్ణారెడ్డి, బండిఆత్మకూరు రైతు సంఘం నాయకులు నారాయణ, శివరామిరెడ్డి, మున్సిపల్ కార్మికుల సంఘం నాయకులు షణ్ముఖరావు, సమితి కార్యవర్గ సభ్యులు, రైతులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.





## ప్రాథమిక ఆరోగ్య కేంద్రము తనిఖీ

### జిల్లా నోడల్ ఆఫీసర్ జగదీష్ చంద్ర రెడ్డి .



**బేతంచెర్ల అక్టోబర్ 9 ( నంది పత్రిక ).** నంద్యాల జిల్లా బేతంచెర్ల మండలం ఆర్ఎస్..రంగాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను నంద్యాల జిల్లా నోడల్ ఆఫీసర్ జగదీశ చంద్ర రెడ్డి తనిఖీ నిర్వహించి ఆరోగ్య కేంద్రం యొక్క ఆరోగ్య సూచికలు గురించి వివరించారు. బాలికల యుక్త వయసు వచ్చిన తరువాతనే వివాహం చేయాలన్నారు.టీనేజీ ల్లో గర్భిణీ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.వాటివల్ల జరిగే అనర్ధలు మరియు పుట్టిన పిల్లలందరికి వ్యాధి నిరోధక టీకాలు వేయాలి. తల్లులు వారు తీసు కోవలసిన జాగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అబ్దుల్ అలీం, డాక్టర్ మెహతాబ్ మరియు గఫార్, ధరుణమ్మ సుబ్బరాజ, రాజ్యలక్ష్మి స్వర్ణ ఎఎన్ఎం లు సిహెచ్ లు పాల్గొన్నారు.

## ప్రపంచ అంతరిక్ష వారోత్సవ పోటీల్లో శ్రీ శాంతినికేతన్ విద్యార్థుల ప్రతిభ



**నంద్యాల సిటీ బ్యూరో అక్టోబర్ 9 ( నంది పత్రిక )** ఎస్వీఆర్ ఇంజినీరింగ్ కళాశాల, నంద్యాలలో నిర్వహించిన ప్రపంచ అంతరిక్ష వారోత్సవం2026 పోటీల్లో నంద్యాల క్రాంతినగర్‌లోని శ్రీ శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి మూడు బహుమతులు సాధించారు.స్టేట్ బోర్డు, సీబీఎస్ఈ విభాగాలకు చెందిన విద్యార్థులు ఈ విజయాలు సాధించి పాఠశాలకు కీర్తి ప్రతిష్ఠలు తీసుకొచ్చారు. సీబీఎస్ఈ విభాగానికి చెందిన ఐదో తరగతి విద్యార్థి హర్షవర్ధన్ డ్రాయింగ్ పోటీలో విజేతగా నిలిచాడు. ఎనిమిదో తరగతి సీబీఎస్ఈ విద్యార్థి మధుసాయి ఎక్స్‌టెంపోర్ స్పీచ్ పోటీలో బహుమతి సాధించాడు. అలాగే స్టేట్ బోర్డు విభాగానికి చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థి పూర్ణచంద్ర ఎక్స్‌టెంపోర్ స్పీచ్ పోటీలో విజేతగా నిలిచి పాఠశాల ప్రతిభను చాటాడు. విద్యార్థుల విజయాల పట్ల పాఠశాల కరస్పాండెంట్ రమ్య హర్షం వ్యక్తం చేసి, విజేతలను అభినందించారు. విద్యార్థులను పోటీలకు సిద్ధం చేయడంలో కృషి చేసిన సైన్స్, ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులను కూడా ఆమె ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మకత, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు ఇటువంటి పోటీలు ఎంతో దోహదపడతాయని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. భవిష్యత్తులోనూ విద్యార్థులు ఇలాంటి పోటీల్లో పాల్గొని మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించింది.

## 48 వార్డులో సీసీ రోడ్, డ్రైనేజీ పనులకు భూమి పూజ చేసిన ఏపీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్పర్సన్ కమ్మరి పార్వతమ్మ



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు జిల్లా కల్లూరు మండలం వీకర్ సెక్షన్ కాలనీ పరిధిలోని 48 వ వార్డు అష్టలక్ష్మీ గుడి లైన్ టీజీవీ కాలనీ లో పాణ్యం నియోజకవర్గం ఎమ్మెల్యే నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరిత రెడ్డి ఆదేశాల మేరకు సీ.సీ. డ్రైనేజీ పనులకు భూమి పూజ చేసిన ఏపీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్ పర్సన్, నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కమ్మరి పార్వతమ్మ భూమి పూజ కార్యక్రమం లో పాల్గొన్నారు 48 వ వార్డులో అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో 49 వ వార్డు ఇన్చార్జి సుతారు రాఘవేంద్ర,11వ క్లస్టర్ కో కన్వీనర్ కాసాని మహేష్ గౌడ్ సీనియర్ కార్యకర్త ఇమ్మానియేల్ (గిడ్డయ్య), మరియు ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.



## కరువు మండలంలో పంట నష్టపరిహారానికి నిబంధనలు జారీ: ఏవో స్వాతి

**వెలుగోడు అక్టోబర్ 09(నంది పత్రిక):**ఖరీఫ్ 2026 వర్షాకాలంలో తీవ్ర వర్షాభావం వల్ల వెలుగోడు మండలాన్ని ప్రభుత్వం కరువు మండలంగా ప్రకటించిందని, పంట నష్టపరిహారం కోసం ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసిందని మండల వ్యవసాయ అధికారి ఎస్. స్వాతి తెలిపారు.

**ముఖ్యమైన విషయాలు:** అర్హత: 33 శాతం లేదా అంతకంటే ఎక్కువ పంట నష్టం జరిగి, ఈ–పంట లో నమోదైన వాస్తవ సాగుదారులకు పరిహారం లభిస్తుంది.నష్ట అంచనా సర్వే: రెవెన్యూ మరియు వ్యవసాయ శాఖల ఉమ్మడి బృందాలు ఏపీ, ఏఐఎంఎస్ యాప్ ద్వారా సర్వే జరుగును. **పరిమితి:** ఒక రైతుకు అన్ని సర్వే నంబర్లు కలిపి గరిష్టంగా 2 హెక్టార్ల (దాదాపు 5 ఎకరాలు) వరకు మాత్రమే పరిహారం ఇస్తారు.**డబ్బుల జమ:** పరిహారం నేరుగా ఆధార్ లింక్ అయిన బ్యాంక్ ఖాతాల్లో పడుతుంది. రైతులు తమ బ్యాంక్ ఖాతాకు ఆధార్ లింక్ ఉందో లేదో సరిచూసుకోవాలి.



**గడువు తేదీలు:**అక్టోబర్ 12: సర్వే పూర్తి చేసే చివరి తేదీ. అక్టోబర్ 13 – 15: అర్హులైన రైతుల జాబితాలను రైతు సేవా కేంద్రాల్లో ప్రదర్శిస్తారు. ఏదైనా ఫిర్యాదులు ఉంటే అక్కడ తెలియజేయవచ్చు.

# విజయవంతంగా జరుగుతున్న కంటి ఆపరేషన్లు





**నంద్యాల సిటీ బ్యూరో అక్టోబర్ 9 ( నంది పత్రిక )** ఖండే బ్రదర్స్ నేతృత్వంలో భారత్ వికాస్ పరిషత్,ఆయుష్ యోగా సేవాసమితి, సత్యసాయి వాకర్ ఇంటర్నేషనల్ క్లబ్ ఆధ్వర్యంలో ఉదయానంద హాస్పిటల్ డాక్టర్ల బృందం గత నెల 26వ తేదీన సిరివెళ్ల గ్రామం నందు ఉచిత కిడ్నీ మరియు కంటిపరిచిన నిర్వహించడం జరిగింది.

ఈ శిబిరానికి 150 మందికి పైగా హాజరు కాగా వారిలో 35 మందికి శుక్లము ఆపరేషన్కు ఎంపిక చేయడం జరిగింది. వీరిలో మొదటి దఫగా 12 మందికి రెండవ దఫా ముగ్గురికి నాలుగో దఫా ఐదు మందికి అనగా ఇప్పటికీ 20 మందికి కంటి వైద్య నిపుణురాలు డాక్టర్ గారు శుక్రము ఆపరేషన్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ యం భవ్యశ్రీ గారు మాట్లాడుతూ ఆపరేషన్ చేపించుకున్న అందరికీ చూపు చక్కగా కనబడుతుందని అలాగే వారికి ఇక్కడ ఉండేటందుకు వసతులు అన్ని చక్కగా ఏర్పాటు చేసి వారిని తిరిగి వారి స్వగ్రామానికి పంపుతూ, వారికి కావాల్సిన చుక్కల మందులను ఉచితంగా ఇస్తూ, వాటిని ఏ విధంగా ప్రతిరోజు ఉపయోగించాలో వివరించి డిశ్చార్జ్ చేయడం జరిగింది అన్నారు . ఈ సందర్భంగా ఖండే ఆనంద్ గురూజీ మాట్లాడుతూ గత 20 సంవత్సరముల నుండి యోగా సభ్యులు మరియు వివిధ స్వచ్ఛంద సేవా సంస్థల సహకారంతో, వైద్యుల సహకారంతో ఇప్పటికీ 1878 మందికి ఉచితంగా ఆపరేషన్ చేపించామని ఇలాగే ముందు ముందు కూడా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టుటకు మా సత్యసాయి వాకర్స్ క్లబ్ వారు, భారత్ వికాస్ కమిటీ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు అందరూ ముందుండి సమాజానికి తమ వంతు ఎల్లప్పుడూ సహకార అందిస్తారని, అంతేకాకుండా ఎవరికైనా దివ్యాంగులకు అవసరమైన కృత్రిమ అవయవాలను కూడా ఉచితంగా అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. మిగిలిన వారు కూడా వారి వసతి చూసుకొని ఉదయానంద హాస్పిటల్ కి వస్తే వారికి కూడా ఉచితంగా శుక్లము ఆపరేషన్ చేయించి పంపగలరని తెలియజేశారుఈ సందర్భంగా ఖండే శ్యాంసుందర్ లాల్ మాట్లాడుతూ ఇప్పటివరకు మేము సిరివెళ్ల గ్రామంలో అధికంగా సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. భవిష్యత్తులో చుట్టుపక్కల మండలాలలో కూడా చాగలమర్రి, రుద్రవరం గోస్పాడు, బండి ఆత్మకూరు, వెలుగోడు, బేతంచెర్ల, బనగానపల్లె మొదలగు మండలంలలో కూడా మా ఖండే బ్రదర్స్ అయినా ఖండే ఆనంద్ గురించి నేను స్వచ్ఛంద సంస్థలతో కలిసి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టాలని ప్రణాళిక సిద్ధం చేస్తున్నాము దీన్ని2027 జనవరి నుండి అమలు చేస్తామని తెలియజేశారు వైద్య నిపుణులతో పాటు టెక్నీషియన్లకు అలాగే అశోక్ కుమార్ గారికి అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటు ఇంతమందికి సేవ చేసుకునే భాగ్యాన్ని కల్పించినందుకు అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసారు మేము క్యాంప్స్ నిర్వహించుకొనుటకు ఎల్లప్పుడూ మాకు ఆవాసం కల్పిస్తున్న ఉల్లి నాగేశ్వరుడు కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు

ఈ కార్యక్రమంలో పాలూరు రాజా ఆంజనేయులు శెట్టి వెంకటేశ్వర్లు దూదేకుల దస్తగిరి తదితరులు పాల్గొన్నారు

## టీడీపీ కూటమి మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి.

### మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి.



**బేతంచెర్ల అక్టోబర్ 9( నంది పత్రిక ).** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయానికి నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి శుక్రవారం బేతంచెర్ల పట్టణం లోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ.వైఎస్సార్‌సీపీ హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు,విద్య,వైద్యం,ఉపాధి రంగాల్లో జరిగిన అభివృద్ధిని ప్రతి ఇంటికీ వివరించాలని సూచించారు.టీడీపీ కూటమి వైఫల్యాలను ప్రజలకు వివరించి, స్థానిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయానికి కృషి చేయాలని కోరారు. అలాగే నాయకుల, కార్యకర్తల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ సి.హెచ్.చలం రెడ్డి, మండల సీనియర్ నాయకులు బుగ్గన చంద్రారెడ్డి, మద్దిలేటి స్వామి మాజీ చైర్మన్లు బీరవోలు నాగేశ్వరరెడ్డి, సి.హెచ్.లక్ష్మిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సీతారామ చంద్రుడు,జిల్లా అధికార ప్రతినిధి పుసులూరు మురళీకృష్ణ,మండల కన్వీనర్ కుంచా తిరుమలేశ్వరరెడ్డి,టౌన్ కన్వీనర్ పిట్టల జాకీర్ హుస్సేన్, వైస్ చైర్మన్ నాగ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు,ఇబ్రహీం,మాజీ సర్పంచులు చిట్టె వేణుగోపాల్ రెడ్డి, కోడె వెంకటేశ్వర్లు, పరమేశ్వరయ్య,వైసిపి నాయకులు బుగ్గన మధుసూదన్ రెడ్డి,సలీం,వలి భాష,మండలం లోని గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేదవతి ప్రాజెక్టు పరిధిలోకి ఆస్పరి మండలాన్ని చేర్చి అన్ని గ్రామాల పంట పొలాలకు సాగునీరు, ప్రజలకు త్రాగునీరు అందించాలి.బి.గిడ్డయ్య సిపిఐ జిల్లా కార్యదర్శి



**కర్నూల్ సిటీ నంది పత్రిక** ఆస్పరి మండలాన్ని వేదవతి ప్రాజెక్టు లోకి చేర్చాలని కర్నూలు జిల్లా నీటి పారుదల శాఖ యస్ ఈ శైలేశ్వర్ కి సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గం ఆస్పరి మండలానికి ఎటువంటి నీటి వనరులు లేకపోవడంతో ప్రజలు త్రాగునీటికి సైతం అనేక ఇబ్బందులకు గురవుతున్నారు.మండల కేంద్రమైన ఆస్పరి గ్రామానికి 40 కిలోమీటర్ల దూరంలో ఉ న్న నాగనాతహళ్లి వాటర్ స్కీం ద్వారా నెలకు ఒకసారి త్రాగునీరు అందిస్తున్నారు. మండల కేంద్రముతో పాటు అన్ని గ్రామాల్లో త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉన్నది. వేదవతి ప్రాజెక్టు నిర్మాణం చేస్తే మొలగవల్లి గ్రామము దగ్గర ఏర్పాటు చేసే రిజర్వాయర్ ద్వారా ఆస్పరి మండలానికి సాగునీరు, త్రాగునీరు ఇవ్వడానికి మండలానికి దగ్గరగా ఉంటుంది. ఇప్పటివరకు వేదవతి ప్రాజెక్టు పరిధిలోకి అస్పరి మండలం లేకపోవడం మండల ప్రజలకు కన్నీళ్లు తెప్పిస్తున్నది. ఈ పరిస్థితి ఇదేవిధంగా కొనసాగితే ఆస్పరి మండలం ఎడారి ప్రాంతంగా మారే ప్రమాదం ఉంది.కావున తమరు సాగునీటి ఇంజనీరింగ్ ఉన్నతాధికారులతో చర్చించి, ప్రభుత్వం ఆస్పరి మండలాన్ని వేదావతి ప్రాజెక్టు పరిధిలోకి చేర్చి మండలంలో అన్ని గ్రామాల పంట పొలాలకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి బి .విరుపాక్షి సీనియర్ నాయకులు బి .వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

### సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

### ఏఐటీయుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోరుమామిళ్ల సుబ్బరాయుడు




**కర్నూల్ సిటీ నంది పత్రిక** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చనిపోయిన కార్మిక కుటుంబాలలో ఒకరికి ఉద్యోగం కల్పించాలి మోడీ జపమేనా లేక రాష్ట్రంలో మున్సిపల్ కార్మికుల గురించి పట్టించుకునే దేమైన ఉందా చంద్రబాబు అని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోరుమామిళ్ల సుబ్బరాయుడు ప్రశ్నించారు. కర్నూలు జిల్లా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ జిల్లా జనరల్ బాడీ సమావేశం స్థానిక ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంకు బాబూలాల్ అధ్యక్ష వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సుబ్బరాయుడు మాట్లాడుతూ గడిచిన రెండున్నర సంవత్సరాల కాలంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నోరు తెరిస్తే మోడీ జపం చేస్తున్నారని రాష్ట్రంలో మరణించిన రిటైర్డ్ అయిన మున్సిపల్ కార్మికుల స్థానాలలో వారి కుటుంబ సభ్యులకు ఆనవాయితీగా కల్పించాల్సిన పనులను అందివ్వడం లేదన్నారు. దీనితో కార్మికుల కొరత తీవ్రంగా ఏర్పడిందన్నారు. రానున్న గోదావరి పుష్కరాలకు పారిశుద్ధ్య సేవలకు పక్క రాష్ట్రం తమిళనాడు నుంచి అరువు తెచ్చుకుంటారని ఎద్దవా చేశారు. 4నెలలుగా డైలీ వేజ్ కార్మికులకు రాష్ట్ర వ్యాప్తంగా వేతనాల చెల్లింపు లేక కార్మిక కుటుంబాలు నానా అవస్థలు పడుతుంటే మంత్రి నారాయణకు అసలు పట్టడమే లేదన్నారు. పర్మినెంట్ కార్మికుల పెండింగ్ లో ఉన్న సరెండర్ లీవుల ఎన్క్యాష్మెంట్ ఎప్పుడూ ఇస్తారో తేల్చి చెప్పాలన్నారు. పనిముట్ల కొరత తీవ్రంగా ఉందన్నారు. మున్సిపల్ కార్మికులకు ఆదివారం పూర్తి సెలవు అమలు చేయని మున్సిపాల్టీలపై లేబర్ ఆఫీసర్స్ ఎందుకు చర్యలు తీసుకోలేదన్నారు. లేబర్ కార్యాలయాలు ఉత్సవ విగ్రహాలుగా మారాయన్నారు. కూటమి ప్రభుత్వం లేబర్ అధికారులకు విధులు నిర్వర్తించకుండా ఉండేందుకు జీతాలు చెల్లిస్తున్నారన్నారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వంలో అడ్మినిస్ట్రేషన్ అటకెక్కిందని పర్యవసానమే కార్మికులకు ఈ దుస్థితన్నారు. ఈ దశలో మలి దశ ఉద్యమాలకు శ్రీకారం చుడతామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అక్టోబర్ 31 న ఏఐటీయూసీ 107 వ ఆవిర్భావ దినోత్సవాలను మస్టర్ పాయింట్ల వొద్ద ఘనంగా జరపాలని వారు తెలిపారు.కార్పొరేషన్ పరిధి పెరిగింది ఉద్యోగాలు లేవు కర్నూల్ నగర మున్సిపల్ కార్పొరేషన్ పరిధి పెరిగినప్పటికీ ఉద్యోగాలు భర్తీ చేయకపోవడంతో ఉన్న సిబ్బందితో శ్రమ దోపిడీ చేస్తున్నారని ఏఐటీయూసీ ఉపాధ్యక్షులు ఎస్ మునెప్ప జిల్లా ప్రధాన కార్యదర్శి లెనిన్ బాబు విమర్శించారు. కార్మికులకు ఇచ్చే సబ్బులు నూనెలు డ్రస్సు చెప్పులు రెగ్యులర్గా అందించి కార్మికుల ఆరోగ్యాన్ని కాపాడాలని కోరారు. మున్సిపాలిటీలో థర్డ్ పార్టీ విధానం ద్వారా ప్రైవేటు వ్యక్తులకు పనులు అప్పగించే ఆలోచన విరమించుకోవాలని ప్రభుత్వమే నూతన ఉద్యోగాలు భర్తీ చేసి ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఏఐటీయూసీ యూసీ జిల్లా అధ్యక్షులు ఎన్ కృష్ణయ్య, నగర అధ్యక్ష కార్యదర్శులు టి రామాంజనేయులు జి చంద్రశేఖర్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులగం మద్దిలేటి జిల్లా నాయకులు ఓబి నాగరాజు శివకృష్ణ ఎల్లప్ప మాణిక్యం భీమరాజు రాధమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ పూజారి విధుల నుంచి తొలగింపు!

### నారాయణపురంలో ధర్మకర్తలు, గ్రామ పెద్దల కీలక నిర్ణయం.

### ఆరోపణలపై ఎస్సై పోలీస్ స్టేషన్ ఎస్ఐకి ఫిర్యాదు.



**ఆదోని** కర్నూలు జిల్లా ఆదోని మండలం నారాయణపురం గ్రామంలోని శ్రీ గర్జిలింగేశ్వర స్వామి ఆలయ పూజారి ఆగిరన్న మరియు వారి కుమారులను పూజారి విధుల నుంచి తొలగించాలని ఆలయ ధర్మకర్తలు, గ్రామ పెద్దలు తీర్మానించారు. ఈ నిర్ణయం నేటి నుంచి అమల్లోకి వస్తుందని ప్రకటించారు. ఈ వ్యవహారంపై సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్ఐ మహేష్ కుమార్ కు ఫిర్యాదు చేశారు.

**కత్తితో దాడి, మహిళల పట్ల అసభ్య ప్రవర్తనపై ఆరోపణలు** గతంలో ఆగిరన్న తన సొంత తమ్ముడు గాది లింగప్పపై ఆలయంలోనే కత్తితో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయని ధర్మకర్తలు, గ్రామ పెద్దలు తెలిపారు. అలాగే ఆలయానికి వచ్చే మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ వారిని ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు ఆరోపించారు.

**ఆలయ గౌరవం కాపాడేందుకే నిర్ణయం** ఆలయ పవిత్రత, భక్తుల మనోభావాలు, మహిళల భద్రతను దృష్టిలో ఉంచుకుని పూజారి విధుల నుంచి తొలగించాలని నిర్ణయించినట్లు వారు వెల్లడించారు. ఈ వ్యవహారంపై పోలీసులకు ఫిర్యాదు చేసి, తగిన చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు.

## గ్రూప్ దేవాలయాల మాజీ చైర్మన్ దంపతుల ఆతిథ్యం.

### మాజీ మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డికి సత్కారం.



**బేతంచెర్లఅక్టోబర్9(నందిపత్రిక).** బేతంచెర్ల పట్టణానికి చెందిన గ్రూప్ దేవాలయాల మాజీ చైర్మన్ గుండా జగన్ మోహన్ రావు శ్యామలాంబ దంపతుల ఆహ్వానం మేరకు, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి శుక్రవారం వారి నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా గుండా జగన్ మోహన్ రావు దంపతులు మాజీ మంత్రి బుగ్గనను శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు.అలాగే అల్పాహార విందు ఏర్పాటు చేశారు. అనంతరం బేతంచెర్ల పట్టణంలోని మెయిన్ బజార్‌లో మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ప్రజలను ఆప్యాయంగా పలకరించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి తదితర అంశాలపై ప్రజలతో చర్చించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలం రెడ్డి, మండల సీనియర్ వైసీపీ నాయకులు బుగ్గన చంద్రారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారామ చంద్రుడు,జిల్లా అధికార ప్రతినిధి పుసులూరు మురళీకృష్ణ, మండల కన్వీనర్ కుంచా తిరుమలేశ్వరరెడ్డి, కౌన్సిలర్ ఇబ్రహీం, వైస్ చైర్మన్ నాగ వెంకటేశ్వర్లు,వైసిపి నాయకులు బుగ్గన మన్మోహన్ రెడ్డి, సలీం, చిన్న ఎద్దులన్న,గూని నాగేశ్వరరావు, బ్రహ్మానాయుడు, అడపాల తిరుమలేష్ మరియు ఆర్యవైశ్య సంఘం నాయకులు, ఆర్య వైశ్యు లు తదితరులు పాల్గొన్నారు.

## దసరాశరన్నవరాత్రమహోత్సవములకు...

## మాజీ మంత్రి బుగ్గనను ఆహ్వానించిన ఆర్య వైశ్యసంఘం.

**బేతంచెర్ల అక్టోబర్ 9( నంది పత్రిక ).** బేతంచెర్ల పట్టణంలో గల శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవి (అమ్మవారి శాల ) ఆలయం నందు, ఈ నెల 11వ తేదీ నుండి 21వ తేదీ వరకు నిర్వహించనున్న దసరా శరన్నవరాత్ర మహోత్స వాలకు హాజరు కావలయునని మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డిని పట్టణ ఆర్యవైశ్య సంఘం నాయకులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గుండా గోపాల్ తో పాటు, శేషఫణి,అశ్వర్థ నారాయణ, కంద గడ్డల రామ్మూర్తి, చిన్ని శేష ఫణి మరియు ఆర్య వైష్యులు బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డిని శుక్రవారం కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం మాజీ మంత్రి బుగ్గనను శాలువాతో సత్కరించారు.



## బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకుని అనగదొక్కుతున్న వైయస్ జగన్---తెలుగుదేశం పార్టీ బీసీ నాయకుల ఆరోపణ.



**కర్నూల్ సిటీ నంది పత్రిక** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి బీసీలకు 34% రిజర్వేషన్లను ఇవ్వకుండా తన పార్టీ వారిచే కోర్టులలో కేసులు వేయించడం ఎంతవరకు సమంజసమని తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు రాష్ట్ర బందులు కార్పొరేషన్ చైర్మన్ డి విక్రమ్ సింగ్ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ కే పార్వతమ్మ డీసీఎంఎస్ చైర్మన్ వై నాగేశ్వరరావు యాదవ్ బీసీ సెల్ పార్లమెంట్ అధ్యక్షులు సత్రం రామకృష్ణుడు కే పరమేష్ కార్పొరేషన్ డైరెక్టర్లు సంజీవలక్ష్మి ఎల్వీ ప్రసాద్ బీసీ సెల్ నగర అధ్యక్షులు బిసన్న వైసీపీ వారిని సూటిగా ప్రశ్నించారు ఈరోజు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వారు పత్రికల వారితో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు చట్టపరంగా రిజర్వేషన్లు అమలు కాకపోయినప్పటికిని పార్టీ పరంగా కచ్చితంగా రిజర్వేషన్లను అమలు చేస్తామందం తెలుగుదేశం పార్టీకి బీసీల పట్ల ఉన్న ప్రేమాభిమానాలకు నిదర్శనమని తెలియజేశారు.

## లోన్ తీసుకున్నవారికి షాక్.. మరో 0.75 శాతం పెరగనున్న వడ్డీ రేట్లు?

రుణాలపై వడ్డీ భారం మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. 'భారతీయ రిజర్వ్ బ్యాంక్' (ఆర్బీఐ) 2027 జూన్ నాటికి మరో మూడు విడతల్లో వడ్డీ రేట్లు పెంచవచ్చని గోల్డ్‌మన్ శాక్స్ అంచనా వేసింది. మొత్తం 0.75 శాతం మేర పెంపు ఉండొచ్చని సంస్థ భారత విభాగం ముఖ్య ఆర్థికవేత్త శంతను సేన్‌గుప్తా వెల్లడించారు. డిసెంబరు, ఫిబ్రవరి, ఏప్రిల్ లేదా జూన్‌లో ఈ పెంపులు ఉండవచ్చని పేర్కొన్నారు. వడ్డీ రేట్లు పెరిగే అవకాశాలున్నప్పటికీ, భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధి మాత్రం దాదాపు 7 శాతంగా కొనసాగవచ్చని సేన్‌గుప్తా అభిప్రాయపడ్డారు.

## వైఎస్సార్‌సీపీ పార్టీ గుర్తింపు కార్డుల పంపిణీ చేసిన కోడుమూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త మాజీ కూడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కోడుమూరు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త, మాజీ కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో, వైఎస్సార్‌సీపీ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ నాయకులు, కార్యకర్తలకు గుర్తింపు కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.పార్టీ కార్యకర్తలకు రూ.5 లక్షల బీమా సదుపాయం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పార్టీ కార్యకర్తల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని రూ.5 లక్షల బీమా సదుపాయాన్ని ప్రకటించిన నేపథ్యంలో, పార్టీ గుర్తింపు కార్డుల ప్రాధాన్యతను నాయకులు వివరించారు.ఈ కార్యక్రమంలో కోడుమూరు నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి , కోడుమూరు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సతీష్ , మాజీ జెడ్పీటీసీ రఘునాథ్ రెడ్డి , కృష్ణారెడ్డి , వెంకటగిరి మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి , రమేష్ నాయుడు , తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.అలాగే పార్టీ కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 48 వార్డులో సమస్యల గురించి వార్డు ప్రజలతో చర్చిస్తున్న ఏపీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్పర్సన్ కమ్మరి పార్వతమ్మ

**కర్నూల్ సిటీ నంది పత్రిక** కల్లూరు మండలం వీకర్ సెక్షన్ కాలనీ పరిధిలోని 48 వ వార్డు స్కంద హార్మోనీ అపార్ట్మెంట్ వాసులతో మరియు టీజీవీ కాలనీ ప్రజలతో జరిగిన సమావేశంలో మన రాష్ట్ర కూటమి ప్రభుత్వం మున్సిపల్ కార్పొరేషన్ లలో మౌలిక సదుపాయాల కల్పన కొరకు హ్యామ్ పథకం కింద త్వరలో ప్రారంభం చేయబోవు సీ సీ రోడ్లు గురించి మరియు ఇతర సమస్యలు పైన చర్చించిన ఏపీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్ పర్సన్, నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కమ్మరి పార్వతమ్మ మరియు 49 వ వార్డు ఇన్చార్జి సుతారు రాఘవేంద్ర, క్లస్టర్ కో కన్వీనర్ కాసాని మహేష్ గౌడ్, సీనియర్ కార్యకర్త ఇమ్మానియేల్ (గిడ్డయ్య), మరియు ఈ కార్యక్రమంలో స్కంద హార్మోనీ అపార్ట్మెంట్ వాసులు సుంకి రెడ్డి, దేవేంద్ర, సుధాకర్, మరియు మహిళలు పాల్గొనడం జరిగింది.



# గిరిజనులు ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి

**-శివపురం గూడెంలో పర్యటించిన జిల్లా మలేరియా అధికారి**
**-ఇల్లలో ఏసీఎం ఫోకల్ స్ప్రే చేయించిన జిల్లా మలేరియా అధికారి చంద్రశేఖర్రావు**



**కొత్తపల్లి – నంది పత్రిక :** గిరిజన గూడెంలలో ఉండే గిరిజనులు వారి ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని జిల్లా మలేరియా అధికారి చిమ్మె చంద్రశేఖర్ రావు సూచించారు. శుక్రవారం మండలంలోని శివపురం మజారా గ్రామమైన శివపురం గిరిజన గూడెంలో ఆయన గోకవరం ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం వైద్యాధికారిణి రమ్యక్రిష్ణ తో కలసి పర్యటించారు. గూడెంలోని ఇంటింటిని సందర్శించి గిరిజనుల ఆరోగ్యంపై ఆరా తీశారు. ఇళ్ళలో దోమల నివారణకు ఎసీఎం (ఆల్ఫా సపర్ మెత్రిన్) అనే కీటక నాశనిని ఫోకల్ స్ప్రే చేయించారు. దోమలు అటవీ ప్రాంతంలో ఎక్కువగా ఉంటాయని అందువల్ల ఈ స్సే దోమల వ్యాప్తి ఎక్కువ కాకుండా నివారించేందుకు పనిచేస్తుందన్నారు. అదేవిధంగా ఇళ్ళలో ఉన్న నీటి తొట్టెలను, డ్రమ్ములను పరిశీలించారు. వాటిలో ఎక్కువ రోజులు నీటిని నిల్వ చేస్తే దోమల లార్వా వృద్ధి చెందుతుందని నీటిని ఎప్పటికప్పుడు పారబోస్తూ నీటి తొట్టెలను, డ్రమ్ములను శుభ్రపరుచుకోవాలని సూచించారు. గిరిజనులు అటవీ ప్రాంతంలో ఉంటారు కాబట్టీ రాత్రి వేల నిద్రించే సమయంలో దోమతెరలు తప్పకుండా వాడాలని చెప్పారు. గూడెంలో ఏమైన జ్వరాలు నమోదు అయ్యాయా లేదా అని వైద్య సిబ్బంది చేస్తున్న ఫీవర్ సర్వేను తనిఖీ చేశారు. జ్వరాలు మూడురోజులకు మించి ఉన్నా. జ్వరం విడిచి విడిచి వచ్చిన వెంటనే వైద్యులను సంప్రదించి రక్త పరీక్షలు చేయించుకొని తగిన వైద్యసేవలు పొందుకోవాలని సూచించారు. వారి వెంట ల్యాబ్ అసిస్టెంట్ ప్రవీన్ కుమార్, వైద్యసిబ్బంది ఉన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యత

**'ఒక్క నెలఒక నియోజకవర్గంనాలుగు పర్యటనలు' కార్యక్రమం మంత్రాలయం నియోజకవర్గం పెద్దకడబూరు మండలంలో ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్**



**నంది పత్రిక కర్నూలు బ్యూరో :** నియోజకవర్గ ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని, వాటి సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టే లక్ష్యంతో ప్రభుత్వం నిర్వహిస్తున్న 'ఒక్క నెలఒక నియోజకవర్గంనాలుగు పర్యటనలు' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మంత్రాలయం నియోజకవర్గంలో మూడవ పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దకడుబూరు మండల కేంద్రంలోని చంద్రమ్మ భవనంలో ఏర్పాటు చేసిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో హాజరైన ప్రజలు తమ వ్యక్తిగత సమస్యలతో పాటు రెవెన్యూ, తాగునీరు, రహదారులు, విద్యుత్, పారిశుధ్యం, గృహ వసతి, పింఛన్లు, ఇతర మౌలిక సదుపాయాలు మరియు స్థానిక ప్రజా సమస్యలకు సంబంధించిన అర్జీలను అధికారులకు అందజేశారు. ప్రజల నుంచి అందిన ప్రతి వినతిపత్రాన్ని పరిశీలించి, సంబంధిత సమస్యల అర్జీలను ఆయా శాఖలకు పంపించి, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ నిబంధనలు, ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు అర్హత కలిగిన సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ పదేపదే తిరగాల్సిన పరిస్థితి లేకుండా, అందిన వినతులపై బాధ్యతాయుతంగా స్పందించి, నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కార చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో అరుణ దేవి, మంత్రాలయం ఇంచార్జి రాఘవేంద్ర రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనురాధ, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ నరసింహారెడ్డి, జిల్లా రిజిస్టర్ బజారి , జిల్లా పౌరసరఫరాల అధికారి రాజా రఘువీర్, జిల్లా పంచాయతీ అధికారి భాస్కర్, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ సత్యవతి, పాల్గొన్నారు.



# అటవీ సంరక్షణ కొరకు మూడు కొత్త బేస్ క్యాంపులు ఏర్పాటు



**రుద్రవరం ప్రతినిధి అక్టోబర్ 09 (నంది పత్రిక):** రుద్రవరం రేంజ్ పరిధిలోని నల్లమల అటవీ ప్రాంతంలో అటవీ సంరక్షణ కొరకు మూడు కొత్త బేస్ క్యాంపులు ఏర్పాటు చేసినట్లు రేంజ్ అధికారి ముర్తుజావలి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ అటవీ సంరక్షణ కొరకు ప్రభుత్వము చర్యలు చేపట్టిందని అందులో భాగంగా రుద్రవరం రేంజ్ పరిధిలో బేస్ క్యాంపులు పెంచడం జరిగిందని రేంజ్ అధికారి తెలిపారు. ఇందులో భాగంగా మేడం బావి బీట్ లో బేస్ క్యాంపు, మిట్టపల్లె బీట్ లో బేస్ క్యాంపు, పెద్ద వంగలి బీచ్ లో బేస్ క్యాంపును కొత్తగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ఈ బేస్ క్యాంపులో ఒక్కొక్క బేస్ క్యాంపులో 5గురిని నియమించామని రేంజ్ అధికారి తెలిపారు. అహోబిలం, ఊట్ల, టీజీపీ కాలనీ, పెద్దవంకరబాయి ఎస్ క్యాంపులను గతంలో ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రస్తుతం ఏర్పాటు చేసిన బేస్ క్యాంపులతో పాత వాటిని కలుపుకొని రుద్రవరం రేంజ్ పరిధిలో మొత్తం 7 బేస్ క్యాంపులు అటవీ సంరక్షణ కొరకు ఏర్పాటు చేయడం జరిగిందని రేంజ్ అధికారి తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది: టిడిపి కర్నూలు జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ



**కర్నూల్ సిటీ, నంది పత్రిక** బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడమే మా లక్ష్యం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం సంపూర్ణ కట్టుబాటుతో ఉందని కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ నివాసం క్యాంప్ ఆఫీస్ కార్యాలయం (ఆదోని )లో పత్రికల సమావేశంలో తెలిపారు. బీసీలకు రాజకీయంగా తగిన ప్రాతినిధ్యం కల్పించి, వారి అభ్యున్నతికి కృషి చేయడమే తెలుగుదేశం పార్టీ ప్రధాన లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు.

**ఈ సందర్భంగా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ మాట్లాడుతూ"** జగన్ ఎన్ని అడ్డంకులు సృష్టించినా బీసీలకు న్యాయం జరిగేలా కృషి చేసి తీరుతాం. బీసీల హక్కుల పరిరక్షణకు, వారి రాజకీయ సాధికారతకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది" అని పేర్కొన్నారు.తెలుగుదేశం పార్టీకి బీసీలే వెన్నెముక అని, బీసీ సామాజిక వర్గాల అభ్యున్నతికి పార్టీ మొదటి నుంచి ప్రాధాన్యత ఇస్తోందని ఆమె అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ తరఫున బీసీలకు 34 శాతం రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు.బీసీలు రాజకీయంగా ఎదిగి, స్థానిక పాలనలో కీలక పాత్ర పోషించేలా అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. బీసీల సంక్షేమం, అభివృద్ధి, రాజకీయ హక్కుల సాధన ఈకోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని గుడిసె ఆది కృష్ణమ్మ స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప , ఎక్స్ ఎంపీపీ మురళి, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ, టీడీపీ పట్టణ అధ్యక్షులు తిమ్మప్ప, టిడిపి జిల్లా ట్రెసరరీ బి. రవికుమార్,బెస్త ఓంకార్, కురువ రఘు, మహాదేవ,హనుమంతు, బాబురావు,దేవేంద్ర, చిన్న చిట్టి,చంద్ర, భారత్ , వీరేష్,నాగేంద్ర, మరియు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# మద్యం తాగి వాహనాలు నడిపిన ఇద్దరికి జైలు శిక్ష

**డోన్‌లో రెండు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో కోర్టు తీర్పు**



**డోన్ – నంది పత్రిక** మద్యం సేవించి వాహనాలు నడిపిన ఇద్దరికి డోన్ కోర్టు జైలు శిక్ష విధించింది. డోన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన రెండు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను విచారించిన గౌరవనీయ స్పెషల్ జ్యుడీషియల్ ×× క్లాస్ మేజిస్ట్రేట్ ఎస్. నురుల్లా ఈ మేరకు తీర్పు వెలువరించారు.ఈ కేసుల్లో మొదటి వ్యక్తి తమిళనాడు రాష్ట్రం ఈరోడ్‌కు చెందిన స్వామినాథన్ గోవిందసామి (48)కి ఏడు రోజుల జైలు శిక్ష విధించారు. అలాగే డోన్ పట్టణంలోని కృష్ణమూర్తి నగర్‌కు చెందిన ఎట్టి శ్రీకాంత్ (30)కు రెండు రోజుల జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు.

**మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు** మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల వాహనదారుల ప్రాణాలతో పాటు రహదారిపై ప్రయాణించే ఇతరుల ప్రాణాలకు కూడా ప్రమాదం పొంచి ఉంటుందని పోలీసులు హెచ్చరించారు. మద్యం తాగి వాహనాలు నడిపే వారిని గుర్తించిన వెంటనే కేసులు నమోదు చేసి కోర్టులో హాజరుపరుస్తామని స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానాలతో పాటు జైలు శిక్ష కూడా ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. ప్రజలు తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాల రక్షణను దృష్టిలో ఉంచుకుని మద్యం సేవించిన తర్వాత వాహనాలు నడపకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని డోన్ టౌన్ పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# నవీ పిళ్ళైకు నోబెల్ శాంతి పురస్కారం.. అంతర్జాతీయ న్యాయం కోసం అలుపెరుగని పోరాటం

అంతర్జాతీయ న్యాయం, మానవ హక్కుల కోసం దశాబ్దాలుగా అలుపెరుగని పోరాటం చేస్తున్న భారత సంతతి న్యాయమూర్తి నవనీతం 'నవీ' పిళ్ళైను 2026 సంవత్సరానికి గాను అత్యంత ప్రతిష్ఠాత్మక నోబెల్ శాంతి పురస్కారం వరించింది. యుద్ధ నేరాలు, మానవత్వానికి వ్యతిరేక నేరాలు, జాతి నిర్మూలన వంటి తీవ్రమైన అంశాలపై నేరస్థులను చట్టం ముందు నిలబెట్టేందుకు ఆమె చేసిన విశేష కృషికి గుర్తింపుగా నార్వేజియన్ నోబెల్ కమిటీ శుక్రవారం ఈ ప్రకటన చేసింది. అసాధారణమైన ధైర్యం, నైతిక నిబద్ధతతో ప్రపంచ న్యాయ వ్యవస్థను బలోపేతం చేయడంలో ఆమె పోషించిన పాత్రను కమిటీ కొనియాడింది.దక్షిణాఫ్రికాలోని డర్బన్‌లో వర్ణవివక్ష పాలనలో మగ్గుతున్న ఒక భారత తమిళ మూలాలు ఉన్న కుటుంబంలో నవీ పిళ్ళై జన్మించారు. సమాజంలో పాతుకుపోయిన తీవ్రమైన వివక్ష, వేర్పాటువాదాన్ని ధైర్యంగా ఎదుర్కొంటూ న్యాయవాదిగా తన ప్రస్థానాన్ని ప్రారంభించారు. వర్ణవివక్షకు వ్యతిరేకంగా గళమెత్తిన నెల్సన్ మండేలా వంటి ఎందరో ఉద్యమకారులకు ఆమె న్యాయవాదిగా అండగా నిలిచారు. తన సుదీర్ఘ కెరీర్‌లో ఆమె దక్షిణాఫ్రికా హైకోర్టు న్యాయమూర్తిగా, రువాండా అంతర్జాతీయ క్రిమినల్ ట్రైబ్యునల్ (×జు=), అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు (×జజ) న్యాయమూర్తిగా కీలక బాధ్యతలు నిర్వర్తించారు. ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల హైకమిషనర్‌గానూ సేవలందించారు. ఇటీవల వరకు ఆక్రమిత పాలస్తీనా భూభాగంపై యూఎన్ ఏర్పాటు చేసిన స్వతంత్ర అంతర్జాతీయ విచారణ కమిషన్‌కు అధ్యక్షత వహించారు. ప్రస్తుతం ఆమె మయన్మార్‌పై నమోదైన జాతి నిర్మూలన కేసులో అంతర్జాతీయ న్యాయస్థానం (×జజీ)లో న్యాయమూర్తిగా వ్యవహరిస్తున్నారు.

# అంతరిక్ష వారోత్సవాల్లో 'లిటిల్ ఏంజిల్స్' విద్యార్థుల ప్రతిభ

**షార్ సౌజన్యంతో ఘనంగా వేడుకలు**
**ఎస్పీ సుస్మితా రామనాథన్, షార్ సైంటిస్ట్ సతీష్ చేతుల మీదుగా బహుమతుల ప్రదానం**



**వెలుగోడు అక్టోబర్ 09(నంది పత్రిక):** ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలను పురస్కరించుకుని శ్రీహరికోట సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ సౌజన్యంతో అయ్యలూరు సమీపంలోని ాఎ= ఇంజనీరింగ్ కళాశాలలో అక్టోబర్ 4 నుండి 8 వరకు నిర్వహించిన అంతరిక్ష వారోత్సవాలు అత్యంత వైభవంగా ముగిశాయి. ఈ వేడుకల సందర్భంగా నంద్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో స్థానిక 'లిటిల్ ఏంజిల్స్ పాఠశాల' విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచారు.

**విజేతల వివరాలు:** క్విజ్ పోటీలు: యస్. విలియం కేరీ (10వ తరగతి), జి. పూజిత (9వ తరగతి) డ్రాయింగ్ పోటీలు: యం. అబ్దుల్లా (3వ తరగతి) వేడుకలో ముఖ్య అతిథులుగా హాజరైన నంద్యాల జిల్లా ఎస్పీ సుస్మితా రామనాథన్ మరియు షార్ సైంటిస్ట్ సతీష్ గారలు విజేతలకు అవార్డులు, ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ యం.యఫ్. ఇమ్మానియేల్ మరియు హెడ్ మిస్ట్రెస్ ప్రశాంత మాట్లాడుతూ... జిల్లా స్థాయిలో ప్రతిభ చాటి పాఠశాలకు, ప్రాంతానికి మంచి పేరు తెచ్చిన విద్యార్థులను, వారిని ప్రోత్సహించిన సైన్స్ ఉపాధ్యాయులను ప్రత్యేకంగా కొనియాడారు. చిన్నతనం నుంచే విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని, అంతరిక్ష పరిశోధనలపై ఆసక్తిని పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనిల్, అమీన్, ఫిరోజ్, షేక్షావలి, సలీమ్ తదితరులు పాల్గొని విజేతలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



**రుద్రవరం ప్రతినిధి అక్టోబర్ 09 (నంది పత్రిక):** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎంపీడీవో భాగ్యలక్ష్మి, మండల ప్రత్యేక అధికారి డాక్టర్ మనోరంజన్ ప్రతాప్, ఏపీ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ సంగెపు నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం రుద్రవరం ఏపీ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజీలో యుహెచ్‌డీ కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ పథకం (వీబీజీ రామ్‌జీ) సిబ్బంది సహకారంతో 1,625 మొక్కలు నాటే లక్ష్యంతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, హార్ట్‌ఫుల్‌నెస్ ఫౌండేషన్ వాలంటీర్లు ఉత్సాహంగా పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడటంతో పాటు కాలుష్యాన్ని తగ్గించి, భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన గాలిని అందించవచ్చని తెలిపారు. నాటిన మొక్కలను క్రమం తప్పకుండా సంరక్షించి, వాటిని పెద్ద వృక్షాలుగా తీర్చిదిద్దాలని సూచించారు. పాఠశాల ప్రాంగణాన్ని పచ్చదనం, పరిశుభ్రతతో కూడిన ఆరోగ్యకరమైన వాతావరణంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని, ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటి దాని సంరక్షణ బాధ్యతను తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ప్రకృతి ప్రేమను, పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహనను, సామాజిక బాధ్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు ఎల్.వి. రంగయ్య, అల్లడి శేఖర్, యువరాజు, పాఠశాల కమిటీ చైర్మన్ బాలకృష్ణ, వైస్ చైర్మన్ శ్రీను, ఏపీవో గౌరీబాయి, ఈసీ సుబ్బన్న, టెక్నికల్ అసిస్టెంట్ ప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ రజినీ, ఉపాధ్యాయులు ఈరన్న, దివాకర్, హిందీ ఉపాధ్యాయులు నాగరాజు, కిరణ్ కుమార్, జ్యోతి ప్రియ, హార్ట్‌ఫుల్‌నెస్ ఫౌండేషన్ వాలంటీర్లు, ఉపాధి హామీ పథకం సిబ్బంది, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చిన్న కంబలూరులో అగ్నిప్రమాదం.. 950 కట్టల పశుగ్రాసం దగ్ధం

**రూ.3 లక్షల ఆస్తి నష్టం.. బాధిత రైతులకు ఆర్థిక సాయం అందించాలని గ్రామస్తుల విజ్ఞప్తి**



**రుద్రవరం ప్రతినిధి అక్టోబర్ 09 (నంది పత్రిక):** మండలంలోని చిన్న కంబలూరు గ్రామంలో గురువారం రాత్రి సంభవించిన అగ్నిప్రమాదంలో సుమారు 950 కట్టల పశు గ్రాసం దగ్ధమైంది. ఈ ఘటనలో ఇద్దరు రైతులకు చెందిన పశుగ్రాసం పూర్తిగా కాలిపోయి సుమారు రూ.3 లక్షల మేర నష్టం వాటిల్లినట్లు గ్రామస్తులు తెలిపారు.గ్రామస్తుల వివరాల మేరకు.. చిన్న కంబలూరు గ్రామానికి చెందిన కుమ్మరి మద్దయ్య, కుమ్మరి చిన్న తిమ్మయ్య తమ పశువుల మేత కోసం సుమారు 950 కట్టల పశుగ్రాసాన్ని నిల్వ ఉంచారు. గురువారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు పశుగ్రాసానికి నిప్పంటించినట్లు గ్రామస్తులు అనుమానిస్తున్నారు. మంటలు వేగంగా వ్యాపించడంతో పశుగ్రాసం దగ్ధమవుతుండటాన్ని గమనించిన గ్రామస్తులు మంటలను ఆర్పేందుకు ప్రయత్నించారు. అయితే మంటలు అదుపులోకి రాకపోవడంతో ఆళ్లగడ్డ అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అప్పటికే పెద్ద మొత్తంలో పశుగ్రాసం అగ్నికి ఆహుతైంది. దీంతో బాధిత రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. పశుగ్రాసం నిల్వలు కాలిపోవడంతో పశువులకు మేత సమకూర్చుకోవడం బాధిత రైతులకు భారంగా మారిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు ఘటనపై విచారణ జరిపి, నష్టాన్ని అంచనా వేయడంతో పాటు బాధిత రైతులకు పశుగ్రాసం కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రతి మనిషిలో ఒత్తిడి సహజం ఇది అసహజంగా భావించవద్దు

## వైద్య విద్యార్థులు మంచి పలకరింపు నేర్చుకోండి డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ జడ్జి లీలా వెంకట శేషాద్రి

**కర్నూల్ సిటీ నంది పత్రిక** వైద్య విద్యార్థులు మంచి పలకరింపు నేర్చుకోవాలని అది తన స్నేహితులతో రోగులతో ప్రారంభించాలని డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ జడ్జి లీల వెంకట శేషాద్రి పిలుపునిచ్చారు.. శుక్రవారం ప్రపంచ మానసిక మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని కర్నూల్ మెడికల్ కాలేజీ యందలి న్యూ లెక్చరర్ గ్యాలరీలో సైకియాట్రిక్ విభాగపు అధిపతి డాక్టర్ నాగేశ్వరరావు అధ్యక్షతన వైద్య విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి మనిషిలో ఒత్తిడి సహజమని దాన్ని అసహజ అని భావించవద్దని దాన్ని అధిగమించి, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి అని వైద్య విద్యార్థులను కోరారు. కోర్టుల్లో జడ్జిలగూడ ఒత్తిడి ఉంటుందని నిజా నిజాలు వాదప్రతివాదులకు తెలుసునని అవన్నీ విని న్యాయం చేయడం అంటే ఎంతో ఒత్తిడితో కూడిన పని అని ఆయన అన్నారు.. వైద్య విద్యార్థులకు ఎటువంటి అత్యవసర పరిస్థితి ఏర్పడిన కాల్ సెంటర్ నెంబర్ 15100 కు ఫోన్ చేయాలని పూర్తిస్థాయిలో స్పందించి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఎంఈ ప్రిన్సిపల్ డాక్టర్ కే చిట్టి నరసమ్మ మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం ముఖ్యమని సమస్య ఎదురైనప్పుడు సెల్ఫ్ ఎగ్జామినేషన్ ఎంతో ముఖ్యమని తెలిపారు. ప్రతి విద్యార్థి విటమిన్ బి12 డి విటమిన్ లెవెల్స్ తగ్గకుండా చూసుకోవాలన్నారు. వైద్య విద్య అన్నది విద్యార్థికి నాలెడ్జి తో పాటు ఉన్నత జీవితాన్ని సమాజంలో మంచి గుర్తింపును ఇస్తుందని అలాంటి చదువును ఇష్టంతో చదవాలని కష్టంగా ఉందని జీవితాన్ని ముగించడానికి ప్రయత్నాలు చేయరాదని తెలిపారు. అడిషనల్ డిఎమ్ఈ సూపర్డెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వైద్య విద్య ఇష్టంతో చదివి పరీక్ష రాయాలని అంతవరకే విద్యార్థి బాధ్యతని తెలిపారు. పరీక్షల్లో ఫెయిల్ అన్నది రాబోయే పరీక్షలను మరింత పకడ్బందీగా పరీక్షలు రాసి పాస్ అయ్యేందుకు స్టెప్పింగ్ స్టోన్ గాఉపయోగపడుతుందన్నారు. గెలుపు ఓటంలో జీవితంలో సహజమన్నారు. ఈ కార్యక్రమం కోసం నిర్వహించిన వివిధ




పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది. మెడికల్ కాలేజీ మానసిక వైద్య విభాగము ఆధ్వర్యంలో విభాగాధిపతి డిప్యూటీ సూపర్డెంట్ డాక్టర్ ఎన్ .నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మనోన్యాయ లీగల్ సర్వీసెస్ సభ్యుడు డా. రాయపాటి శ్రీనివాస్, ప్రొఫెసర్ మాధవి శ్యామల, అసోసియేట్ ప్రొఫెసర్ డా రూపస్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డా. గంగాధర్ నాయక్, డా. యతి రాజు, సైకాలజిస్ట్ చంద్రశేఖర్, పీజీ యూజీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర సాయి జూనియర్ ఖో ఖో పోటీలకు బాలికలు ఎంపిక




**కొత్తపల్లి – నంది పత్రిక :** రాష్ట్రస్థాయి జూనియర్ ఖో ఖో పోటీలకు మా పాఠశాల విద్యార్థి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బరాయుడు వ్యాయామ ఉపాధ్యాయులు కిరణ్ కుమార్ తెలిపారు. శుక్రవారం మండలంలోని గోకవరం గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అభినందన సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలకు మా పాఠశాల విద్యార్థినీలు ఎంపిక కావడం హర్షించదగ్గ విషయం అన్నారు. రాష్ట్రస్థాయిలో ఎంపికైన విద్యార్థినిలు ఈనెల 16, 17, 18 తేదీలలోకృష్ణా జిల్లా, కంచికచర్ల లో నిర్వహించనున్న 45 వ రాష్ట్ర జూనియర్ ఖో ఖో పోటీలలో పాల్గొనడం జరుగుతుందన్నారు. ఎంపికైన విద్యార్థినిలు షారోన్ రోజ్, మహి రిజ్వానా, వైష్ణవి లు ఉమ్మడి కర్నూలు జిల్లా లో జరిగిన పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి ఎంపికైనట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థినీలు రాష్ట్రస్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. విద్యతోపాటు క్రీడలు కూడా అవసరం అన్నారు. క్రీడా సర్టిఫికెట్లతో ప్రత్యేక ఉద్యోగ అవకాశాలు కూడా ఉన్నాయన్నారు. ఎంపికైన విద్యార్థినిలను పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందన సభ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ అభినందన సభలో ఉపాధ్యాయులు వెంకటస్వామి ఉపాధ్యాయ బృందం ఉన్నారు.

## ఉడుములపాడులో రైతులకు నూతన పట్టాదారు డిజిటల్ పాస్‌బుక్‌ల పంపిణీ



**డోన్ – నంది పత్రిక అక్టోబర్ 9**మండలం ఉడుములపాడు గ్రామంలో రీసర్వే ప్రక్రియలో భాగంగా రూపొందించిన నూతన పట్టాదారు డిజిటల్ పాస్‌బుక్‌లను డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రీసర్వే ద్వారా భూముల వివరాలు మరింత పారదర్శకంగా నమోదు అవుతాయని, రైతులకు భూ హక్కులకు సంబంధించిన పత్రాలు సులభంగా అందుబాటులోకి వస్తాయని తెలిపారు. డిజిటల్ పాస్‌బుక్‌లతో రైతులకు భూమి వివరాలు, హక్కులు, సాగు సంబంధిత సమాచారం భద్రంగా ఉండటంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందడంలో సౌలభ్యం కలుగుతుందని పేర్కొన్నారు. రీసర్వే ప్రక్రియలో భాగంగా గ్రామంలోని భూముల వివరాలను అధికారులు పరిశీలించి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో డిజిటల్ రికార్డులను రూపొందించారు. ఈ పాస్‌బుక్‌ల పంపిణీతో రైతుల్లో ఆనందం వ్యక్తమైంది. తమ భూములకు సంబంధించిన వివరాలు డిజిటల్ రూపంలో అందుబాటులోకి రావడం వల్ల భవిష్యత్తులో భూ వివాదాలు తగ్గే అవకాశం ఉందని రైతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డీఓ నరసింహులు, తహసీల్దార్ రవి కుమార్, కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు. అధికారులు రైతులకు డిజిటల్ పట్టాదారు పాస్‌బుక్‌ల వినియోగం, భూ రికార్డుల సంరక్షణ, అవసరమైనప్పుడు వాటిని ఉపయోగించుకునే విధానంపై అవగాహన కల్పించారు.

## నిరుపేద కుటుంబాల ఎంపికపై వివో ఏ, వివో, ఓబి లకు శిక్షణ కార్యక్రమం.




**రుద్రవరం ప్రతినిధి అక్టోబర్ 09 (నంది పత్రిక):** మండల కేంద్రమైన రుద్రవరం లోని రుద్రమదేవి మండల మహిళా సమైక్య కార్యాలయంలో ఆయా గ్రామాల వివో ఏ, వివో, ఓబి లకు శుక్రవారందొర్నిపాడు ఏపిఎం బాబు స్పెషల్ ఆఫీసర్ గా పాల్గొని గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో జీరో పోవర్టి మిషన్ లో భాగంగా నిరుపేద కుటుంబాల ఎంపికపై శిక్షణ ఇవ్వడం జరిగిందని ఏపీఎం వసంతకుమారి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జీరో పావర్టీ మిషన్ లో భాగంగా అత్యంత నిరుపేద కుటుంబాలను గుర్తించేందుకు వివిధ రకాలైన నిబంధనలపై వారిని ఎలా గుర్తించాలి అనే అంశాలపై వివో ఏ ల శిక్షణ తరగతులు నిర్వహించామన్నారు. ఇందులో ముఖ్యంగా ఆకలి, పస్తుల తో అలమటిస్తున్న కుటుంబాలు, సంపాద లేని సభ్యులు మట్టి ఇళ్లలో నివసించే కుటుంబాలు, ఒక నెలకు 6000 వేల రూపాయల కంటే తక్కువ ఆదాయం ఉన్న కుటుంబాలు, తల్లిదండ్రులు మరణించిన అనాధ పిల్లలు చదువుకోకుండా బాల కార్మికులుగా పనిచేస్తున్న కుటుంబాలు, ఈ రకంగా ఉన్న కుటుంబాలను నిరుపేదలుగా గుర్తించి వారికి సంబంధించిన నివేదికను తయారుచేసి గ్రామైక్య సంఘం లో చర్చ జరిగిన తర్వాత వీరు నిజమైన నిరుపేదలుగా గుర్తించి పంచాయతీ కార్యదర్శులు వారి పరిధిలోని గ్రామ సంఘాల పేర్లను ఆమోదపరిచి వివో ఏ ల యాప్ లో అప్లోడ్ చేసే విధానాన్ని ఈరోజు శిక్షణ తరగతులలో వివో ఏ లకు అవగాహన కార్యక్రమం నిర్వహించామని ఏపీఎం వసంత కుమారి తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలుగు సిసి లు జైపాల్, అజీరయ్య, హరి, రాధా రాణి, మస్తానమ్మ, వివో ఏ, వివో, ఓబిలు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 34 శాతం రిజర్వేషన్ పై టీడీపీ కట్టుబడి ఉంది

**చట్టపరంగా బీసీలకు న్యాయంచేయలేకపోయినా, పార్టీ పరంగా న్యాయం చేస్తాం**

**గొడ్డలి పార్టీ కోర్టులకి వెళ్లి రిజర్వేషన్లను అడ్డుకొని బీసీలకు ద్రోహం చేసింది.**

**కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు**



**కర్నూల్ సిటీ నంది పత్రిక** బీ.సీ లకు 34శాతం రిజర్వేషన్ పై తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు.. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34శాతం రిజెర్వేషన్లు కల్పించాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టు లో వేసిన పిటిషన్ ను కొట్టి వేయడం పై ఆయన తన కార్యాలయంలో మాట్లాడారు.. గొడ్డలి పార్టీ నేతలు కోర్టులకు వెళ్లి రిజర్వేషన్లను అడ్డుకుని బీసీలకు తీరని ద్రోహం చేశారని ఎంపీ మండిపడ్డారు... బీసీలకు న్యాయం చేయాలన్నదే టీడీపీ లక్ష్యమని, బీసీల హక్కులను అడ్డుకోవడమే వైసీపీ వైఖరన్నారు... చట్ట పరంగా బీసీలకు న్యాయం చేయలేకపోయినా, పార్టీ పరంగా న్యాయం చేస్తామన్న ఎంపీ నాగరాజు.. బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా చూస్తున్న వైకాపా పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు తగిన బుద్ధి చెబుతారన్నారు.

## నంద్యాల పార్లమెంట్ నిర్వాహక్ దళ్ కమిటీ సభ్యులుగా శ్రీ కంటి మధు.



**బేతంచెర్ల అక్టోబర్ 9 ( నంది పత్రిక ).** జన సేన పార్టీ నంద్యాల పార్లమెంట్ నిర్వహక్ దళ్ కమిటి 30 మందితో ఏర్పడిన కమిటీలో బేతంచెర్ల కు చెందిన శ్రీ కంటి మధుకు చోటు కల్పించడం జరిగింది. ఈ కమిటీలో అవకశం కల్పించిన ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపు కుంటున్నాను అని శ్రీ కంటి మధు శుక్రవారం ప్రకటన ద్వారా తెలిపారు.

# ఆదర్శప్రాయం మహనీయుల జీవితం



## భారతదేశ మొట్ట మొదటి ముస్లీం మహిళా ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ 126 వ వర్ధంతి మాన్యశ్రీ కాన్షీరామ్ 20 వ వర్ధంతి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళా ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి

**కర్నూల్ సిటీ నంది పత్రిక** ఆధునిక సామాజిక సంఘ సంస్కర్తలు, బహుజనుల ఆశాజ్యోతులు ఫాతిమా షేక్ మరియు మాన్యశ్రీ కాన్షీరామ్ జీవితం ఆదర్శప్రాయమని ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి అన్నారు. భారతదేశ మొట్ట మొదటి ముస్లీం మహిళా ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ 126 వ వర్ధంతి మరియు బహుజనుల ఆశాజ్యోతి మహిళల పక్షపాతి, అలుపెరుగని పోరాట యోధులు మాన్యశ్రీ కాన్షీరామ్ 20 వ వర్ధంతి సందర్భంగా ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక జిల్లా అధ్యక్షురాలు వగ్గ ఈరమ్మ ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యాలయంలో చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం కర్నూలు నందలి స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ ఆసుపత్రిలో పేషెంట్లకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ డైరెక్టర్ సి యస్ కె ప్రకాష్ , మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి, రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి , బిసి నాయకులు శేషఫణి లు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే తో పాటు దళిత బాలికలకు, మహిళలకు విద్యను అందించడంలో ప్రధాన పాత్ర పోషించిన భారతదేశ మొట్ట మొదటి ముస్లీం మహిళా ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ సేవలు చిరస్మరణీయం అని ఆమె అన్నారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి మాట్లాడుతూ కులాన్ని నిర్మూలిద్దాం బహుజన సమాజాన్ని నిర్మిద్దాం నినాదంతో దేశవ్యాప్త ఉద్యమాన్ని చేపట్టి బహుజనుల గొంతుకైన పోరాట యోధులు మాన్యశ్రీ కాన్షీరామ్ అని ఆమె అన్నారు. రాజ్యాధికారం కోసం కృషి చేసి దళిత మహిళను ముఖ్యమంత్రి ని చేసిన మహనీయులు బహుజనుల ఆశాజ్యోతి కాన్షీరామ్ అని ఆమె అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ వదిలి వెళ్ళిన బాధ్యతలను కాన్షీరామ్ తన భుజాన వేసుకొని బహుజన రాజ్యాధికారం కోసం అంబేద్కర్ చెప్పిన మాస్టర్ కీ రుచిని బహుజనులకు చూపించినది మాత్రం కాన్షీరామ్ అని ఆమె అన్నారు. బహుజనులపై దాడులు,అత్యాచారాలు, వివక్షత పోవాలంటే మనం రాజ్యాధికారం చేపట్టాలని చెప్పిన బహుజన మేధావి మాన్యశ్రీ కాన్షీరామ్ అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు రమేష్ యాదవ్, ఆదోని డివిజన్ అధ్యక్షురాలు ఎలీశమ్మ , కర్నూలు జిల్లా ఉపాధ్యక్షురాలు హుస్సేన్ బీ, నంద్యాల జిల్లా ఉపాధ్యక్షురాలు ఆకుతోట పద్మావతి, రంగమ్మ , ఆమీనా, కళావతి, మాసుంబీ తదితరులు పాల్గొన్నారు.




## 34 శాతం రిజర్వేషన్ కు తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉంది

**చట్టపరంగా అడ్డంకులు వచ్చిన పార్టీ పరంగా బీసీలకు న్యాయం చేస్తాం**

**బీసీలకు వెన్నుగా ఉండే పార్టీ తెలుగుదేశం పార్టీ**

**ఏపీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్ పర్సన్ కమ్మరి పార్వతమ్మ**



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏపీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్ పర్సన్, నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కమ్మరి పార్వతమ్మ మాట్లాడుతూ..బీసీలకు 34% రిజర్వేషన్ పై తెలుగుదేశం పార్టీ పూర్తిగా కట్టుబడి ఉందని తెలిపారు. చట్టపరంగా అడ్డంకులు వచ్చినా, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ పరంగా బీసీలకు 34% సీట్లు కేటాయించి న్యాయం చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ , విద్యా శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ బాబు స్పష్టం చేశారు. 1987లో బీసీలకు 20%, 1995లో 34% రిజర్వేషన్లు కల్పించిన చరిత్ర టీడీపీదేనని, బీసీల అభ్యున్నతికి టీడీపీ ఎప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. ప్రభుత్వం జీవో నెం. 105, 1065 ద్వారా రిజర్వేషన్లు ఇస్తే, జగన్ మోహన్ రెడ్డి డైరెక్షన్ లో వైసీపీ నేత శివప్రసాద్ రెడ్డితో కోర్టులో పిటిషన్ వేయించి 16,800 మంది బీసీ నాయకుల ఎదుగుదలకు అడ్డుపడ్డారని మండిపడ్డారు. వైసీపీ హయాంలో హైకోర్టు కొట్టివేస్తే సుప్రీంకోర్టుకు వెళ్లకుండా బీసీలకు ద్రోహం చేశారని, కానీ టీడీపీ చిత్తశుద్ధితో సుప్రీంకోర్టు వరకు వెళ్లి, ఎంపిరికల్ డేటా అందించి, ఢిల్లీలో సీనియర్ న్యాయవాదులతో చర్చించిందని తెలిపారు. బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా చూసే గొడ్డలి పార్టీకి, బీసీలకు న్యాయం చేసే తెలుగుదేశం పార్టీకి తేడా ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలు కార్పొరేషన్ చైర్మన్ లు, నాగేశ్వర రావు యాదవ్, విక్రమ్ సింహా,డైరెక్టర్లు మీడియా మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## పెర్మ్ నుంచి తొలగింపు, జేడీ వాన్స్ వ్యాఖ్యలు.. మైక్రోసాఫ్ట్ గట్టి కౌంటర్

అమెరికన్ ఉద్యోగుల స్థానంలో హెచ్-1బీ వీసాదారులను నియమించుకుంటోందన్న ఆరోపణలతో, మైక్రోసాఫ్ట్ సంస్థను 'పెర్మ్' (పర్మినెంట్ లేబర్ సర్టిఫికేషన్ ప్రోగ్రామ్-ఫ్రాజు=వీ) గ్రీన్ కార్డ్ ప్రక్రియ నుంచి ట్రంప్ ప్రభుత్వం తాత్కాలికంగా సస్పెండ్ చేసింది. మైక్రోసాఫ్ట్ ఈ కార్యక్రమాన్ని దుర్వినియోగం చేస్తోందని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ సైతం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే, ఈ ఆరోపణలను మైక్రోసాఫ్ట్ యాజమాన్యం తీవ్రంగా ఖండించింది. తాము ఎటువంటి నిబంధనలను ఉల్లంఘించలేదని స్పష్టం చేసింది. ఈ వివాదంపై మైక్రోసాఫ్ట్ స్పందిస్తూ ఒక అధికారిక ప్రకటన విడుదల చేసింది. గడిచిన ఆర్థిక సంవత్సరంలో తాము దాఖలు చేసిన సుమారు 6,000 హెచ్-1బీ దరఖాస్తుల్లో దాదాపు 80 శాతం దరఖాస్తులు, ఇప్పటికే సంస్థలో విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగుల వీసా పొడిగింపు

నంది పత్రిక



# కడప పార్లమెంట్ నిర్వాహక దళ్‌గా శీలంశెట్టి లక్ష్మయ్య, లక్కిడి వంశీ నియామకం

## పార్టీ బలోపేతానికి కృషి చేస్తాం



**పోరుమామిళ్ల, అక్టోబర్ 9( నంది పత్రిక )**జనసేన పార్టీ కడప పార్లమెంట్ నిర్వాహక దళ్‌గా గతంలో పోరుమామిళ్ల మండల అధ్యక్షుడిగా పనిచేసిన శీలంశెట్టి లక్ష్మయ్య, లక్కిడి వంశీ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పోరుమామిళ్లలోని జనసేన పార్టీ కార్యాలయంలో నూతనంగా నియమితులైన శీలంశెట్టి లక్ష్మయ్య, లక్కిడి వంశీలను పార్టీ నాయకులు, కార్యకర్తలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. తమకు ఈ బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్ఠానానికి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌కు, పార్టీ నాయకులకు వారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని, అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తిస్తామని పేర్కొన్నారు. జనసేన పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని స్పష్టం చేశారు. తమకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కోటపాటి వెంకటరామ్, గంగుల సుబ్బరాయుడు, నగిరి రమణయ్య, బొల్లు వెంకటసుబ్బయ్య, రాళ్లపల్లి వెంకటనారాయణ, బాల నారాయణ, రాళ్లపల్లి బాల నారాయణ, మోహన్, బుర్ర వెంకటేశ్వర్లు, నాగేంద్ర, రాళ్లపల్లి నాగేంద్ర, చీదరి సుభాష్, ఎక్కంటే నారాయణ, ఎక్కంటే నరేష్, మన్నూరు ప్రసన్న కుమార్, రామాయణ రామ్మోహన్, రాళ్లపల్లి వెంకట సుబ్బయ్య, రాళ్లపల్లి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# దోమల నివారణ పై చర్యలు తీసుకుంటున్నాం.. సబ్ యూనిట్ ఆఫీసర్ బ్రహ్మాజీ



**బద్వేల్ అక్టోబర్ 9 ( నంది పత్రిక )**:దోమల నివారణ పై చర్యలు తీసుకుంటున్నామని సబ్ యూనిట్ అధికారి బ్రహ్మాజీ అన్నారు బద్వేలు పట్టణంలోని బోవిల్ల వారి పల్లెలో శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది ఫీవర్ లార్వా ఇంటింటి సర్వే నిర్వహించారు.నిల్వ ఉన్న నీటిని పడవేస్తే లార్వా నివారణ అయి దోమలను నివారించవచ్చునని వైద్య సిబ్బంది తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా బ్రహ్మాజీ మాట్లాడుతూ దోమల నివారణకై కాలువలలో అబేట్ వేయించడం, నిల్వ ఉన్న నీటిలో ఆయిల్ బాల్స్ వేసి లార్వా దశలోనే దోమలు నీవరించ వచ్చాన్నారు.ప్రతి ఒక్కరు పరిసరాలు శుభ్రంగా పెట్టుకోవాలన్నారు. దోమ తెర వలన దోమల నివారణ అవుతుందన్నారు డెంగు, మలేరియా, చికెన్ గున్యా, తదితర వ్యాధులు రాకుండా చర్యలు తీసుకుంటున్నాం అన్నారు.వైద్య సిబ్బంది నిరంతరం పర్యవేక్షిస్తుందని అవసరమైన చోట్ల మెడికల్ క్యాంపులను నిర్వహించి ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ జనార్ధన్ రావు వైద్య సిబ్బంది ఈశ్వరమ్మ సుజాత తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో అల్లర్లు, గొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు : ఎస్ఐ రామ్మోహన్ రెడ్డి

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## మద్యం సేవించి వాహనాలు నడపరాదు




**మహానంది అక్టోబర్ 09 (నంది పత్రిక):-** గ్రామాల్లో అల్లర్లు, గొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని మహానంది ఎస్ఐ ఎన్.రామ్మోహన్ రెడ్డి హెచ్చరించారు. మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలో ప్రజలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. గ్రామస్తులందరూ ఎలాంటి విభేదాలకు తావులేకుండా, ప్రశాంత వాతావరణంలో సోదరభావంతో జీవించాలని కోరారు.చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. గ్రామాల్లో ఏవైనా సమస్యలు లేదా గొడవలు జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ముఖ్యంగా యువత మద్యం , మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు.యువత అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉంటూ, గ్రామ అభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు.వాహనదారులు రోడ్డు నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అనవసర ఓటిపి లింకులను క్లిక్ చేయవద్దన్నారు.ప్రజల రక్షణే పోలీసుల ప్రథమ కర్తవ్యమని, ప్రశాంతమైన వాతావరణం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని ఎస్ఐ సూచించారు. ఈ కార్యక్రమంలో మహానంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బంగారంపై ఇన్వెస్టర్ల ఫోకస్.. ఏడాదిలో 164 శాతం పెరిగిన పెట్టుబడులు!

భారత్‌లో బంగారం పెట్టుబడులకు భారీగా ఆదరణ పెరుగుతోంది. గోల్డ్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ (ఈటీఎఫ్)లో పెట్టుబడులు ఏడాది వ్యవధిలో ఏకంగా 164 శాతం పెరిగాయి. 2026 ఆగస్టు నాటికి ఈ ఫండ్లలోని ఆస్తుల విలువ రూ.1.91 లక్షల కోట్లకు చేరింది. గత ఏడాది ఇదే సమయంలో ఈ మొత్తం సుమారు రూ.72,500 కోట్లుగా ఉంది. ఎంకే గ్లోబల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ నివేదిక ఈ విషయాన్ని వెల్లడించింది.

పెట్టుబడిదారులు ఇప్పుడు బంగారాన్ని కేవలం ఆర్థిక అనిశ్చితి సమయంలో భద్రత ఇచ్చే సాధనంగానే కాకుండా.. పెట్టుబడుల డైవర్సిఫికేషన్‌లో భాగంగా కూడా ఉపయోగిస్తున్నారు. వెండి ఈటీఎఫ్‌లలోనూ ఆగస్టు నాటికి రూ.85 వేల కోట్ల నుంచి రూ.86 వేల కోట్ల వరకు పెట్టుబడులు ఉన్నాయి. బంగారం, వెండి వంటి విలువైన లోహాలపై పెట్టుబడులు పెరుగుతుండటంతో పాటు, పారిశ్రామిక లోహాల మార్కెట్ కూడా విస్తరిస్తోంది.

# ఎస్ఐఆర్2026 ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి..!

## రాజకీయ పార్టీల ప్రతినిధులతో కడప ఆర్డీఓ మురళి సమీక్ష



**కడప, బ్యూరో చీఫ్ అక్టోబర్ 9: నంది పత్రిక** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర పునఃపరిశీలన (ఎస్ఐఆర్2026) ప్రక్రియలో భాగంగా ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం అన్ని కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని కడప ఆర్డీఓ, నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి మురళి సూచించారు.శుక్రవారం కడప ఆర్డీఓ కార్యాలయంలో సహాయ ఎన్నికల నమోదు అధికారులతో పాటు రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన ఎస్ఐఆర్2026 కార్యక్రమాల పురోగతిపై సమీక్షించారు. ఓటర్ల జాబితాలో పేర్ల నమోదు, సవరణలు, అభ్యంతరాల స్వీకరణ, వాటి పరిష్కారం, విచారణల నిర్వహణ, నోటీసుల పంపిణీ వంటి అంశాలపై చర్చించారు.అలాగే 'బుక్ ఏ కాల్' సేవ, జాతీయ ఓటరు సేవల పోర్టల్ (ఎన్‌జీఎస్‌పీ), ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించిన ఇతర ఎన్నికల అంశాలపై సమీక్షించారు. అక్టోబర్ 8న నిర్వహించిన ప్రత్యేక ప్రచార దినోత్సవంలో భాగంగా గైర్హాజరు, బదిలీ, మరణించిన, ఇతర కారణాలతో ఓటర్ల జాబితాలో లేని (ఏఎస్‌డీడీ) ఓటర్ల వివరాల పరిశీలనతో పాటు అర్హులైన ఓటర్లను గుర్తించే ప్రక్రియను సమీక్షించారు. అర్హులైన ప్రతి ఓటరుకు జాబితాలో చోటు కల్పించడంతో పాటు, అందిన దరఖాస్తులు, అభ్యంతరాలను నిబంధనల ప్రకారం నిర్ణీత సమయంలో పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన అన్ని కార్యక్రమాలను సమన్వయంతో నిర్వహించాలని తెలిపారు.

# అంతర్జాతీయ ఉత్తర రచన పోటీలో కడప విద్యార్థినికి రాష్ట్రస్థాయి ప్రథమ బహుమతి..!

## రూ.25 వేల నగదు బహుమతి అందజేత



**కడప, బ్యూరో చీఫ్ అక్టోబర్ 9 నంది పత్రిక:** అంతర్జాతీయ ఉత్తర రచన పోటీలో భాగంగా ఆంధ్రప్రదేశ్ తపాలా శాఖ నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీలో కడపకు చెందిన విద్యార్థిని కుమారి సేగు వెంకట నాగసుమ గాయత్రి ప్రథమ బహుమతి సాధించారు. కడపలోని గురుకుల్ విద్యాపీఠ్ ఆంగ్ల మాధ్యమ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఆమె ప్రతిభకు గుర్తింపుగా తపాలా శాఖ తరపున రూ.25 వేల నగదు బహుమతికి సంబంధించిన చెక్కును శుక్రవారం అందజేశారు.యూనివర్సల్ పోస్టల్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించే 2026 అంతర్జాతీయ ఉత్తర రచన పోటీలో భాగంగా భారత తపాలా శాఖ, పాఠశాల విద్యాశాఖ సమన్వయంతో ఈ పోటీని నిర్వహించాయి. తొమ్మిది నుంచి 15 సంవత్సరాల వయస్సు గల పాఠశాల విద్యార్థులు ఇందులో పాల్గొనేందుకు అర్హులు.ఉత్తర రచన ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, భాషా నైపుణ్యాలు, భావ వ్యక్తీకరణ సామర్థ్యం పెంపొందడంతో పాటు తపాలా సేవలపై అవగాహన మెరుగుపడుతుందని తపాలా శాఖ అధికారులు తెలిపారు. విద్యార్థులు ఇటువంటి పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కడప డివిజన్ తపాలా శాఖ సూపరింటెండెంట్ అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న జి. కిరణ్, సహాయ తపాలా సూపరింటెండెంట్లు ఎస్. నరసింహులు, ఎ. విజయ భాస్కర్‌తో పాటు పాఠశాల యాజమాన్య ప్రతినిధులు పాల్గొన్నారు.

# నోటు పుస్తకాలను పంపిణీ చేసిన హరిత ఫౌండేషన్



**పుంగనూరు, అక్టోబర్ 9(నంది పత్రిక )**:అన్నమయ్య జిల్లా , పుంగనూరు లోని మునిసిపల్ మోడల్ ప్రైమరీ స్కూల్లోహరిత ఫౌండేషన్ సహకారంతో శుక్రవారం హెచ్‌ఎం కళావతి ఎస్ఎంసి చైర్మన్ ల ఆధ్వర్యంలో ఒకటి నుండి ఐదు తరగతుల 80 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలను మై వాయిస్ జిల్లా కోఆర్డినేటర్, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత హేమలత నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కళావతి, హేమలత మాట్లాడుతూ అమెరికాలో నివాసం ఉంటున్న హరిత ఫౌండేషన్ ఫౌండర్ మరియు చైర్మన్ అయినటువంటి డాక్టర్ ఫణి రాజకుమార్ పేద విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఈరోజు మునిసిపల్ మోడల్ ప్రైమరీ స్కూలు విద్యార్థులకు నోటు పుస్తకాల ను పంపిణీ చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. పేద విద్యార్థుల చదువు కోసం పరితపించే ఫణి రాజకుమార్ లాంటి వ్యక్తులు సమాజంలో అరుదుగా ఉంటారంటూ కొనియాడారు. హేమలత మాట్లాడుతూ డాక్టర్ ఫణి రాజకుమార్ స్థాపించిన హరిత ఫౌండేషన్ ద్వారా ఆంధ్రప్రదేశ్ ,తెలంగాణ రాష్ట్రాలలో పేద విద్యార్థుల విజ్ఞానాభివృద్ధి కోసం పలు సేవా కార్యక్రమాలయిన మై వాయిస్, ఉయ్ లవ్ రీడింగ్, పర్సనాలిటీ డెవలప్మెంట్, హెల్త్ ప్రోగ్రామ్స్, యంగ్ సైంటిస్ట్ ప్రోగ్రామ్స్ ,రోబోటిక్స్ ప్రోగ్రామ్స్ నిర్వహిస్తున్నారని ప్రశంసించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు, హరిత ఫౌండేషన్ కోఆర్డినేటర్ పరిమళ జ్యోతి కి, హరిత ఫౌండేషన్ ఫౌండర్ మరియు చైర్మన్ డాక్టర్ ఫణి రాజ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# ఈగల్ టీమ్ డ్రగ్ ఇన్స్పెక్టర్ల ఆధ్వర్యంలో ఆపరేషన్ గరుడ




**ప్యాపిలి. అక్టోబర్ 09 . (నంది పత్రిక ):** ఈగల్ ఐజిపి ఆకే రవిక్రిష్ణ ఆదేశాల మేరకు నంద్యాల జిల్లా ప్యాపిలిలో ఆపరేషన్ గరుడలో భాగంగా డ్రగ్ ఇన్స్పెక్టర్స్ జయరాం హనుమన్న మరియు నంద్యాల ఈగల్ టీం ఆధ్వర్యంలో ప్యాపిలి టౌన్ లోని 6 మెడికల్ షాపులలో తనిఖీలు నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా హెచ్1 రిజిస్టర్ తనిఖీ, మందుల అమ్మకాలు, కొనుగోలు యొక్క బిల్లును పరిశీలించడం, బిల్లు బుక్కులు, ఎక్స్పైరెడ్ మందులు వంటివి చెక్ చేసి సంబంధిత మెడికల్ షాపు సిబ్బందికి హెచ్1 రిజిస్టర్, స్టాక్ బుక్, బిల్ బుక్, సిసి కెమెరా ఏర్పాటు చేసుకోవాలని, పిల్లలకు మందులు అమ్మరాదని, ఎవరైనా మత్తు మాత్రలు అడిగితే ఇవ్వరాదని డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా అమ్మరాదని తెలిపారు.

# చిగురుమానిపేట అభివృద్ధికి కృషి చేస్తాం

## 14వ వార్డులో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ



**డోన్ నంది పత్రిక: అక్టోబర్ 9**డోన్ పట్టణంలోని 14వ వార్డు చిగురుమానిపేట ప్రాంతాన్ని డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వార్డులో నెలకొన్న పరిస్థితులను పరిశీలించి, ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనపై స్థానికులతో చర్చించారు.ఈ పర్యటనలో భాగంగా చిగురుమానిపేట ప్రాంతానికి నూతనంగా మంజూరైన సీసీ రోడ్ల వివరాలను సుజాతమ్మ ప్రజలకు వివరించారు. రోడ్ల నిర్మాణం పూర్తయితే స్థానికులకు రాకపోకల ఇబ్బందులు తగ్గడంతో పాటు, వర్షాకాలంలో ఎదురయ్యే సమస్యలు కూడా తగ్గుతాయని తెలిపారు. కాలనీలో రహదారుల అభివృద్ధి వల్ల ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడం ద్వారా వార్డుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని ఆమె అన్నారు. స్థానికంగా ఉన్న సమస్యలను ప్రజల నుంచి నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు చేపట్టేలా ప్రయత్నిస్తామని తెలిపారు.ప్రాంత అభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో అవసరమని, ప్రజలకు మెరుగైన రహదారులు, ఇతర మౌలిక సదుపాయాలు అందుబాటులోకి రావడానికి కృషి చేస్తామని కోట్ల సుజాతమ్మ పేర్కొన్నారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి చొరవ చూపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కేశన్న గౌడ్, టీడీపీ నాయకులు కొత్రికే ఫణిరాజ్, టీడీపీ పట్టణ అధ్యక్షుడు రాఘవేంద్ర గౌడ్, రాము గౌడ్, చిన్న, స్టోర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వీరంజీ, బాషా, పానీపూరి మురళి, ఇతర టీడీపీ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ఫ్రేమ్ వర్క్ ఫర్ ఫర్టిలైజర్ సేల్ అప్లికేషన్ పై రైతులకు అవగాహన.



**నంద్యాల సిటీ బ్యూరో అక్టోబర్ 9 ( నంది పత్రిక )** ప్రభుత్వం అమలు చేయబోతున్న ఫ్రేమ్ వర్క్ ఫర్ ఫర్టిలైజర్ సేల్ అప్లికేషన్ పై రైతు సేవా సిబ్బంది, నంద్యాల మండల డీలర్లకు మండల వ్యవసాయ అధికారి ప్రసాదరావు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి ప్రసాద రావు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేయబోతున్న ఫ్రేమ్ వర్క్ ఫర్ ఫర్టిలైజర్ సేల్ అప్లికేషన్ నందు రైతు లాగిన్ అయ్యే విధానం, ఫర్టిలైజర్ బుక్ చేస్కునే విధానం గురించి, అదే విధంగా డీలర్లు మరియు రైతు సేవా సిబ్బంది ఏ విధంగా అప్లికేషన్ ఉపయోగించా లో చెప్పడం జరిగింది. ఈ ఖీఖీూ ఆప్ ద్వారా భవిష్యత్తులో ఎరువులను మరింత సులభంగా, పారదర్శకంగా పంపిణీ చేయుటకు ఉపయోగ పడుతుందని తెలిపారు.రాబోవు కాలంలో ఈ అప్లికేషన్ ద్వారానే ఎరువుల అమ్మకాలు జరుగుతాయని మండల వ్యవసాయ అధికారి తెలియజేసారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారులు,రైతు సేవా సిబ్బంది, డీలర్లు పాల్గొన్నారు.

# తొట్టిగారిపల్లె పీహెచ్‌సీలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్



**బద్వేల్ అక్టోబర్ 9 ( నంది పత్రిక ):**బద్వేల్ మండలం తొట్టిగారిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జి. రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంజీవిని ప్రైవేట్ ఆసుపత్రికి చెందిన ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ శివలత పాల్గొని గర్భిణులకు ఉచిత వైద్య పరీక్షలు, ఆరోగ్య సేవలు అందించారు. సంజీవిని ఆసుపత్రి మేనేజ్‌మెంట్ తరపున డాక్టర్ సుమన్ ఆధ్వర్యంలో గర్భిణులకు పోషకాహారంతో కూడిన అల్పాహారం అందించారు.ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ, ప్రతి గర్భిణీ సురక్షిత ప్రసవం కోసం గర్భధారణ సమయంలో కనీసం నాలుగు సార్లు వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. గర్భస్థ శిశువు ఎదుగుదల, రక్తహీనత, రక్తపోటు, మధుమేహం వంటి సమస్యలను ముందుగానే గుర్తించడం ద్వారా తల్లి, బిడ్డ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. రక్తహీనత ఉన్న గర్భిణులకు అవసరాన్ని బట్టి ఐరన్ చికిత్స, రక్త మార్పిడి వంటి సేవలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా అందుబాటులో ఉంటాయని వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లలు 108 వాహన సేవలను, అలాగే తల్లి-బిడ్డ రవాణా కోసం 102 సేవలను వినియోగించుకోవాలని సూచించారు.డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి. వెంగయ్య మాట్లాడుతూ, గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ చేయడం, లింగం ఆధారంగా వివక్ష చూపడం చట్టరీత్యా నేరమని వివరించారు. బాల్యవివాహాలను అరికట్టాలని, చిన్న వయసులో వివాహం, గర్భధారణ వల్ల తల్లి ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలు పడే అవకాశం ఉందని గర్భిణులకు అవగాహన కల్పించారు. గర్భధారణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోషకాహారం, వైద్య పరీక్షల ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ వి. జనార్దన్ రావు, గ్రామ ఆరోగ్య ఏఎన్ఎంలు, విలేజ్ క్లినిక్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, ఆశా కార్యకర్తలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

# ఇండియా నా జీవితాన్నే మార్చేసింది: జపాన్ సోషల్ మీడియా క్రియేటర్

భారతదేశం తన జీవన దృక్పథాన్ని పూర్తిగా మార్చివేసిందని జపాన్‌కు చెందిన సోషల్ మీడియా క్రియేటర్ హికారు-సాన్ పేర్కొన్నారు. గత ఎనిమిది నెలలుగా ముంబైలో నివసిస్తున్న ఆమె, భారత్‌పై సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రతికూల ప్రచారాన్ని ఖండిస్తూ ఒక వీడియోను విడుదల చేశారు. మన దేశ సంస్కృతి, ప్రజలు, ఆహారాన్ని ప్రశంసిస్తూ తన అనుభవాలను ఆమె వివరించారు. ఇటీవల సోషల్ మీడియాలో భారత్‌ను ఒక పేద, అపరిశుభ్ర దేశంగా చిత్రీకరిస్తున్న కొన్ని వీడియోలను తాను చూశానని, అయితే అది ఎంతమాత్రం వాస్తవం కాదని ఆమె తన ఇన్‌స్టాగ్రామ్ వీడియోలో స్పష్టం చేశారు.

## ఆళ్లగడ్డలో అన్నా క్యాంటీన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 9, నంది పత్రిక** ప్రజల ఆరోగ్యానికి భరోసాగా ఉండాల్సిన చోట ఎటువంటి లోపాలు తలెత్తకూడదనే ఉద్దేశంతో శుక్రవారం ఆళ్లగడ్డ అన్న క్యాంటీన్ ను ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్యాంటీన్‌లో వడ్డిస్తున్న భోజన నాణ్యతను, సదుపాయాలను స్వయంగా పరిశీలించడంతో పాటు, అక్కడ భోజనం చేస్తున్న ప్రజలతో మాట్లాడి ఆహార నాన్యత పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పేద ప్రజల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లలో నాణ్యత విషయంలో ఎక్కడా రాజీపడే ప్రసక్తే లేదన్నారు. ఎక్కడైనా లోపాలు ఉంటే వెంటనే సరిదిద్దాలని, ప్రతి ఒక్కరికీ రుచికరమైన, పరిశుభ్రమైన పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సంక్షేమమే మా మొదటి ప్రాధాన్యతనీ ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి కిషోర్ శానిటరీ ఇన్స్పెక్టర్ బాలస్వామి, సీఐ రాము నాగిరెడ్డిపల్లి శేఖర్ రెడ్డి ,మాజీ కౌన్సిలర్ హుస్సేన్ భాష శేఖర్ రెడ్డి నాగాంజనేయులు ఆలువాల శివ చరణ్, బీరువాల, భాస్కర్, రామాచారి ,సత్యం నరసయ్య పాల్గొన్నారు.



## కూటమి అభ్యర్థుల విజయానికి శ్రమించాలి:

### మంత్రి ఎన్ఎండి ఫరూక్, టీడీపీ పరిశీలకులు ప్రభాకర్ చౌదరి పిలుపు



**నంద్యాల సిటీ బ్యూరో అక్టోబర్ 09 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణంలోని ఆర్కే ఫంక్షన్ హాల్ నందు శుక్రవారం నంద్యాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ , నంద్యాల జిల్లా టీడీపీ స్థానిక సంస్థల ఎన్నికల పరిశీలకులు, అనంతపురం మాజీ ఎమ్మెల్యే వి. ప్రభాకర్ చౌదరి హాజరయ్యారు. అనంతరం ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారుఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్, ప్రభాకర్ చౌదరి మాట్లాడుతూ పార్టీ శ్రేణులు, నాయకులు తమ మధ్య ఉన్న చిన్నపాటి భేదాభిప్రాయాలు, వ్యక్తిగత విభేదాలను పూర్తిగా పక్కనపెట్టి కూటమి గెలుపే లక్ష్యంగా ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల్లో కూటమి బలపరిచిన అభ్యర్థులందరినీ భారీ మెజారిటీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్తపైనా ఉందని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం, రాష్ట్రాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందని, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను మరియు అభివృద్ధి కార్యక్రమాలను గడపగడపకూ చేరవేయాలని సూచించారు. పార్టీ కోసం అంకితభావంతో కష్టపడే ప్రతి కార్యకర్తకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, టిడిపి మాజీ రాష్ట్ర కార్యదర్శులు రామచంద్ర రావు , జిల్లెల్ల శ్రీరాములు , ఏవిఆర్ ప్రసాద్, డైరెక్టర్లు తాతిరెడ్డి తులసిరెడ్డి, మునియార్ ఖలీల్ , దూదేకుల దస్తగిరి, ఉప్పరి సురేష్ కుమార్, మండల కన్వీనర్ విశ్వనాథరెడ్డి , గోస్పాడు కన్వీనర్ తులసీశ్వర్ రెడ్డి, నీటి సంఘాల చైర్మన్ చాబోలు ఇలియాజ్ , మాజీ కౌన్సిలర్లు, దేవస్థానం చైర్మన్ లు, నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## మహానంది నవరాత్రి ఉత్సవాలకు ఎమ్మెల్యే బుడ్డాకు ఆహ్వానం



**మహానంది అక్టోబర్ 09 (నంది పత్రిక):-** ప్రముఖ పుణ్యక్షేత్రమైన మహానందిలో శ్రీ కామేశ్వరీ దేవీ నవరాత్రి ఉత్సవాలకు రావాలని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి దంపతులకు ఆహ్వానం పలికారు.వేల్పనూరులోని ఎమ్మెల్యే స్వగృహంలో ఆలయ ఈవో ఎన్. శ్రీనివాసరెడ్డి,చైర్మన్ నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి మరియు ధర్మకర్తల మండలి సభ్యులు ఎమ్మెల్యే దంపతులను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా వారికి స్వామివారి శేషవస్త్రం కప్పి ఘనంగా సత్కరించారు.అనంతరం శ్రీ కామేశ్వరి దేవీ నవరాత్రి మహోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేశారు. వేదపండితులు, అర్చకులు ఎమ్మెల్యే దంపతులకు తీర్థప్రసాదాలు అందజేసి, వేదాశీర్వచనం చేశారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల వసతులు కల్పించాలని, ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఉత్సవాల ఏర్పాట్లపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు పాల్గొన్నారు



## పోరుమామిళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సమస్యలు!



### ఎన్‌సీసీ సౌకర్యం ఏదీ? మహిళా వసతి గదులు నిరుపయోగం.. ప్రహరీ గోడ నిర్మాణం ఎప్పుడు?ప్రిన్సిపాల్ డాక్టర్ డేవిడ్ రాజు

**పోరుమామిళ్ల, అక్టోబర్ 9 (నంది పత్రిక):** విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాల్సిన విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాల కొరత ఉండకూడదు. విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించినప్పుడే ప్రభుత్వ విద్యాసంస్థల లక్ష్యం నెరవేరుతుంది!" విద్యార్థులకు ఉన్నత విద్యతో పాటు సమగ్ర అభివృద్ధికి అవసరమైన సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. అయితే కడప జిల్లా పోరుమామిళ్ల మండలంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్‌సీసీ సౌకర్యం లేకపోవడం, మహిళా విద్యార్థుల కోసం నిర్మించిన వసతి గదులు వినియోగంలోకి రాకపోవడం, కళాశాల మైదానానికి ప్రహరీ గోడ అవసరం ఉండటం వంటి సమస్యలు వెలుగులోకి వచ్చాయి.ఈ సమస్యలను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డేవిడ్ రాజు మీడియా ముఖంగా వెల్లడించారు. విద్యార్థులకు అవసరమైన సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు కళాశాల అభివృద్ధికి సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఈ సమస్యలు సూచిస్తున్నాయి.

**ఎన్‌సీసీ సౌకర్యం లేక విద్యార్థులకు ఇబ్బందులు** విద్యార్థుల్లో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, దేశభక్తి, సేవాభావం పెంపొందించడంలో నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (ఎన్‌సీసీ) కీలక పాత్ర పోషిస్తుంది. చదువుతో పాటు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి ఎన్‌సీసీ శిక్షణ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.అయితే పోరుమామిళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్‌సీసీ సౌకర్యం లేకపోవడంతో ఈ శిక్షణ పొందాలనుకునే విద్యార్థులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కూడా పట్టణ ప్రాంత విద్యార్థులతో సమానమైన అవకాశాలు కల్పించాలంటే కళాశాలల్లో అదనపు శిక్షణ సదుపాయాలను మెరుగుపరచాలి.సంబంధిత అధికారులు కళాశాలలో ఎన్‌సీసీ విభాగం ఏర్పాటుకు ఉన్న అవకాశాలను పరిశీలించి, అవసరమైన అనుమతులు, శిక్షణ సిబ్బంది, ఇతర సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవాలని విద్యార్థులు కోరుతున్నారు.

**మహిళా విద్యార్థుల కోసం నిర్మించిన గదులు వినియోగంలోకి వచ్చేదెప్పుడు?** మహిళా విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించేందుకు వసతి సదుపాయాలు ఎంతో అవసరం. ముఖ్యంగా దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థినులకు వసతి అందుబాటులో ఉంటే వారి చదువుకు ఎంతో తోడ్పాటు లభిస్తుంది.పోరుమామిళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా విద్యార్థుల కోసం గదులు నిర్మించినప్పటికీ, వాటిని సంబంధిత అధికారులు వినియోగంలోకి తీసుకురావడం లేదని ప్రిన్సిపాల్ డాక్టర్ డేవిడ్ రాజు మీడియాకు వెల్లడించారు.ప్రభుత్వ నిధులతో నిర్మించిన భవనాలు విద్యార్థులకు ఉపయోగపడినప్పుడే వాటి నిర్మాణ లక్ష్యం నెరవేరుతుంది. వసతి గదులు ఎందుకు వినియోగంలోకి రాలేదనే అంశాన్ని అధికారులు పరిశీలించాలి. అవసరమైన అనుమతులు, విద్యుత్, తాగునీరు, మరుగుదొడ్లు, భద్రత వంటి సదుపాయాలు కల్పించి, నిబంధనలకు అనుగుణంగా మహిళా విద్యార్థులకు వసతిని అందుబాటులోకి తీసుకురావాలి. నిర్మాణాలు పూర్తయినప్పటికీ అవి ఉపయోగంలోకి రాకపోతే విద్యార్థులకు ఆశించిన ప్రయోజనం అందదు. ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు ఆశిస్తున్నారు. కళాశాల మైదానం విద్యార్థులకు క్రీడలు, వ్యాయామం, ఇతర కార్యక్రమాలకు ఎంతో అవసరం. అయితే మైదానానికి ప్రహరీ గోడ నిర్మించాల్సిన అవసరం ఉందని ప్రిన్సిపాల్ డాక్టర్ డేవిడ్ రాజు మీడియా ముఖంగా తెలియజేశారు. కళాశాల ప్రాంగణ భద్రతను మెరుగుపరచడంతో పాటు మైదానాన్ని సక్రమంగా నిర్వహించేందుకు ప్రహరీ గోడ ఉపయోగపడుతుంది. విద్యార్థులకు సురక్షితమైన వాతావరణాన్ని కల్పించేందుకు ఈ నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వాలి.సంబంధిత అధికారులు కళాశాలను సందర్శించి ప్రహరీ గోడ నిర్మాణానికి అవసరమైన అంచనాలు రూపొందించి, నిధుల మంజూరుకు చర్యలు తీసుకోవాలి. విద్యార్థుల భద్రత, కళాశాల ఆస్తుల పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని నిర్మాణ పనులను చేపట్టాల్సిన అవసరం ఉంది.గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు ఉన్నత విద్యను



అందిస్తున్నాయి. ఇలాంటి విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపడితే మరింత మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరుతుంది.కేవలం తరగతి గదులు ఉండటమే విద్యాసంస్థ అభివృద్ధికి సరిపోదు. విద్యార్థులకు క్రీడా సదుపాయాలు, భద్రత, మహిళా వసతి, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, ఎన్‌సీసీ వంటి అవకాశాలు కూడా అవసరం.పోరుమామిళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రస్తుతం ప్రస్తావనకు వచ్చిన సమస్యల పరిష్కారానికి జిల్లా ఉన్నత విద్యాశాఖ అధికారులు, సంబంధిత ప్రభుత్వ విభాగాలు సమన్వయంతో పనిచేయాలి. అవసరమైన నిధులు కేటాయించి, విద్యార్థులకు ఉపయోగపడేలా సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావాలి.

**ప్రిన్సిపాల్ వెల్లడించిన సమస్యలపై స్పందన ఎప్పుడు?**

కళాశాలలో నెలకొన్న సమస్యలను ప్రిన్సిపాల్ డాక్టర్ డేవిడ్ రాజు మీడియా దృష్టికి తీసుకురావడంతో వాటి పరిష్కారంపై సంబంధిత అధికారుల బాధ్యత మరింత ప్రాధాన్యత సంతరించుకుంది.ఎన్‌సీసీ విభాగం ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టడం, మహిళా విద్యార్థుల వసతి గదులను వినియోగంలోకి తీసుకురావడం, మైదానానికి ప్రహరీ గోడ నిర్మించడం వంటి అంశాలపై అధికారులు స్పష్టమైన కార్యాచరణ రూపొందించాలి.ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు కల్పించడం ద్వారా వారి విద్యా ప్రగతికి బాటలు వేయవచ్చు. ఈ దిశగా అధికారులు స్పందించి, పోరుమామిళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమస్యలను పరిష్కరించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు."విద్యార్థుల భవిష్యత్తే దేశ భవిష్యత్తు. వారి అభివృద్ధికి అవసరమైన సదుపాయాలను కల్పించడం ప్రభుత్వ బాధ్యత. నిర్మించిన భవనాలు వినియోగంలోకి రావాలి.. విద్యార్థులకు కొత్త అవకాశాలు అందాలి.. ప్రభుత్వ కళాశాలలు అభివృద్ధి పథంలో ముందుకు కొనసాగాలని ప్రిన్సిపాల్ కోరుతున్నారు.

## భైర్మన్ వీధిలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ రోజాబీ దర్గా ఉర్సు వేడుకలు ఘణంగా నిర్వహించారు..

### పెద్ద ఎత్తులో అన్నదాన వితరణ.. భారీగా తరలివచ్చిన భక్తులు.. గోళ్ళ రాజేష్ కు ఎల్లప్పుడూ రోజాబీ దర్గా అమ్మవారి దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని కోరారు గోళ్ళ రాజేష్ సేవా నిర్వహకులు నూర్ భాషా..



**నంద్యాల సిటీ బ్యూరో అక్టోబర్ 9 ( నంది పత్రిక )** పట్టణంలోనే స్థానిక భైర్మల్ వీధిలో వెలసిన శ్రీ శ్రీ రోజా బి దర్గా అమ్మవారి ఉర్సుల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ముందుగా అమ్మవారికి మత పెద్దల ఆధ్వర్యంలో పవిత్ర గంథం కార్యక్రమం నిర్వహించారు అనంతరం ఉర్సు సందర్భంగా నంద్యాల పట్టణంలోని భక్తులందరి కొరకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం దర్గా నిర్వాహకులు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని దర్గా అమ్మవారి వారి ఆశీస్సులను పొందారు. ఈ కార్యక్రమంలో దర్గా పీఠాధిపతి నూర్ భాషా మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో నంద్యాల వాసి వ్యాపారవేత్త,సామాజికవేత్త నంద్యాలలో ఎన్నో రకాల సేవ కార్యక్రమాలు,సహాయ,ఆర్థిక సహకారాలు అందించిన గొప్ప సేవాతతపరుడుని వారు రోజా బీదర్గా ఉర్సు ఉత్సవాల సందర్భంగా అన్ని విధాల సహాయ సహకారాలు అందించారని భవిష్యత్తులో రాజేష్ పైన రోజా బి దర్గా అమ్మవారి ఆశీస్సులు ఉండాలని రానున్న రోజుల్లో గోళ్ళ రాజేష్ నంద్యాల నియోజకవర్గ ప్రజలందరికీ మరింత సేవ సహకారాలు అందించేందుకు వారందరికీ భగవంతుని ఆశీస్సులతోపాటు నంద్యాల నియోజకవర్గ ప్రజలందరి ఆశీస్సులు ఉండాలని ఆరు కోరారు. గోళ్ళ రాజేష్ ఆశీస్సులతో నంద్యాల లో త్వరలోనే నిర్వహించబోయే స్థానికసంస్థల ఎన్నికలలో మున్సిపల్ చైర్ పర్సన్ స్వతంత్ర అభ్యర్థిగా గోళ్ళ రాజేష్ తనను బలపరిచినందుకు వారికి కృతజ్ఞతలు,ధన్యవాదాలు తెలియజేశారు ఇన్ని సేవా కార్యక్రమాలు చేస్తున్న గోళ్ళ రాజేష్ పై ప్రేమ అభిమానాలతో నంద్యాల ప్రజలందరూ గోళ్ళ రాజేష్ తో పాటు వారు బలపరిచిన మున్సిపల్ చైర్ పర్సన్ స్రతంత్ర అభ్యర్థిగా ఉన్న బచ్చన్నగారి నూర్ భాషా ను అఖండ మెజార్టీతో నంద్యాల నియోజకవర్గ ప్రజలందరూ తమ ఆశీస్సులు అందించి గెలుపొందించాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో పెద్ద హుస్సేన్, చిన్న హుస్సేన్, అశ్వత్ హుస్సేన్హా, దాదాపీర్,అరీఫ్,హాజిసలాం, ప్రసాద్,రామ మోహన్, సుధాకర్, బబ్లూ, మెహబూబ్, అన్వర్ హుస్సేన్, వెంకటేశ్వర్లు, క్రిష్ణ చైతన్య, రఘువంశీ తదితరులు పాల్గొన్నారు.



## స్వచ్ఛ తిరుపతిలో భాగంగా 102 వార్డు సచివాలయాల వద్ద యుద్ధప్రాతిపదికన పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలి

### నగరపాలక సంస్థ కమిషనర్ ఎం. జయకృష్ణ.

**తిరుపతి బ్యూరో చీఫ్ అక్టోబర్ 9 నంది పత్రిక** స్వచ్ఛ తిరుపతి కార్యక్రమంలో భాగంగా తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని మొత్తం 102 వార్డు సచివాలయ కార్యాలయాలు మరియు వాటి పరిసర ప్రాంతాల్లో శనివారం యుద్ధప్రాతిపదికన పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎం. జయకృష్ణ అధికారులను ఆదేశించారు. నగరంలోని అన్ని వార్డు సచివాలయాలను శుభ్రంగా ఉంచుకోవడం వలన ప్రజలకు పారిశుధ్యం పై చక్కని అవగాహన కల్పించినట్లు అవుతుందని తెలిపారు. అందులో భాగంగా నగరంలోని అన్ని వార్డు సచివాలయాల వద్ద ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని తక్షణమే చేపట్టి, కార్యాలయాల లోపల, బయట, పరిసర ప్రాంతాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సచివాలయ సిబ్బంది, ముఖ్యంగా శానిటేషన్ సెక్రటరీలు ప్రధాన బాధ్యత తీసుకొని పారిశుధ్య కార్మికులతో సమన్వయం చేసుకుంటూ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. సచివాలయాల పరిసరాల్లో చెత్త పేరుకుపోకుండా చూడటం, చెత్తను సక్రమంగా సేకరించి తరలించడం, మురుగు నిల్వలు లేకుండా చూడటం, పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించడం వంటి చర్యలను ప్రాధాన్యతతో చేపట్టాలని కమిషనర్ స్పష్టం చేశారు.తిరుపతి నగరం పవిత్రతను, ప్రతిష్ఠను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని కమిషనర్ పేర్కొన్నారు. నగర పరిశుభ్రత కోసం ప్రతి అధికారి, ఉద్యోగి సమన్వయంతో, అంకితభావంతో, నిజాయితీతో పనిచేయాలని, స్వచ్ఛ తిరుపతి లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పారిశుధ్య కార్యక్రమాలు కేవలం ఒకరోజుకే పరిమితం కాకుండా నిరంతరం కొనసాగాలని, ప్రతి వార్డు సచివాలయం పరిశుభ్రతకు సంబంధిత సిబ్బంది బాధ్యత వహించాలని ఆదేశించారు. పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యానికి తావులేకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టి, నగర ప్రజలకు ఆరోగ్యకరమైన మరియు పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించాలని కమిషనర్ సూచించారు. స్వచ్ఛమైన తిరుపతి ఆరోగ్యకరమైన తిరుపతి లక్ష్యంగా నగరపాలక సంస్థ చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.



## జిల్లా బ్రాహ్మణ సంఘాలఆధ్వర్యంలో సామూహిక తిల తర్పణ కార్యక్రమం

**కడప అక్టోబర్ 9 (నంది పత్రిక రిపోర్టర్)** కడప బ్రాహ్మణ సంఘాల ఆధ్వర్యంలోశనివారం మహాలయ అమావాస్య సందర్భంగా పితృ దేవతలకు సామూహిక తిల తర్పణ కార్యక్రమం చిన్నచౌక్ దగ్గర గల గాయత్రి బ్రాహ్మణ సదన్ నందు ఏర్పాటు చేయ డమైనది. ఈ కార్యక్రమంలో పాల్గొని వారు పంచ, టవలు, చెంబు, గ్లాసు, ఉద్ధరిణి, ప్లేటు (అర్ఘ్య పాత్ర) మిగతా వస్తువులు అక్కడ అందజేస్తారు.తర్పణం అయిన పిదప భోజనవసతి ఏర్పాటుచేయడమైనది.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

# వైద్య ,ఆరోగ్యశాఖ కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలి

**గతంలో 46 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదాలి?**

**ముఖ్యమంత్రి మరియు వైద్య ఆరోగ్యశాఖ శాఖ మంత్రి వెంటనే స్పందించాలి**

**ఏఐసిసి సభ్యులు, కర్నూలు జిల్లా కాంగ్రెస్ ఇన్చార్జి జే లక్ష్మీ నరసింహా యాదవ్**

**కర్నూల్ సిటీ నంది పత్రిక** వైద్య, ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను తక్షణమే రెగ్యులర్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని ఏఐసిసి సభ్యులు, మాజీ డిసిసి అధ్యక్షులు కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జె లక్ష్మీనరసింహా యాదవ్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. శుక్రవారం ఇండియా కూటమి నాయకులతో కలిసి కర్నూలు ధర్నా చౌక్ లో వైద్య, ఆరోగ్యశాఖ సిబ్బంది చేస్తున్న సమ్మె కు కాంగ్రెస్ పార్టీ తరఫున సంపూర్ణ మద్దతు, సంఘీభావం ప్రకటించిన లక్ష్మీ నరసింహా యాదవ్ మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖ కాంట్రాక్టు ఉద్యోగులు గత 46 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వానికి చీమ కుట్టినట్లుగా కూడా లేదని, వారి న్యాయమైన డిమాండ్లను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ వెంటనే పరిష్కరించాలని, వైద్య ఆరోగ్యశాఖ కాంట్రాక్ట్ సిబ్బంది అనేక సంవత్సరాలు ఆంధ్రప్రదేశ్ ప్రజలకు నిరంతరాయంగా అత్యవసరమైన వైద్య సేవలను అందిస్తున్నారని, ప్రభుత్వ వైద్య సేవలో గణనీయమైన భాగాన్ని అంకితం చేస్తున్నారని, కాంటాక్ట్ విధానంలోనే నిరంతరంగా పనిచేస్తున్నారని, దాదాపు 16 సంవత్సరాలుగా పారామెడికల్ పోస్టులకు తగినంతగా రెగ్యులర్ నియామకాలు జరగకపోవడం వల్ల అర్హతలు మరియు అనుభవం కలిగిన సిబ్బంది సుదీర్ఘకాలంగా కాంట్రాక్టు ఉద్యోగులుగానే కొనసాగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే వారి న్యాయమైన డిమాండ్లైన సుదీర్ఘకాలంగా నిరంతర సేవలు అందిస్తున్న అర్హులైన ప్రస్తుత కాంట్రాక్టు ఉద్యోగులను వారి అనుభవం మరియు నిరంతర సేవలను పరిగణలోనికి తీసుకొని రెగ్యులర్ చేయాలని, టిఏ, డిఏ, హెచ్ఆర్ఏ కలిపి 100% గ్రాస్ జీతాన్ని పునరుద్ధరించి అమలు చేయాలని, 2018 సంవత్సరం నుండి అమలులోకి వచ్చిన వేతనం తగ్గింపును సమీక్షించాలని, భవిష్యత్తులో ఏర్పడే ఖాళీలకు రెగ్యులర్ నియామక నోటిఫికేషన్లు విడుదల చేసే ముందు ప్రస్తుతం పని చేస్తున్న అర్హులైన కాంట్రాక్టు ఉద్యోగులను తగిన విధంగా పరిగణలోనికి తీసుకోవాలని, పెండింగ్లో ఉన్న డిమాండ్లపై చర్చించడానికి ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్యశాఖ కాంట్రాక్ట్ జేఏసీ ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి



నిర్దిష్ట కాల పరిమితిలో ప్రభుత్వం చర్చలు జరిపి నిర్ణయం తీసుకోవాలని లక్ష్మీ నరసింహా యాదవ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇండియా కూటమి నాయకులు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లెనిన్ బాబు, కర్నూల్ సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష, మాజీ డిసిసి అధ్యక్షులు కే బాబు రావు, ఓబిసి సెల్ జిల్లా చైర్మన్ డివి సాంబశివుడు, కిసాన్ కాంగ్రెస్ జిల్లా చైర్మన్ ఎ సూర్య ప్రకాశ్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి రజాక్ వలి, ఐ ఎన్ టి యు సి రాష్ట్ర కార్యదర్శి ఎం సుంకన్న, ఐఎన్టీయూసీ సిటీ అధ్యక్షులు రేపల్లె ప్రతాప్, ఎస్సీ సెల్ జిల్లా మాజీ అధ్యక్షులు ఈ లాజరస్, యూత్ కాంగ్రెస్ నాయకులు మహేంద్ర నాయుడు, కాంగ్రెస్ నాయకులు విజయభాస్కర్ వార్డు ఇన్చార్జి షబ్బీర్ మొదలగు వారు పాల్గొన్నారు.

# మహిళా భద్రతపై అవగాహన కల్పించిన శక్తి టీం

**మహిళలు బాలికలు ధైర్యంగా ముందుకు సాగాలి**



**జూపాడుబంగ్లా, అక్టోబర్: 9: (నంది పత్రిక)** మండల పరిధిలోని మండ్లేము గ్రామంలో జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఆత్మకూరు డిఎస్పి రామాంజనేయక్ ఉత్వరూల మేరకు జూపాడుబంగ్లా ఎస్సై మల్లికార్జున ఆధ్వర్యంలో ఆత్మకూరు సబ్ డివిజన్ శక్తి టీం సిబ్బంది మండల పరిధిలోని మండ్లేము గ్రామంలో శ్రీ ఈశ్వర స్వామి టెంపుల్ ఆవరణంలో మహిళలకు మహిళ రక్షణ చట్టాలపై అవగాహన సైబర్ నేరాలు సోషల్ మీడియా వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. ఈ సందర్భంగా ఎస్సై కే. మల్లికార్జున మాట్లాడుతూ మహిళలు బాలికలు ఎక్కడనైనా వేధింపులకు గురైతే భయపడకుండా ధైర్యంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. బాలికలు తమ భద్రతకు సంబంధించిన విషయాలును తల్లిదండ్రు పంచుకోవాలని తెలిపారు. మహిళా భద్రత, గౌరవం కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, సమాజంలో మహిళల పట్ల గౌరవ భావం పొందాలని పేర్కొన్నారు. అపరచిత వ్యక్తులు పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎవరైనా వేధింపుల గురి చేస్తే భయపడకుండా కుటుంబ సభ్యులు, పోలీసుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు . తమకు ఎదురయ్యే సమస్యలపై ధైర్యంగా స్పందించాలని శక్తి టీం సభ్యులు పేర్కొన్నారు. శక్తి యాప్ నెంబర్799348111 ను, సైబర్ క్రైమ్ జరిగినచో టోల్ ఫ్రీ నెంబర్ 1930 ఫోన్ చేయాలి, బాల్య వివాహాలు చిన్న పిల్లలపై నేరాలు జరిగినచో1098 కు ఫిర్యాదు చేయవలెను. ఉమెన్ హెల్పర్ 181, ఎమర్జెన్సీ కాల్112 అన్నారు. ప్రతి ఒక్కరూ మీ మొబైల్స్ లో శక్తి యాప్ ఇన్స్టాల్ చేసుకోవాలి, మీ ఇంట్లో నుండి బైకుపై బయటికి వెళ్లేటప్పుడు హెల్మెంట్ ఎంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శక్తి టీం సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

# టీజీవీ గ్రూప్ తరపున దుర్గామాత మట్టి విగ్రహాల ఏర్పాటుకు సహకారం

**30 మంది ఉత్సవ కమిటీ ప్రతినిధులకు టోకన్లు పంపిణీ చేసిన మంత్రి టీజీ భరత్**

**మిగిలిన 20 మంది కూడా విగ్రహాలు ఏర్పాటు చేస్తే ఆర్థిక సహాయం**

**పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి విగ్రహాల ఏర్పాటుకు ప్రోత్సాహం**



**కర్నూలు సిటీ నంది పత్రిక** కర్నూలు నగరంలో దసరా నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకుని వివిధ వీధుల్లో దుర్గామాత మట్టి విగ్రహాల ఏర్పాటుకు టీజీవీ గ్రూప్ సంస్థల తరపున సహకారం అందిస్తున్నట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా తెలిపారు. నగరంలోని హోటల్ మౌర్య ఇన్ కాంప్లెక్స్‌లో ఉన్న తన కార్యాలయంలో 30 మంది ఉత్సవ కమిటీ ప్రతినిధులకు విగ్రహాల ఏర్పాటుకు సంబంధించిన టోకన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ.. కర్నూలు నగరంలో ప్రతి సంవత్సరం దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా టీజీవీ గ్రూప్ తరపున దుర్గామాత విగ్రహాల ఏర్పాటుకు సహకారం అందిస్తున్నామని తెలిపారు. గతంలో 50 మందికి పైగా ఉత్సవ కమిటీ ప్రతినిధులకు సహాయం అందించేవారమని, అయితే ఈ ఏడాది ప్రత్యేక పరిస్థితుల నేపథ్యంలో విగ్రహాల తయారీదారులు ఆశించిన స్థాయిలో విగ్రహాలను తయారు చేయకపోవడంతో ప్రస్తుతం 30 మందికి సహకారం అందిస్తున్నట్లు వెల్లడించారు. మిగిలిన 20 మంది కూడా తమ ప్రాంతాల్లో విగ్రహాలను ఏర్పాటు చేస్తే వారికి ఆర్థిక సహాయం అందజేస్తామని స్పష్టం చేశారు.పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ టీజీవీ గ్రూప్ తరపున దుర్గామాత మట్టి విగ్రహాల ఏర్పాటును ప్రోత్సహిస్తూ సహకారం అందిస్తున్నామని మంత్రి తెలిపారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ హితమైన మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకుని భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలను నిర్వహించుకోవాలని కోరారు.ఎల్‌నినో ప్రభావంతో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నప్పటికీ, నీటి కొరత మధ్య కర్నూలు నగరంలోని కేఎస్ కెనాల్, హంద్రీనీవా కాలువల్లో వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమాన్ని ప్రత్యేక చొరవతో విజయవంతంగా నిర్వహించామని మంత్రి తెలిపారు. వర్షాలు సమృద్ధిగా కురిసి రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ వరుణయాగం కార్యక్రమాన్ని కూడా నిర్వహించినట్లు పేర్కొన్నారు.

దేవి నవరాత్రుల సందర్భంగా దుర్గామాత విగ్రహాల నిమజ్జనానికి తుంగభద్ర నదిలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్‌కు సూచించినట్లు మంత్రి తెలిపారు. ఉత్సవ కమిటీలు దుర్గామాత మండపాల వద్ద దైవ సంబంధమైన పాటలు మాత్రమే ప్రసారం చేస్తూ ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు. ఎల్‌నినో ప్రభావం తగ్గిపోయి, రాష్ట్రవ్యాప్తంగా సమృద్ధిగా వర్షాలు కురవాలని, రైతులు, ప్రజలు సంతోషంగా ఉండాలని ప్రతి ఒక్కరూ దుర్గామాతను ప్రార్థించాలని మంత్రి టీజీ భరత్ ఆకాంక్షించారు. దసరా నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు.

# సంజామల మండలాన్ని కరువు మండలముగా ప్రకటించాలి

**రైతుల పక్షాన వైయస్సార్సిపి నాయకుల ర్యాలి, నిరసన**



**సంజామల అక్టోబర్ 9నందిపత్రిక** బనగానపల్లె నియెజకవర్గం లోని సంజామల మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని బనగానపల్లె నియోజకవర్గ వైయస్ఆర్ సీపీ నాయకులు శుక్రవారం సంజామల మండల కేంద్రంలో భారీ నిరసన ర్యాలీ చేపట్టారు.మాజీ శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ కోట బురుజు నుండి మండల తహశీల్దార్ కార్యాలయం వరకు కొనసాగింది. ఈ ర్యాలీలో వైసీపీ కార్యకర్తలు రైతులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.వైయస్ఆర్ సీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు మరియు కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకులు చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి మాజీ జడ్పి చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, వైయస్సార్ సిపి రాష్ట్ర కార్యదర్శి గుండం సూర్య ప్రకాష్ రెడ్డి, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజన్లో వర్షాలు లేక రాష్ట్రమంత తీవ్ర సంక్షోభంలో వుందని ఈ నేపథ్యంలో కొన్ని మండలాలను జాతీయ స్థాయి కరువు మండలాలుగా ప్రకటించడం జరిగిందని అయితే ఈ జాబితాలో సంజామల మండలాన్ని కరువు మండలంగా ప్రకటించకపోవడం విడ్డురంగ ఉందన్నారు . ఖరీఫ్ లో అరకొరగా కురిసిన వర్షానికి సాగు చేసిన పంటలు మినుము, కంది, మొక్కజొన్న పంటలు ఎండిపోయి ఈ మండల రైతులు, ప్రజలు తీవ్ర స్థాయిలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కావున సంబంధిత అధికారులు మరియొకసారి చొరవ తీసుకొని సర్వేలు జరిపి సంజామల మండల రైతులు, ప్రజలు పంటలకు నీళ్ళు లేక, అరకొరగా పండిన పంటలు చేతికి రాక, పంట కోసం చేసిన అప్పులు తీర్చలేక కష్టాలు పడుతున్న విషయాన్నీ పై అధికారుల దృష్టికి తీసుకెళ్ళి సంజామల మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని కోరారు. లేని పక్షంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిరసన ర్యాలీలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు.



# కలసపాడు నూతన ఎస్ఐ హనుమంతును కలిసిన ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ సభ్యులు



**కలసపాడు, అక్టోబర్ 9(నంది పత్రిక ):** కలసపాడు పోలీస్ స్టేషన్‌కు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ హనుమంతును ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండలంలో నెలకొన్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా ప్రధాన రహదారులపై ట్రాఫిక్ సమస్యలు, వాహనాల రాకపోకల ఇబ్బందులు, రహదారి భద్రత, ప్రమాదాల నివారణ, ప్రజలకు ఎదురవుతున్న ఇతర సమస్యలపై చర్చించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణపై దృష్టి సారించాలని, శాంతిభద్రతల పరిరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారంలో పోలీస్ శాఖ చొరవ తీసుకోవాలని ఈ సందర్భంగా వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ ఆర్గనైజర్ సెక్రటరీ పీవీ ఐ. రాజు, ఎక్స్ ఆర్మీ జాయింట్ సెక్రటరీ బి. రమణయ్య, పబ్లిసిటీ ఆఫీసర్ బోధపల్లె రామ కోటేశ్వరరావు, సెక్రటరీ ఆవుల సుభాషిణి పాల్గొన్నారు.

# సద్గురు దత్త కృపాలయం సేవలు అభినందనీయం: మంత్రి టీజీ భరత్

**పేదలకు, అవసరంలో ఉన్నవారికి సహాయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత**

**3 వైకుంఠ రథాలు, 4 ఫ్రీజర్ బాక్సులను ప్రారంభించిన మంత్రి టీజీ భరత్**



**కర్నూలు సిటీ నంది పత్రిక** కర్నూలు నగరంలోని జమ్మి చెట్టు వద్ద ఉన్న సద్గురు దత్త కృపాలయంలో మంత్రి టీజీ భరత్ మూడు వైకుంఠ రథాలు, నాలుగు ఫ్రీజర్ బాక్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సద్గురు దత్త కృపాలయం ట్రస్ట్ సమాజానికి అందిస్తున్న సేవలను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. కరోనా సమయంలో సద్గురు దత్త కృపాలయం అందించిన సేవలు ఎంతో గొప్పవని మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే వారికి ప్రతిరోజూ సుమారు వెయ్యి మందికి ఉచితంగా భోజనం అందిస్తూ ట్రస్ట్ గొప్ప మానవత్వాన్ని చాటుకుంటోందని కొనియాడారు. పేదలకు, అవసరంలో ఉన్నవారికి అండగా నిలుస్తూ నిస్వార్థ సేవలు అందించడం అభినందనీయమన్నారు. ప్రతి మనిషి తన జీవితంలో ఎంతో కొంత మంచి పని చేయాలని, ఇతరులకు తన వంతు సహాయం అందించాలని మంత్రి సూచించారు. సమాజంలో ఒకరికొకరు సహకరించుకుంటూ, అవసరంలో ఉన్నవారికి అండగా నిలిచినప్పుడే మానవత్వానికి నిజమైన అర్థం ఉంటుందని తెలిపారు. సమాజ సేవలో స్వచ్ఛంద సంస్థల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. సద్గురు దత్త కృపాలయం ట్రస్ట్ వ్యవస్థాపకులు చంద్రశేఖర్ రెడ్డి స్వామి చేస్తున్న నిస్వార్థ సేవలను మంత్రి ప్రత్యేకంగా ప్రశంసించారు. ట్రస్ట్ ద్వారా చేపడుతున్న సేవా కార్యక్రమాలు మరింత మందికి స్ఫూర్తినిస్తాయని అన్నారు. వైకుంఠ క్షేత్ర అభివృద్ధికి తన తరఫున, రాష్ట్ర ప్రభుత్వ తరఫున అవసరమైన సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నానని మంత్రి టీజీ భరత్ హామీ ఇచ్చారు. సమాజానికి ఇంత గొప్ప సేవలు అందిస్తూ, అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న సద్గురు దత్త కృపాలయం ట్రస్ట్ కమిటీ సభ్యులను మంత్రి టీజీ భరత్ ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులోనూ ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డివిఆర్ కమ్యూనికేషన్స్ అధినేత డి. వెంకటేశ్వర్ రెడ్డి సద్గురు దత్త కృపాలయంకు లక్ష రూపాయలు విరాళంగా అందించారు. ఈ చెక్కును జనరల్ మేనేజర్ ఎస్. కే మహేష్ సద్గురు దత్త కృపాలయం కమిటీ సభ్యులకు మంత్రి చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో సద్గురు దత్త కృపాలయం వ్యవస్థాపకులు చంద్రశేఖర్ రెడ్డి, మాతృశ్రీ కృష్ణకుమారి, అధ్యక్షుడు మల్లారెడ్డి, ఏపిఐఐసి డైరెక్టర్ జగదీష్ గుప్తా, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు ఇల్లూరు లక్ష్మయ్య, సద్గురు దత్త కృపాలయం సెక్రటరీ శ్రీధర్ గుప్తా, అడిషనల్ సెక్రటరీ హరినాథ్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్లు రాకేష్, నిర్మల రెడ్డి, మాజీ కార్పొరేటర్లు శేషు యాదవ్, సుజాత, సిటీ కేబుల్ ఎస్.కె మహేష్, పాల్గొన్నారు.



# కల్లూరు అర్బన్ లో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ

**శిలాఫలకాలను ఆవిష్కరించిన పాణ్యశీ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి**

**కర్నూలు సిటి నంది పత్రిక** కల్లూరు అర్బన్ లో పలు అభివృద్ధి పనులకు టిడిపి నంద్యాల జిల్లా అధ్యక్షురాలు పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి భూమి పూజ చేసి శిలాఫలకాలను ఆవిష్కరించారు. కల్లూరు అర్బన్ పరిధిలోని 41 వ వార్డ్ అన్నా క్యాంటీన్, పరిమళ నగర్ వద్ద రూ 38 లక్షల నిధులతో సీసీ రోడ్ల పనులకు, 29 వ వార్డ్ వివియస్ ఫంక్షన్ హాల్ రోడ్, మహమ్మద్ నగర్ నందు రూ 50.93 లక్షల నిధులతో సీసీ డ్రైనేజీ పనులకు, 19 వ వార్డు నందికొట్కూరు రోడ్ అపోలో ఫార్మసీ, చంద్ర శేఖర్ నగర్ వద్ద 19, 20, 21 వార్డ్ లకు సంబంధించి రూ 1. 12 కోట్ల నిధులతో సీసీ రోడ్ల పనులకు ముఖ్య అతిథులుగా పాల్గొని భూమి పూజ చేసి, శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ విశ్వ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ కే పార్వతమ్మ, ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్కే శ్రీనివాసరావు, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్, కల్లూరు అర్బన్ కన్వీనర్ పెరుగు పురుషోత్తం రెడ్డి, ప్రభాకర్ యాదవ్, బ్రాహ్మణ పల్లె నాగిరెడ్డి, రాఘవేంద్ర, జవ్వాజి గంగాధర్ గౌడ్, కిట్టు యాదవ్, మహేష్ గౌడ్, చాంద్ బాషా, వీరేంద్ర కుమార్, జనసేన షబ్బీర్, రామకృష్ణ, మున్సిపల్ శాఖ అధికారులు కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# దేవి నవరాత్రులకు మాజీ ఎమ్మెల్యే కాటసానిని ఆహ్వానించిన ఆర్యవైశ్యులు



**బనగానపల్లె అక్టోబర్ 9నందిపత్రిక** దసరా మహోత్సవాల సందర్భంగా జరగనున్న దేవి నవరాత్రి ఉత్సవాలకు శుక్రవారం బనగానపల్లె ఆర్యవైశ్యులు సంఘ సభ్యులు మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి స్వగృహానికి చేరుకొని ఆయనకు దసరా మహోత్సవ ఆహ్వాన పత్రికను అందచేసి ఉత్సవాలకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాజీ ఎమ్మెల్యే కు శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమం లో పట్టణ ఆర్యవైశ్య సంఘం శాశ్వత గౌరవ అధ్యక్షుడు పీ.ఎస్.ఎస్ సత్యనారాయణ,పట్టణ అధ్యక్షుడు బింగిమల్ల సుబ్రమణ్యం,ప్రధాన కార్యదర్శి కాసుల జంగం శెట్టి , కోశాధికారి నూకలమధుసుధన్, గాధం శెట్టి వేణుగోపాల్, శ్రీ రామ వెంకట సుబ్రమణ్యం,నూకల వెంకట సుబ్బయ్య ,నూకల విజయుడు,బింగిమల్ల హనుమాన్ కుమార్, జక్కా నాగరాజు, జక్కా సుబ్రమణ్యం, భరతుడు, ప్రకాశ్ బాబు, గుండా రవికుమార్, సుబ్బరామయ్య, టీవీ గోపాల్ పాల్గొన్నారు.



## 47 వార్డులో అభివృద్ధి పనులకు భూమి పూజ చేసి శిలాఫలకం ఆవిష్కరించిన పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కల్లూరు మండలం 47 వార్డు పరిమళ నగర్ లో రూ.38 లక్షల నిధులతో సీ సీ రోడ్ల పనులకు ముఖ్య అతిథులుగా పాల్గొని భూమి పూజ చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించిన పాణ్యం నియోజకవర్గం ఎమ్మెల్యే, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరిత రెడ్డి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ 47 వార్డులో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు మిగతా సమస్యలు కూడా ఒక్కొక్కటిగా పరిష్కరించుకుంటూ పోతామని చెప్పారు ఈ కార్యక్రమంలో ఏపీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్ పర్సన్, నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కమ్మరి పార్వతమ్మ మరియు ఈ కార్యక్రమంలో 49 వ వార్డు ఇన్చార్జి సుతారు రాఘవేంద్ర, 11 వ క్లస్టర్ కో కన్వీనర్ కాసాని మహేష్ గౌడ్, సీనియర్ కార్యకర్త ఇమ్మానియేల్ (గిడ్డయ్య), మున్సిపల్ సిబ్బంది, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పోరుమామిల్లలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం.. మాదక ద్రవ్యాలు, రోడ్డు భద్రత, సైబర్ నేరాలపై సూచనలు



**పోరుమామిల్ల, అక్టోబర్ 9 (నంది పత్రిక):** పోరుమామిల్లలోని సాయిరాం కళాశాల యాజమాన్యం ఆధ్వర్యంలో కరస్పాండెంట్ కేశవరెడ్డి, ప్రిన్సిపాల్ సత్యనారాయణ నేతృత్వంలో విద్యార్థులకు మాదక ద్రవ్యాల నివారణ, రోడ్డు భద్రత, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సేవా సంకల్ప్ అభియాన్ బద్వేల్ నియోజకవర్గ కన్వీనర్, కడప జిల్లా ఓబీసీ కార్యదర్శి మున్నెల్లి చిన్నగురయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్రమణ్యం, బద్వేల్ ఏఎంసీ చైర్‌పర్సన్ నారిశెట్టి సుప్రజ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలను గుర్తించాలని సూచించారు. రహదారి భద్రతా నియమాలను పాటిస్తూ వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత సమాచారాన్ని అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి నారోజు రమణ చారి మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ, క్రమశిక్షణతో విద్యను అభ్యసించి సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల బీజేపీ మండల అధ్యక్షుడు నాగేంద్ర, బద్వేల్ అసెంబ్లీ కో-కన్వీనర్ పల్లంశెట్టి పండారి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, కిసాన్ మోర్చా అధ్యక్షుడు తమ్మిశెట్టి రమణ, ఉపాధ్యక్షుడు చెన్నయ్య, పోకల బ్రహ్మయ్య, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## దసరా ఉత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి.. అధికారులకు బద్వేల్ టీడీపీ ఇన్‌చార్జి మంచూరు సూర్యనారాయణ రెడ్డి సూచన



**బద్వేల్, అక్టోబర్ 9 (నంది పత్రిక):** రానున్న దసరా పండుగను పురస్కరించుకుని బద్వేల్ పట్టణంలోని అమ్మవారి శాలలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని బద్వేల్ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి మంచూరు సూర్యనారాయణ రెడ్డి అధికారులకు, కమిటీ సభ్యులకు సూచించారు. బద్వేల్ ఆర్యవైశ్య వర్తక సంఘం ఆధ్వర్యంలో అమ్మవారి శాలలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని దసరా ఉత్సవాల ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో బద్వేల్ ఆర్డీఓ చంద్రమోహన్, మున్సిపల్ కమిషనర్ కృష్ణ, అర్బన్ సీఐ రామకృష్ణ, విద్యుత్ శాఖ ఏడీ, అగ్నిమాపక శాఖ అధికారులు, ఆర్యవైశ్య వర్తక సంఘం కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంచూరు సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ పండుగ సమయంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పోలీసు భద్రత, విద్యుత్ సరఫరా, అగ్నిమాపక భద్రత, పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి భక్తులు ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో దసరా ఉత్సవాలను జరుపుకునేలా అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. అనంతరం ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షుడు కొండపల్లి చిన్నసుబ్బారావు అమ్మవారి శాలకు విచ్చేసిన అధికారులకు ప్రత్యేక పూజలు నిర్వహించి, శాలువాలతో సత్కరించారు.

## అనంత డిగ్రీ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు...



**ఆళ్లగడ్డ ప్రతినిధి** ఆళ్ళగడ్డ పట్టణంలోని అనంత డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల కరస్పాండెంట్ అనంతరామ సుబ్బా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సరియైన ప్రణాళిక, ఆత్మవిశ్వాసంతో ఎన్నో విజయాలు సాధించవచ్చని సూచించారు. అలాగే సెప్టెంబర్ నెలలో అనంతపురం జిల్లా బ్రాహ్మణపల్లె లో 28(ఏ) బెటాలియన్ వారిచే నిర్వహించిన ఎన్.సి.సి. క్యాంప్ (10 రోజులు) లో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లను అయన అందజేశారు. కళాశాలలో నిర్వహించే వివిధ క్రీడలలో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. చదువుతో పాటు క్రీడలలో ఉన్నత ప్రతిభ కనబరచాలని, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ అనంత విజయ లక్ష్మీ, డిగ్రీ ప్రిన్సిపాల్ కొల్లం నరసింహ జూనియర్ ప్రిన్సిపాల్ శంకరాచారి మరియు అధ్యాపక బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డ ప్రజల దీవెనలే మాకు శ్రీరామరక్ష

### 21 కోట్లతో ఆళ్లగడ్డ మున్సిపాలిటీ లో అభివృద్ధికి స్వీకారం

### అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 9 నంది పత్రిక** ఆళ్లగడ్డ మున్సిపాలిటీ పరిధిలో 20 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శుక్రవారం నాడు ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ శంకుస్థాపన చేసి శ్రీకారం చుట్టారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆళ్లగడ్డ పట్టణానికి సంబంధించి హ మ్ కింద 21 కోట్ల రూపాయలు కేంద్రం నుండి మంజూరు చేసినందుకు ప్రధాని మోదీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లకు ఆళ్లగడ్డ ప్రజలు తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఆళ్లగడ్డ పట్టణానికి కాకుండా ఎన్నో ప్రాంతాలకు కొన్ని వేల కోట్ల మంజూరు చేయడంతో వైసిపి నాయకులకు మతిభ్రమించిందని ఎలా ఇవన్నీ చేయగలుగుతున్నారని రాబోయే రోజుల్లో ఎన్నికల్లో మేము ఎలా వెళ్లి ఓట్లు అడగాలా అనే ఆలోచనలో వారు ఉన్నారని అని ఎద్దేవా చేశారు గతంలో ఎనిమిది కోట్ల రూపాయ లతో ఆళ్లగడ్డ ప్రాంతంలో అభివృద్ధి చేయడం అలాగే ఆళ్లగడ్డ పట్టణం కు సంబంధించి రోడ్లు డ్రైనేజీలు కాలువలు ఇలా ఎన్నో విధాలుగా అభివృద్ధి పనులు చేయడం జరిగిందని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు టిట్కో గృహాల్లో సమస్యలు తెలుసుకోవడానికి నేను వెళ్ళినప్పుడు టీట్కో సమయంలో 8 మంది దాకా చనిపోవడం జరిగిందని తన దృష్టికి తేవడం జరిగిందన్నారు కిట్కో ఎండి నంద్యాలకు వచ్చాడని విషయం తెలుసుకొని ఆయనను కలిసి చింతకుంటలకు వెళ్లే మట్టి రోడ్డుకు మెయిన్ రోడ్డు 70 లక్షల రూపాయలతో శాంక్షన్ చేయించడం జరిగిందని అలాగే గృహ సముదాయంలో 50 లక్షల రూపాయలతో పార్కు నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు బీసీ రిజర్వేషన్లు శుక్రవారం సుప్రీంకోర్టు రిజర్వేషన్ రద్దు చేసిందని వైసీపీ నాయకులు ఆనందపడుతున్నారని బీసీల కోసం పోరాడే విషయంలో మా ప్రభుత్వం ఎప్పుడు ముందు ఉంటుందని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ స్పష్టం చేశారు స్థానిక ఎన్నికల్లో వైసిపి నాయకులు మేమేదో పోటీ చేస్తామని అంటున్నారని మీరు కేవలం పోటీ మాత్రమే చేస్తారని ప్రతి చోట మేమే గెలిచి చూపిస్తామని ఎమ్మెల్యే అఖిలప్రియ వైసిపి నాయకులను హెచ్చరించారు వైసీపీ ప్రభుత్వం హయాంలో మా వాళ్లను నామినేషన్ కూడా వేయకుండా స్టేషన్లో కూర్చోబెట్టి ఎన్నో ఇబ్బందులు గురి చేశారని అవన్నీ గుర్తుపెట్టుకున్నారని ఎవరు మర్చిపోలేదని ఆమె గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో



మున్సిపల్ కమిషనర్ పి కిషోర్ ఇన్చార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ బాలస్వామి టిడిపి నాయకులు మాజీ కౌన్సిలర్ హుస్సేన్ భాష, సోముల శేఖర్ రెడ్డి, నాగాంజనేయులు, బద్రి సుధాకర్ రెడ్డి, నాయుబ్ రసూల్ ,సలాం, బీరువాల భాస్కర్ ,తదితరులు పాల్గొన్నారు

## సిద్ధవటం పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృత వాహనాలు తనిఖీ

### ఎస్ఐ హారిక



**సిద్ధవటం అక్టోబర్ 9 (నంది పత్రిక రిపోర్టర్)** మండల కేంద్రమైన సిద్ధవటం గ్రామ శివారులోని ఫారెస్ట్ తనిఖీ కేంద్రం వద్ద శుక్రవారం రాత్రి మండల ఎస్సై హారిక విస్తృత వాహనాలు తనిఖీ చేపట్టారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ద్విచక్ర వాహన దారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు అతివేగం ప్రమాదకరమని ట్రాఫిక్ రూల్స్ పాటించి వాహనాలు నడపాలన్నారు సరైన వాహన పత్రాలు హెల్మెట్ ధరించని వాహనదారులకు ఒక్కో వాహనానికి185 చొప్పున 7 ద్విచక్ర వాహనాల దారులకు ఫైన్ విధించామన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు పాల్గొన్నారు

## ఈనెల 11న మార్కెట్ యార్డ్ చైర్మన్ మైలేరి సురేఖ ప్రమాణ స్వీకారాన్ని విజయవంతం చేయండి

### ఆళ్లగడ్డ జనసేన పార్టీ సమన్వయకర్త మైలేరి మల్లయ్య



**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 9 నంది పత్రిక** ఆళ్లగడ్డ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త మైలేరి మల్లయ్య కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీ. ఎం పవన్ కళ్యాణ్ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆశీస్సులతో తమ సతీమణి మైలేరి సురేఖ మార్కెట్ యార్డ్ చైర్మన్ గా ఎంపిక అయి ఈ నెల 11న ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు తెలిపారు. తమపై ఎంతో నమ్మకంతో మార్కెట్ యార్డ్ చైర్మన్గా ఎంపిక చేయడం తమ అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. చైర్మన్గా తమకు అప్పగించిన బాధ్యతలను నెరవేర్చి మార్కెట్ యార్డ్ ను జిల్లాలోని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని మార్కెట్ యార్డ్ అభివృద్ధికి కృషి చేస్తామని మైలేరి మల్లయ్య తెలిపారు. ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## శ్రీ విజయదుర్గాదేవి శరన్నవరాత్రి (దసరా ) ఉత్సవాలు



**కడప అక్టోబర్ 9 (నంది పత్రిక రిపోర్టర్)**కడప శ్రీ విజయదుర్గాదేవి దసరా ఉత్సవాలు రేపటి నుండి ప్రారంభం కానున్నాయని ఆలయ వ్యవస్థాపకులు శ్రీ మల్లికార్జున రావు ఆలయ నిర్వాహకులు దుర్గా ప్రసాద్ తెలియచేశారు. ఉత్సవాలలో భాగంగా అమ్మవారికి ప్రతిరోజు విశేషంగాతెల్లవారుజామున పవిత్ర నదీజలాలను నింపిన విశేష కళాశాలతో ప్రత్యేక అభిషేకాలు నిర్వహిస్తామని అనంతరం యగశాలలో శ్రీవిజయదుర్గ చండీహోమలు ,శ్రీచక్ర మండపంలో నవావరణ శ్రీచక్ర అర్చన ప్రత్యేక పూజలు వేదపండితులు రాయపద్ది. సుబ్బరామశర్మ ఆధ్వర్యంలో ప్రారంభం కానున్నాయని వారు తెలియచేసారు. అనంతరం ప్రతి రోజు సాయంత్రం 6.30 నిలకు శ్రీ విజయ దుర్గాదేవి నవదుర్గ రూపా ల్లో దర్శనం ఇవ్వనున్నారు, అలాగే ప్రతి రోజు రాత్రి 8 గలకు శ్రీ విజయదుర్గా మల్లికార్జునులు ఆలయం చుట్టూ ఆలయ ప్రదక్షిణ కార్యక్రమాలునిర్వహిస్తామని, వాటితో పాటుగా శ్రీకరి నృత్య కార్యక్రమాలు, భక్తులకోలాటకార్యక్రమాలు నిర్వహిస్తామని కావున భక్తులు శ్రీవిజయదు ర్గాదేవిని దర్శించుకొని తరించగలరని ఆలయ వ్యవస్థాపకులు మల్లికార్జున రావు ఆలయ నిర్వాహకులు దుర్గా ప్రసాద్ తెలియజేసారు.

## అభివృద్ధిపై చిత్తశుద్ధి కూటమి ప్రభుత్వానికే ఉంది

### పార్కుల ప్రారంభోత్సవంలో మంత్రి టీ.జీ. భరత్

### రూ.80 లక్షలతో రెండు పార్కుల అభివృద్ధి



**కర్నూల్ సిటీ నందిపత్రిక** కర్నూలు నగర అభివృద్ధిపై చిత్తశుద్ధి కూటమి ప్రభుత్వానికే ఉందని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించడంతో పాటు ఆహ్లాదకరమైన వాతావరణం అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీ.జీ. భరత్ ఉద్ఘాటించారు. శుక్రవారం ఎల్ఐసీ కాలనీ పార్కు, వీనస్ కాలనీలోని జెండా పార్కులో రూ.80 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తికావడంతో వాటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నగర ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు నగరంలోని 19 ఉద్యానవనాలను రూ.1.94 కోట్లతో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే పలు పార్కుల్లో అభివృద్ధి పనులు తుది దశకు చేరుకున్నాయని పేర్కొన్నారు. పార్కుల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించి ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించడమే లక్ష్యంగా పనులు చేపడుతున్నట్లు వివరించారు. అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. నగర అభివృద్ధికి, ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎస్ఈ రమణమూర్తి, డిఈఈ క్రిష్ణలత, తదితరులు పాల్గొన్నారు.

## 12న తాగునీటి సరఫరాకు అంతరాయం

### నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు నగరంలోని మునగలపాడు 15 ఎంఎల్‌డీ నీటి శుద్ధి కేంద్రంలో ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ పనుల నేపథ్యంలో ఈ నెల 12వ తేదీ పలు ప్రాంతాల్లో తాత్కాలికంగా నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడునుందని కమిషనర్ చల్లా ఓబులేసు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. నగర ప్రజలు సహకరించి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కల్లూరు పరిధిలో: ఆదిత్య నగర్, జయ సాయి విల్లాస్, రాధా నగర్, రేణుక నగర్, స్కంద హైబిస్కస్, లోటస్, బీసీ కాలనీ, లెప్రసీ కాలనీ, బోసిరెడ్డి కాలనీ, రాఘవేంద్ర నిలయం లైన్, సోమిశెట్టి కాలనీ, విష్ణు టౌన్‌షిప్, వసుంధర హోమ్స్, నాగేంద్ర నగర్, డబ్ల్యూఎస్ కాలనీ ఈఎల్ఎస్ఆర్, నిర్మల్ నగర్, డీ-మార్ట్ వెనుక ప్రాంతం, సుంకులమ్మ ఆలయం లైన్. కోడుమూరు నియోజకవర్గ పరిధిలో: విజయలక్ష్మి నగర్, సంతోష్ నగర్‌లో కొంత భాగం, రహమత్ నగర్, సమతా నగర్, ఉమర్ నగర్, బాబా ఆఫీసర్స్ కాలనీ, మారుతి రెసిడెన్సీ, మ్యాపుల్ హోమ్స్, మామిడాలపాడు, వసంత రెసిడెన్సీ, విజయ నగర్ కాలనీ, మసా మసీదు ప్రాంతం, కృష్ణారెడ్డి నగర్ ఈఎల్ఎస్ఆర్. కర్నూలు నియోజకవర్గ పరిధిలో: వాణిజ్య నగర్, బాబా బృందావన్ నగర్, రాజీవ్ నగర్, శిల్పా లైన్, చంద్ బేకరీ లైన్, విద్యా మందిరం స్కూల్ లైన్, నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ లైన్. సదరు ప్రాంతాల ప్రజలు అవసరమైన మేరకు ముందుగానే నీటిని నిల్వ చేసుకుని, నీటి సరఫరా పునరుద్ధరించే వరకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. నిర్వహణ పనులను సజావుగా పూర్తి చేసేందుకు నగరపాలక సిబ్బందికి సహకరించాలని కమిషనర్ కోరారు.

## జీరో పవర్టీ మిషన్ కింద నిరుపేద కుటుంబాల గుర్తింపు... ఏటీఎం అంబమ్మ



**జూపాడుబంగ్లా అక్టోబర్ 9 (నంది పత్రిక)** జీరో పావర్టీ మిషన్ కింద నిరుపేద కుటుంబాలను గుర్తించి, వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఏపీఎం అంబమ్మ తెలిపారు. ఈ సందర్భంగా ఏపీఎం అంబమ్మ మాట్లాడుతూ కుటుంబాల ఆర్థిక పరిస్థితులు, జీవనోపాధి ఉపాధి అవకాశాలు, కుటుంబ అవసరమైన పరిశీలించి వివరాలను నమోదు చేస్తామన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారము అర్హులైన కుటుంబాలను గుర్తించి పేదరిక నిర్మూలనకు అవసరమైన చర్యలు తీసుకోవడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. నిరుపేద కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందినందుకు అవసరమైన అవకాశాలను గుర్తించి వారికి తగిన సహాకారం అందించే దిశగా కృషి చేయాలని సిబ్బందికి సూచించారు. ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించి నిజమైన అర్హులకు ప్రయోజనం చేకూరేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ శిక్షణలో సీసీలు ధన్సింగ్ నాయక్, కర్రెన్న, బి. నాగేశ్వరరావు, దేవపాల్, నాగేశ్వరరావు, సి సి ఎస్ ఎల్ సి సుమతి, అకౌంటెంట్ రమేష్, వివో ఏలు, గ్రామ సంఘం పాలకవర్గం సభ్యులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో రాజుపాలెం గ్రామంలో ఫుట్ పెట్రోలింగ్

### ఎస్.ఐ ప్రణయ్ కుమార్ రెడ్డి



**కడప అక్టోబర్ 9 (నంది పత్రిక రిపోర్టర్)**జిల్లా ఎస్ పి షెల్కే నచికేత్ విశ్వనాథ్, ఆదేశాల మేరకు, రాజుపాలెం ఎస్.ఐ ప్రణయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో రాజుపాలెం గ్రామంలో ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. ఈ సంద ర్భంగా గ్రామ ప్రజలతో మాట్లాడి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని పోలీసులు అవగాహన కల్పించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు పాల్పడకుండా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా వ్యవహ రించాలని సూచించారు. గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల్లో భద్రతా భావం పెంపొందించడం, ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడటమే లక్ష్యంగా పోలీసులు చర్యలు చేపట్టారు.

## వీఆర్ఏ ల దీక్షకు మాజీ ఎమ్మెల్యే సంఘీభావం వీఆర్ ఏ ల డిమాండ్లను మా అధ్యక్షుడి దృష్టికి



**సంజామల అక్టోబర్ 9నంది పత్రిక** డిమాండ్ల సాధనకోసం సంజామల మండల తహశీల్దార్ కార్యాలయానికి చెందిన వీఆర్ ఏ లు చేపడుతున్న నిరవధిక సమ్మె కు వైసీపీ మాజీ శాసన సభ్యులు కాటసాని రామిరెడ్డి తన సంపూర్ణ మద్దతు, సంఘీభావం ప్రకటించారు. శుక్రవారం సంజామల లో వీఆర్ ఏ ల దీక్షా శిబిరానికి చేరుకున్న ఆయన వారికి సంఘీభావం ప్రకటించి వారి డిమాండ్లను మా అధ్యక్షుడి దృష్టికి తీసుక వెళ్తామని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 24 రోజుల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక నిరహార దీక్షలు చేస్తున్న వీఆర్ఏ ల మొర ఆలకించడానికి కూడా మంత్రికీ సమయం లేదని లేదని రెవెన్యూ వ్యవస్థ కు వీఆర్ ఏ లు పునాది లాంటి వారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న వీఆర్ ఏ ల డిమాండ్లను తమ. అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళతాను వారికీ హామీ ఇచ్చారు

# నియోజకవర్గస్థాయిలో స్వీకరించిన ప్రతి ఫిర్యాదు పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ వహించాలి





### జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ

**భీమవరం బ్యూరో చీఫ్ అక్టోబర్ 9 నంది పత్రిక** ప్రజా సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో అర్జీదారుల సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ, సంబంధిత అధికారులను ఆదేశించారు. నరసాపురం నియోజకవర్గంలో ఒక నెల నాలుగు పర్యటనలు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో 3 విడత ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్.కల్పశ్రీ, స్థానిక శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ కలసి, భూ సమస్యలు, ఆస్తి తగాదాలు, కుటుంబ సమస్యలు, పారిశుధ్యం, మత్స్య శాఖ, మరియు తదితర ఇతర అంశాలపై 69 ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్ కల్ప శ్రీ మాట్లాడుతూ పి జి ఆర్ ఎస్ ,రెవెన్యూ క్లినిక్ లు, ప్రభుత్వ ప్రాధాన్యత అంశాల అమలుపై స్వీకరించిన ఫిర్యాదులపై అధికారులు ప్రత్యేక దృష్టి సాధించాలన్నారు. ముఖ్యంగా రెవెన్యూ శాఖకు సంబంధించిన భూ సమస్యలు,భూ వివాదాలు, భూ రికార్డుల సవరణలు, ఇతర రెవెన్యూ అంశాలపై నిర్వహించే రెవెన్యూ క్లినిక్‌ల ద్వారా ప్రజలకు సత్వర సేవలు అందించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో అర్జీదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిశీలించాలన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యానికి తావివ్వకుండా ప్రతి అర్జీ పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. సమస్య పరిష్కారానికి అవకాశం ఉన్న అర్జీలను నిర్ణీత సమయంలో పరిష్కరించి, తీసుకున్న చర్యలను అర్జీదారులకు స్పష్టంగా తెలియజేయాలని అన్నారు. పరిష్కరించి నట్లు నమోదు చేయడమే కాకుండా సమస్య పరిష్కారమైందా లేదా అనే అంశాన్ని కూడా అధికారులు నిర్ధారించు కోవాలని అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రాధాన్యత కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తూ, ప్రజలకు మెరుగైన సేవలును అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ అధికారులు ఆదేశించారు.స్థానిక శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో 3 విడతలగా పి జి ఆర్ ఎస్ లో అందిన ప్రతి అర్జీ నీ క్షుణ్ణంగా పరిశీలించి సమస్య స్వభావాన్ని అర్థం చేసుకుని సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పరిష్కార చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ పదేపదే తిరగాల్సిన పరిస్థితి రాకుండా అధికారులు బాధ్యతాగా వ్యవహరించి సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు. స్వీకరించిన ఫిర్యాదుల్లో కొన్నిజాతీయ మత్స్య అభివృద్ధి బోర్డు (ఎన్ ఎఫ్ డి బి) వారు ,పశ్చిమగోదావరి జిల్లా కోస్తాకు సంబంధించిన బ్రాక్రిష్ వాటర్ ఏరీయాను ఆక్వా క్లస్టర్ గా గుర్తించేలా చర్యలు తీసుకోవాలని నరసాపురం నియోజకవర్గ తీర ప్రాంతం, ఆక్వా రైతుల సంఘం అధ్యక్షులు కటకం శెట్టి మాణిక్యాలరావు తదితరులు కోరారు. నరసాపురం పట్టణం 3 వ వార్డు ప్రజలు, జానకి హాస్పటల్ వెనుక వీధి కొద్దిపాటి వర్షానికి రోడ్డు మునిగి, నడిచి వెళ్లే వారికి ద్విచక్ర వాహనములు వెళ్ళుటకు చాలా ఇబ్బందికరంగా ఉంది రోడ్డు ఎత్తు పెంచాలని కోరారు.నరసాపురం మండలం నవరసపురం గ్రామంలో ఆర్ఎస్ నెంబర్ 190/1,190/7 లో నా భూమి ఆన్లైన్ యందు వేరే వారి ఆధార్ నెంబరు లో చూపిస్తున్నది,పరిశీలించి నా పేరున ఉన్న ఆధార్ నెంబర్ కి సరిచేయాలని యలమంచిలి మండలం చించినాడ గ్రామం నుండి రుద్రరాజు సీతాకుమారి కోరారు.మొగల్తూరు మండలం సేరేపాలెం గ్రామం నుండి కత్తులు వెంకట నరసమ్మ వృద్ధాప్యంలో ఉన్న తనను మోసము చేసి తన పేరును ఉన్న ఆస్తి కుమారులు పేరున రాయించుకుని బయటకు గెంటివేసారని న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ దాసిరాజు, పి జి ఆర్ ఎస్ నోడల్ అధికారి వై. దోసిరెడ్డి, స్వర్ణ గ్రామం స్వర్ణ వార్డు అధికారి వెంకటలక్ష్మి, డి ఎల్ డి ఓ ఎం శ్యామల,మున్సిపల్ కమిషనర్ ఆర్.వెంకట్రామిరెడ్డి,నరసాపురం మొగల్తూరు తాహసిల్దార్లు నాగార్జున, ఫరూక్, ఎంపీడీవో లు ఎం ఎన్ రెడ్డి, త్రిశూల పాణి,మత్స్య శాఖ కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు, నరసాపురం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి పోత్తూరీ రామరాజు, వివిధ శాఖల జిల్లా , డివిజన్ ,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జనగణన2027 రెండో దశ జనాభా లెక్కింపునకు సన్నద్ధతపై రాష్ట్రస్థాయి సమావేశంకు హాజరైన

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి





**భీమవరం బ్యూరో చీఫ్ అక్టోబర్ 9 నంది పత్రిక** జనగణన2027లో రెండో దశగా నిర్వహించనున్న జనాభా లెక్కింపునకు సంబంధించి సన్నద్ధత, ఏర్పాట్లపై రాష్ట్రస్థాయి సమావేశం శుక్రవారం అమరావతిలోని ఆంధ్రప్రదేశ్ సచివాలయం బ్లాక్5 కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించారు. పశ్చిమగోదావరి జిల్లా నుంచి జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ చదలవాడ నాగరాణి ప్రిన్సిపల్ సెన్సస్ అధికారిగా సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన ఈ సమావేశం జరిగిందని, జనగణన2027 రెండో దశలో చేపట్టనున్న జనాభా లెక్కింపు ప్రక్రియకు సంబంధించి రాష్ట్ర, జిల్లా స్థాయిలో చేపట్టాల్సిన ముందస్తు ఏర్పాట్లు, సన్నద్ధత తదితర అంశాలపై సమావేశంలో సమీక్షించారు. జనగణన2027 రెండో దశ జనాభా లెక్కింపును సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన కార్యాచరణ, అధికారుల భాగస్వామ్యం, సమన్వయం, ముందస్తు ఏర్పాట్లపై సమావేశంలో మార్గదర్శకాలు అందజేశారు.

## ప్రతి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినందుకు కూటమి ప్రభుత్వం ముందుంటుంది ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



**దొర్నిపాడు అక్టోబర్ 9 నంది పత్రిక** దొర్నిపాడు మండలం, క్రిష్టిపాడు గ్రామంలో రూ. 5 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్ కార్యక్రమంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పాల్గొన్నారు. అనంతరం గ్రామాభివృద్ధిలో భాగంగా రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ** గ్రామంలో ప్రతి కుటుంబానికి స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులోకి రావడంతో పాటు, మెరుగైన రోడ్లు ఏర్పడటం ఎంతో సంతోషకరమైన విషయం. ప్రజల అవసరాలను గుర్తించి, ప్రతి గ్రామాన్ని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేసేందుకు మా కూటమి ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తుంది ఎమ్మెల్యే తెలిపారు ఈ కార్యక్రమంలో అధికారులు టిడిపి నాయకులు టిడిపి కార్యకర్తలు, భూమా అభిమానులు తదితరులు పాల్గొన్నారు



## వికసిత్ భారత్2047, స్వర్ణాంధ్ర2047 లక్ష్యాలకు అనుగుణంగా సమ్మిళిత, సుస్థిర ఆర్థిక అభివృద్ధి సాధించే దిశగా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలి.



### అమరావతి ఆర్థిక ప్రాంత ప్రణాళికతో జిల్లాలో ఆర్థిక వృద్ధికి కొత్త అవకాశాలు. జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ

**భీమవరం బ్యూరో చీఫ్ అక్టోబర్ 9 నంది పత్రిక** అమరావతి ఆర్థిక ప్రాంత అభివృద్ధి ప్రణాళికలో భాగంగా పశ్చిమ గోదావరి జిల్లాలో ఆర్థిక వృద్ధి అవకాశాలను గుర్తించి, సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని జాయింట్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ సూచించారు. శుక్రవారం భీమవరం కలెక్టరేట్లోని వశిష్ట సమావేశ మందిరంలో ఆమె ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యశాలలో జిల్లాలోని వివిధ రంగాల అభివృద్ధిపై చర్చించారు.ప్రైస్ వాటర్ హౌస్ సంస్థ ప్రతినిధులు జిల్లాలో క్షేత్రస్థాయిలో పర్యటించి, స్థానికంగా ఉన్న వనరులు, సంప్రదాయ రంగాలు, పారిశ్రామిక అవకాశాలు, వ్యవసాయం, ఆక్వా రంగం, పర్యాటక ప్రాంతాలు, మౌలిక సదుపాయాలను పరిశీలించారు. క్షేత్రస్థాయి పరిశీలనలో గుర్తించిన అంశాల ఆధారంగా జిల్లాలో ఆర్థిక వృద్ధిని పెంపొందించే ప్రణాళిక, కీలక అభివృద్ధి కేంద్రాలు, పెట్టుబడులు, ఉపాధి కల్పన అవకాశాలపై కార్యశాలలో వివరించారు. అనంతరం వివిధ రంగాలకు చెందిన స్టేక్‌హోల్డర్ల నుంచి సలహాలు, సూచనలు, అభిప్రాయాలను స్వీకరించారు. జిల్లాలో ఆర్థిక వృద్ధిని మరింత వేగవంతం చేసేందుకు అవసరమైన చర్యలు, పరిశ్రమల అభివృద్ధి, వ్యవసాయ అనుబంధ రంగాల బలోపేతంపై వారు తమ అభిప్రాయాలను తెలియజేశారు. జిల్లాలో వరి సాగు, బియ్యం మిల్లింగ్, నిల్వ సదుపాయాలు, ఆక్వా సాగు, రొయ్యల ప్రాసెసింగ్, చేనేత, ఆహార శుద్ధి పరిశ్రమల అభివృద్ధికి విస్తృత అవకాశాలు ఉన్నాయని కార్యశాలలో వివరించారు. భీమవరంఆకివీడు ఆక్వా, వరి ప్రాంతం, తణుకు పారిశ్రామిక ప్రాంతం, తుండుర్రు మెగా ఫుడ్ పార్క్, పాలకొల్లు ప్రాసెసింగ్ కేంద్రం, పేరుపాలెం తీర ప్రాంతాలను కీలక అభివృద్ధి కేంద్రాలుగా గుర్తించి, వాటి అభివృద్ధికి అవసరమైన అవకాశాలను పరిశీలించాలని సూచించారు.అలాగే రవాణా, సరుకు రవాణా వ్యవస్థలు, గిడ్డంగులు, పర్యాటక సదుపాయాలు, నైపుణ్య శిక్షణ, గ్రామీణ ఉపాధి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ ప్రణాళిక రూపొందించాలని వివరించారు. వికసిత్ భారత్2047, స్వర్ణాంధ్ర2047 లక్ష్యాలకు అనుగుణంగా సమ్మిళిత, సుస్థిర ఆర్థిక అభివృద్ధి సాధించే దిశగా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. ఈ కార్యశాలలో ప్రైస్ వాటర్ హౌస్ సంస్థ మేనేజర్ బినయ్ సోరెంగ్, కన్సల్టెంట్ స్వస్తిక్ త్యాగి, కన్సల్టెంట్ ఎ. సాయి సిరి ప్రియ, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు. మంగపతి రావు, జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా చేనేత, జౌళి శాఖ అధికారి కె. అప్పారావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జి. సునీత, వివిధ రంగాల ప్రతినిధులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ను కలిసిన వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ సురేఖ





**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 9 నంది పత్రిక** ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ టీడీపీ యువ నాయకులు భూమా జగత్ రెడ్డి టీడీపీ సీనియర్ నాయకులు భార్గవ్ రామ్ ని శుక్రవారం నాడు పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఆళ్లగడ్డ జనసేన పార్టీ సమన్వయకర్త మైలేరి మల్లయ్య , వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ మైలేరి సురేఖ మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆళ్లగడ్డ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమాణ స్వీకార కార్యక్రమం గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు



## గణితానికి నోబెల్ బహుమతి ఎందుకు లేదు? ప్రేమ వ్యవహారమే కారణమా?

ప్రపంచాన్ని మార్చే గొప్ప ఆవిష్కరణలు, పరిశోధనలకు నోబెల్ బహుమతులు ఇస్తారు. భౌతికశాస్త్రం, రసాయనశాస్త్రం, వైద్యం, సాహిత్యం, శాంతి, ఆర్థిక రంగాల్లో ఈ పురస్కారాలను అందిస్తారు. కానీ ఆధునిక శాస్త్ర సాంకేతిక రంగాలకు పునాది అయిన గణితానికి మాత్రం నోబెల్ బహుమతి లేదు. అసలు ఈ సబ్జెక్టును నోబెల్ అవార్డుల జాబితాలో ఎందుకు చేర్చలేదు? దీని వెనుక ఓ ప్రేమ వ్యవహారం ఉందన్న ప్రచారంలో నిజమెంత? స్వీడన్‌కు చెందిన శాస్త్రవేత్త, డైనమైట్ ఆవిష్కర్త ఆల్ఫ్రెడ్ నోబెల్ 1895లో తన వీలునామా ద్వారా నోబెల్ బహుమతులకు పునాది వేశారు. భౌతికశాస్త్రం, రసాయనశాస్త్రం, వైద్యం, సాహిత్యం, శాంతి రంగాల్లో మానవాళికి గొప్ప ప్రయోజనం కలిగించే కృషి చేసినవారికి తన సంపద నుంచి అవార్డులు ఇవ్వాలని నిర్ణయించారు. 1901లో తొలిసారి ఈ పురస్కారాలను అందించారు. అయితే, గణితాన్ని ఎందుకు చేర్చలేదో నోబెల్ స్పష్టమైన కారణాన్ని ఎక్కడా నమోదు చేయలేదు.గణితానికి నోబెల్ బహుమతి లేకపోవడానికి ఓ ప్రేమ వ్యవహారమే కారణమన్న కథ చాలా కాలంగా ప్రచారంలో ఉంది. ఆల్ఫ్రెడ్ నోబెల్ ప్రేమించిన మహిళను ఓ గణిత శాస్త్రవేత్త ఇష్టపడ్డాడని, అందుకే ఆయన గణితాన్ని అవార్డుల జాబితా నుంచి తప్పించారన్నది ఈ కథ సారాంశం. అయితే, దీనికి చారిత్రక ఆధారాలు లేవు. అంతేకాదు, ఆల్ఫ్రెడ్ నోబెల్ అసలు పెళ్లి చేసుకోలేదు. ఆయన జీవితంలో కొన్ని ప్రేమ సంబంధాలు ఉన్నప్పటికీ, ప్రేమలో గణిత శాస్త్రవేత్తతో పోటీ కారణంగా ఆ రంగాన్ని పక్కన పెట్టారనే వాదనకు విశ్వసనీయమైన ఆధారాలు లేవు.గణితాన్ని నోబెల్ ఎందుకు చేర్చలేదనే ప్రశ్నకు కచ్చితమైన సమాధానం ఇప్పటికీ లేదు. ఆయనకు ఆ రంగంపై ఆసక్తి లేదని, గణితం తక్కువ ప్రాధాన్యం ఉన్న సబ్జెక్టు అని భావించారని చెప్పడానికి కూడా ఆధారాలు లేవు. గణితం ద్వారా వచ్చే ప్రయోజనాలు తరచూ భౌతికశాస్త్రం, వైద్యం, ఇంజినీరింగ్ వంటి రంగాల్లో కనిపిస్తాయి. అందువల్ల గణిత పరిశోధనల ప్రభావాన్ని ప్రత్యేకంగా గుర్తించడం కొంత భిన్నంగా ఉండొచ్చు. అయితే, ఇది కూడా నోబెల్ తీసుకున్న నిర్ణయానికి నిర్ధారిత కారణం కాదు.అయితే, గణిత శాస్త్రవేత్తలకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు ఇచ్చే ప్రతిష్ఠాత్మక పురస్కారాలు ఉన్నాయి. 1936లో ప్రారంభమైన ఫీల్డ్స్ మెడల్ నాలుగేళ్లకోసారి అందిస్తారు. అవార్డు ఇచ్చే ఏడాది జనవరి 1 నాటికి 40 ఏళ్లలోపు ఉన్న గణిత శాస్త్రవేత్తలు దీనికి అర్హులు. 2003లో తొలిసారి అందించిన అబెల్ ప్రైజ్ కూడా గణితంలో అత్యంత ప్రతిష్ఠాత్మక పురస్కారాల్లో ఒకటి. దీనికి వయోపరిమితి లేదు. వీటిని గణితానికి నోబెల్ బహుమతులుగా కొందరు అభివర్ణించినా, ఇవి నోబెల్ అవార్డులు కావు. గణితం లేకుండా కృత్రిమ మేధ, వాతావరణ అంచనాలు, వైద్య పరీక్షలు, అంతరిక్ష పరిశోధనలు ముందుకు సాగడం కష్టం. అందుకే గణితానికి నోబెల్ బహుమతి లేకపోవడం ఆ సబ్జెక్టుకు ప్రాధాన్యం లేదని అర్థం కాదు. నోబెల్ తన వీలునామాలో తీసుకున్న నిర్ణయం వెనుక అసలు కారణం మాత్రం చరిత్రలో ఇప్పటికీ స్పష్టంగా తెలియని అంశంగానే మిగిలిపోయింది.



## వైసీపీ నుండి టీడీపీలోకి పది కుటుంబాల చేరిక

### ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సమక్షంలో టీడీపీలో చేరిన నాయకులు, కుటుంబ సభ్యులు



**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 9 నంది పత్రిక** ఆళ్లగడ్డ నియోజకవర్గం రుద్రవరం మండలం తుపల్లె గ్రామంలో వైఎస్సార్‌సీపీకి చెందిన పది కుటుంబాలు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరాయి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పార్టీలో చేరిన వారికి టీడీపీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ప్రజలతో మమేకమవుతూ, స్థానిక నాయకులు మరియు కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ పార్టీ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇమామ్ కాశీం హుస్సేన్ షా సాలు అరబ్బీ కొండా కాసిం భాష శివ మోహన్ తదితరులు పాల్గొన్నారు



# ఓపీ'ఎస్' అంటే ఆర్థిక అత్యాయిక పరిస్థితే!

పెండింగ్ బకాయిలను చెల్లించాలని, వేతన సవరణ సంఘాన్ని ఏర్పాటు చేయాలని తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో ఉపాధ్యాయులు, ఇతర ప్రభుత్వోద్యోగులు, పెన్షనర్లు డిమాండ్ చేస్తున్నారు. ముఖ్యంగా, తెలంగాణలో పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను పునరుద్ధరించాలని కోరుతున్నారు. సమాజంలో మిగిలిన శ్రామికుల్లాగే ప్రభుత్వోద్యోగులకు కూడా హక్కులున్నాయి. కాబట్టి శాంతియుతంగా, పరిపాలనకు ఆటంకం లేకుండా, ప్రజలకు ఇబ్బంది లేకుండా వారు తమ డిమాండ్ల కోసం ఆందోళనలు చేపట్టవచ్చు. కానీ ప్రస్తుత నేపథ్యం అసాధారణమైనది. నేను వాస్తవాల ఆధారంగా చెబుతున్నాను. పరిస్థితులతో విస్పష్టంగా అర్థిస్తున్నాను. తెలంగాణ, ఏపీ ప్రభుత్వాలు, ప్రభుత్వోద్యోగులు, ప్రజలు వీటిని నిశితంగా పరిశీలించి విజ్ఞతతో నిర్ణయాలు తీసుకోవాలని కోరుతున్నాను. పరిపాలన ఉన్నది ప్రభుత్వంలోని అధికారులు, ఉద్యోగులు, నేతల కోసం కాదు. పన్నులు కట్టే సామాన్య ప్రజల కోసం. రెక్కాడితేగానీ డొక్కాడని నిరుపేదలు తినే లేదా ఉపయోగించే ప్రతి వస్తువు మీదా కట్టే పన్నులు సైతం ఖజానాకు వెళ్తున్నాయి. ఈ డబ్బుతో పాటు ఆ ప్రజల పిల్లల భవిష్యత్తును తాకట్టుపెట్టి నేటి అవసరాల కోసం ప్రభుత్వాలు అప్పులు చేస్తున్నాయి. రేపటి రోజున వారి పిల్లలే ఈ అప్పులను పన్నుల రూపంలో చెల్లించాల్సి ఉంటుంది. రెండోది ప్రభుత్వోద్యోగుల జీతభత్యాలు కోటంలో తప్పులేదు. మరి అంతే గట్టిగా ప్రజలకు సేవలు అందించాలిగా? ఈ దేశంలో ఏ రంగంలో చూసినా కొరతే. హైదరాబాద్ తీసుకుంటే... మంచినీటి సరఫరా, మురుగునీటి పారుదల, వర్షం వస్తే వరదనీరు ముంచెత్తకుండా ఏర్పాట్లు, ట్రాఫిక్, చట్టబద్ధపాలన దగ్గర్నుంచి స్కూళ్లలో మన పిల్లలకు అందించే విద్య వరకు ఖర్చు కనిపిస్తోంది గానీ, ఫలితాలనివ్వటం లేదు. ఆ ఫలితాలను ఇవ్వాల్సింది ప్రభుత్వం, ప్రభుత్వోద్యోగులే కదా!ఇదేదో ముఖ్యమంత్రి, ఉద్యోగుల మధ్య సమస్య అనుకుంటున్నారు గానీ.. సమాజం సమస్య అని గుర్తించటం లేదు. అందుకే పాఠశాల విద్య ఇంత దిగజారినా, విద్యాప్రమాణాలు అధ్వాన్నంగా ఉన్నా సరైన చర్య చేయటం లేదు. సామాన్య ప్రజలు, పన్నులు కట్టే మిగిలినవారు ఏం పాపం చేశారు? వాళ్ల పిల్లలకు ఎందుకు చదువు అందటం లేదు? ప్రభుత్వంలో ఉన్నవారు, సంపన్నులు తమ పిల్లలను ఇంట్లో ట్యూషన్లు పెట్టిస్తున్నారు. కొందరు తల్లిదండ్రులు చదువుకున్నారు కాబట్టి స్వయంగా బోధిస్తున్నారు. కానీ కోట్లమంది తండాలు పడితే సరిపోతుందా? సామాన్య ప్రజల పిల్లలకు విద్య అక్కర్లేదా? మరి ఆ బాధ్యతను ప్రభుత్వం ఎందుకు నెరవేర్చటం లేదు? ప్రజలు గొంతెత్తటం లేదు కాబట్టా? ఎన్నికల్లో డబ్బులిస్తేనో, తాయిలాలిస్తేనో సరిపోతుంది కాబట్టా? కులం, మతం రెచ్చగొడితే సరిపోతుంది కాబట్టా?.. ప్రజల హక్కుల్ని కాపాడే బాధ్యతను పట్టించుకోకుండా, ఉద్యోగులు తమ హక్కుల్ని మాత్రం కాపాడాలి అంటే ప్రజాస్వామ్యం ఎంతోకాలం నిలవదు. జేపీకి ప్రభుత్వోద్యోగులంటే కోపం అని చాలామంది అనుకుంటారు. నేను ప్రభుత్వంలో పనిచేశాను. నిజాన్ని నిజాయితీగా, నిష్పాక్షికంగా చెప్పటం అంటే అది ఒకరికి వ్యతిరేకం కాదు. ఈ దేశం పట్ల ప్రేమ. రాబోయే తరం భవిష్యత్తు పట్ల బోలెడంత ఆసక్తి, ఆందోళన. రిటైరైన ప్రభుత్వోద్యోగులకు పదవీ విరమణ బెనిఫిట్స్ వేలాది కోట్లు ప్రభుత్వం ఇవ్వలేకపోవడాన్ని ఇప్పటికే మనం చూస్తున్నాం. అలవిమాలిన కోర్కెలు మనం కోరితే ఇక పరిస్థితి ఏమిటి? రేప్పొద్దున ఏం జరిగినా, దేశం అల్లకల్లోలమైనా 'మా జీతభత్యాలు, పెన్షన్లకు ఏం ఢోకా ఉండదని ప్రభుత్వోద్యోగులు అనుకుంటుండవచ్చు. అలాంటిదేమీ ఉండదు. ఇప్పటికే చెల్లించలేకపోతున్నారు. పరిస్థితి మరీ చేయి దాటిపోతే, ఆర్థిక వ్యవస్థ నడుము విరిగిపోతే, కూలబడిపోతే ఎవరికీ ఏ జీతాలూ రావు. మీకు తెలుసో లేదో రాజ్యాంగంలోనే ఆ ఏర్పాటు ఉంది. ఆర్థిక అత్యవసర పరిస్థితిని (ఫైనాన్షియల్ ఎమర్జెన్సీ) ప్రకటించేదాకా వస్తే, ఎవరూ ఏమీ చేయలేరు. ఆ పరిస్థితి తీసుకురావద్దు.మరో అంశం దేశం మొత్తంలో ప్రభుత్వోద్యోగులకు అత్యధిక జీతభత్యాలున్నది తెలంగాణ రాష్ట్రంలో. మామూలుగా కేంద్ర ప్రభుత్వోద్యోగులకు ఎక్కువ జీతాలుంటాయి. జాతీయస్థాయిలో విధులు పరిమితం, తక్కువ సంఖ్యలో ఉద్యోగులుంటారు కాబట్టి. పనులు జరిగేది రాష్ట్రాల్లో కాబట్టి, నూటికి 90 మంది రాష్ట్ర ప్రభుత్వ కొలువుల్లో ఉంటారు. కానీ కేంద్ర ప్రభుత్వంలో కంటే తెలంగాణలో ఉద్యోగుల జీతభత్యాలు 2530శాతం ఎక్కువ. తెలంగాణ నమూనాను అనుకరించింది కాబట్టి.. ఆ తర్వాత ఏపీలో. 2014లో రాష్ట్ర విభజన జరిగినప్పుడు దేశంలోనే అత్యంత మిగులు ఉన్న రాష్ట్రం తెలంగాణ. ఈ విషయాన్ని పద్నాలుగవ ఆర్థిక సంఘం వివరాలతో సహా ప్రకటించింది. ఇవాళ తెలంగాణలో హైదరాబాద్‌లాంటి తరగని గని ఉన్నా కూడా, ఇంతమంది ఇంత కష్టపడుతున్నా, పన్నులు కడుతున్నా కూడా నెలనెలా ఖర్చుల కోసం వెతుక్కోవాల్సి వస్తోంది. కాబట్టి మనం ఉద్యోగుల అవసరాలను పెరుగుతున్న ధరలకు అనుగుణంగా తీర్చాలి. కానీ గొంతెమ్మ కోర్కెలు కోరితే.. రేప్పొద్దున డబ్బులు కట్టాల్సింది ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాదు, ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ కాదు, వారి పిల్లలు కాదు... ఈ రాష్ట్రంలోని బిడ్డలు, వచ్చేతరం యువతే. దేశం మొత్తంలో పనిచేసే వారిలో కేవలం 3శాతం ఉన్న ప్రభుత్వోద్యోగులకు మాత్రమే వర్తించే పాత పెన్షన్ విధానం ఎంత ప్రమాదకరమో అవగాహన పెంచేందుకు గతంలోనే లోక్‌సత్తా ప్రయత్నం చేసింది. ఓపీఎస్ గురించి కొన్ని విషయాలు స్పష్టంగా అర్థం కావాలి. ప్రపంచంలో ఎన్నదగిన అన్ని దేశాల్లో.. అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ ఎక్కడైనా ప్రభుత్వం ఎక్కువ, ప్రైవేటు తక్కువ అనుకోవటం ఉండదు. ఉద్యోగం చేసేటప్పుడే అందరూ జీతం నుంచి కొంత డబ్బు వెనకేస్తారు. ప్రభుత్వం లేదా ప్రైవేటు యాజమాన్యం అంతే మొత్తం డబ్బు జమ చేస్తుంది. ఉదాహరణకు, అమెరికాలో ఉద్యోగి నెల జీతం నుంచి 6.2శాతం వెనకేస్తాడు. అంతే డబ్బును యాజమాన్యం లేదా ప్రభుత్వం ఆ ఖాతాలో వేస్తుంది. ప్రైవేటులో అయితే ఆ సంస్థ యజమాని తమ వాటాగా అందులో జమ చేస్తారు. ఈ డబ్బు మొత్తాన్నీ వేరే ఖాతాలో పెడతారు. ఇలా ఉద్యోగి సర్వీసులో ఉన్నంతకాలం ఏ నెలకానెల జమ చేస్తుంటారు. ఆ డబ్బు నుంచే వారికి పెన్షన్ చెల్లిస్తారు. దీనివల్ల వచ్చే తరం మీద ఒత్తిడి ఉండదు.ఏపీలో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రభుత్వోద్యోగుల జీతభత్యాలు, పెన్షన్లపై సమగ్ర అధ్యయనం చేశారు. అప్పట్లో, అంటే 34 ఏళ్ల క్రితం ఆంధ్రప్రదేశ్ తలసరి ఆదాయం రూ.1 లక్ష 42 వేలు. కానీ ప్రభుత్వోద్యోగుల సగటు ఓపీఎస్ పెన్షన్ ఏడాదికి రూ.5 లక్షల 34 వేలు. ఇప్పుడు తలసరి ఆదాయం పెరిగినా, ఆ నిష్పత్తిలో తేడా ఉండదు. ఇందులోని అసమతుల్యతను, అన్యాయాన్ని అర్థం చేసుకోవటానికి పెద్ద తెలివితేటలు అక్కర్లేదు. తలసరి ఆదాయానికి నాలుగు రెట్లు సగటు పెన్షన్. అదీ పనిచేసేవారిలో 3శాతం మాత్రమే ఉన్న ప్రభుత్వోద్యోగులకు మాత్రమే. అమెరికా ప్రభుత్వం పెట్టే ఖర్చులో 1415శాతం పెన్షన్లకు పోతుంది. కానీ ప్రభుత్వ, ప్రైవేటు, తయారీ, సాఫ్ట్‌వేర్ తేడా లేకుండా సమాజంలో పనిచేసే దాదాపు 94శాతం మందికి అందుతుంది. మన దేశంలో 3శాతం ఉన్న ప్రభుత్వోద్యోగులకోసం, అది కూడా ఖజానాలో డబ్బు పెట్టకుండా, ఏటా ప్రభుత్వ ఖర్చులో 18శాతం నేరుగా పెన్షన్ కోసం వ్యయం చేస్తున్నాం.





ఒక రాష్ట్రం అప్పుల భారం సొంత ఆదాయంలో 20శాతం దాటకూడదు. కానీ ఆంధ్రప్రదేశ్‌లో 50శాతం దాటిపోయింది. ఓపీఎస్ కొనసాగిస్తే ఇది క్రమంగా 200శాతానికి వెళ్తుంది. భవిష్యత్తును కాపాడే ఉద్దేశంతోనే వాజపేయి ప్రభుత్వం చివరి దశలో అందరినీ ఒప్పించి 2004 నుంచి కొత్త పెన్షన్ విధానం ఎన్‌పీఎస్ తీసుకొచ్చింది. తెలంగాణలో ఓపీఎస్ గణాంకాలపై సమగ్ర అధ్యయనం జరగలేదు. తెలంగాణ ప్రభుత్వానికి బహిరంగంగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను. పాత పెన్షన్ పద్ధతిని మళ్లీ తెచ్చినట్లయితే ఏం జరుగుతుందో గతంలో ఏపీ చేసినట్లుగా నిపుణుల కమిటీ లేదా ప్రామాణిక సంస్థలతో అధ్యయనం చేయించండి. ఆ శ్వేతపత్రాన్ని బయటపెట్టండి. నేను చెప్పినవన్నీ వాస్తవాలు. ఒక్కటైనా అబద్ధమేమో పరిశీలించండి. ప్రభుత్వోద్యోగులకు కొన్ని న్యాయమైన ప్రశ్నలున్నాయి. ఉదాహరణకు, ఎన్‌పీఎస్/సీపీఎస్‌లో మేం పెట్టిన డబ్బు తదనంతరం ఏమవుతుంది? అని. ఆ డబ్బు ఎక్కడికీ పోదు, ఉద్యోగి చనిపోతే కుటుంబ సభ్యులకు వెళుంది. ఆర్థిక వ్యవస్థ దెబ్బతిని ఫండ్‌లో, స్టాక్ మార్కెట్‌లో డబ్బు తిరిగి రాకపోతే?... ఈ భయాలకు సమాధానంగానే ప్రభుత్వం ఇంకో పద్ధతిని తీసుకొచ్చింది. అది యూనిఫైడ్ పెన్షన్ పథకం (యూపీఎస్). దీనివల్ల ఏ పరిస్థితుల్లోనూ ఉద్యోగికి చివరి సంవత్సరంలో సగటు జీతంలో 50శాతానికి తగ్గకుండా పెన్షన్ లభించేలా ప్రభుత్వం హామీ ఉంటుంది. తెలంగాణలోనూ ఆ పనిచేయండి. యూపీఎస్ అమలు చేయండి.

# గాజా గుర్తుందా?



ఇరాన్‌తో అమెరికా చేస్తున్న యుద్ధం, ఏర్పడిన సంక్షోభాలతో ప్రపంచం గాజా బాధను పూర్తిగా గాలికి వదిలేసింది. గాజాను ఉద్ధరిస్తామంటూ పలు దేశాలు చేసిన వాగ్దానాలు మాటలకే పరిమితమైనాయి. మూడేళ్ళక్రితం అక్టోబర్ 7న హమాస్ జరిపిన నరమేధంలో 1,200 మంది ఇజ్రాయెల్ పౌరులు ప్రాణాలు కోల్పోయారు. ఓ 250 మందిని బందీలుగా తీసుకుపోయారు. దీనికి ప్రతీకారంగా, గాజాలో ఇజ్రాయెల్ రెండేళ్ళపాటు అతిభయానకమైన యుద్ధాన్ని కొనసాగించింది. ఐక్యరాజ్యసమితి విచారణ కమిషన్ సహా చాలా సంస్థలు దీనిని నరమేధం అన్నాయి. 75వేలకు పైగా పాలస్తీనియన్లు మరణించారు, నేలమట్టమైన ఆ గాజా శిథిలాల కింద ఇంకా అనేకవేలమంది పూడుకుపోయారు. నేటికి ఏడాది క్రితం అమెరికా ఒత్తిడిమేరకు కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం తరువాత కూడా ఓ పద్నాలుగు వందలమంది గాజా ప్రజలు ఇజ్రాయెల్ హింసతో కన్నుమూశారు. ఐడీఎఫ్ ఆధ్వర్యంలో భారీ ఊచకోతలు ఆపి, చిన్నాచితకాదాడుతో ఇజ్రాయెల్ తన దమనకాండను కొనసాగిస్తూనే ఉంది. ఆహారం, మందులు ఇత్యాది సరఫరాలమీద ఇజ్రాయెల్ ఆంక్షలతో మిగిలిన గాజావాసులు ప్రత్యక్షనరకం అనుభవిస్తున్నారు. గాజా పునర్నిర్మాణం ఊసే ప్రపంచం మరిచిపోయింది. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తెచ్చిన 20 –అంశాల శాంతి ప్రణాళిక తొలిదశలో భాగంగా 2,000 మంది పాలస్తీనా ఖైదీల విడుదలకు బదులుగా, హమాస్ దగ్గర ప్రాణాలతో మిగిలివున్న ఇజ్రాయెలీ బందీలు ఇళ్లకు చేరుకున్నారు, ఇళ్ళు కోల్పోయిన లక్షలాదిమంది గాజావాసులు ఉత్తరదిక్కుకు తరలివెళ్లారు. అమెరికా అధ్యక్షతన అనేక దేశాలతో కూడిన శాంతి మండలితో పాటు, ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి కూడా ఈ ప్రణాళికను ఆమోదించిన విషయం తెలిసిందే. అయితే, మిగతా ప్రపంచం నుంచి ఒత్తిడిలేకపోవడంతో, ట్రంప్ ప్రణాళిక రెండోదశ నత్తనడకన సాగుతోంది. గాజాలో భద్రతను పర్యవేక్షించాల్సిన దళాలు కానీ, దానిని పాలించాల్సిన సాంకేతిక నిపుణుల కమిటీ కానీ ఇంకా పూర్తిస్థాయిలో రంగంలోకి దిగలేదు. ఆయుధాలు వదిలేయడానికి హమాస్ సిద్ధంగా లేదు కనుక, అది పూర్తిగా అస్త్రసన్యాసం చేస్తే తప్ప పునర్నిర్మాణానికి ఇజ్రాయెల్ ఒప్పుకోవడం లేదు. దీంతో ఆ పనులు ఆరంభించే ప్రయత్నం కూడా బలంగా సాగడం లేదు. ఈ నెలాఖరులో ఎన్నికలు జరగబోతున్నందున నెతన్యాహూ శాంతి ప్రక్రియకు మోకాలడ్డుతూనే ఉన్నారు. గాజాతో ఎంత నిర్దయగా వ్యవహరిస్తే ఓటర్లు తమను అంతగా ఆదరిస్తారని నెతన్యాహూ నేతృత్వంలోని మితవాద కూటమి నమ్మకం. ఉక్రెయిన్, ఇరాన్, లెబనాన్ యుద్ధాలు, అవి తెచ్చిన ఆహార, ఇంధన సంక్షోభాలు ముఖ్యమైపోయి, గాజాలో ఇజ్రాయెల్ సాగిస్తున్న హింస, వెస్ట్‌బ్యాంకులో అది ఉధృతంగా సాగిస్తున్న దురాక్రమణలు ప్రపంచానికి పట్టడం లేదు. పాలస్తీనియన్లపై యూదుసెటిలర్ల దాడులు కూడా రికార్డుస్థాయిని దాటిపోయాయి. అక్టోబర్ 27న జరగబోయే పార్లమెంటరీ ఎన్నికల్లో తిమ్మినిబమ్మిని చేసైనా నెగ్గుకురావడానికి నెతన్యాహూ ప్రయత్నిస్తున్నారు. ఆయనకు విజయావకాశాలు తక్కువని అనేక సర్వేలు నిర్ధారించిన తరుణంలోనే, ఫ్లైదుబాయ్ ఘటన జరిగింది. ప్రజలను నిత్యం భద్రతాభయంలో ముంచెత్తుతూ వారి ఏకైక రక్షకుడుగా తానే కనిపించాలన్న నెతన్యాహూ విధానానికి ఇది మరింత ఉపకరిస్తుంది. మహామతోన్మాది అన్న భయంతో ఒమాన్ నిషేధించిన వ్యక్తి, ఇజ్రాయెల్‌కు పోతున్న ఈ విమానంలోకి కో పైలట్‌గా ఎలా వచ్చికూర్చోగలిగాడన్న అనుమానం మిగతా ప్రపంచానికి అలాగే ఉండిపోయింది. ఈ ఘటన వెనుక ఏదో రాజకీయకుట్ర ఉన్నదన్న భావనతో కొన్ని మీడియా కథనాలు కూడా వెలువడ్డాయి. నిజానిజాలు అటుంచితే, ప్రజలను కాపాడలేని అసమర్థతను సైతం తనకు అనుకూలంగా మార్చుకోగల సమర్థుడు నెతన్యాహూ. హమాస్‌దాడిని వాడుకున్నట్టే, ఫ్లైదుబాయ్ ఘటనను కూడా ఆయన తన ఓటుబ్యాంకును సుస్థిరం చేసుకోవడానికి అనుగుణంగా మలుచుకుంటున్నారు. ఇజ్రాయెల్‌లో ప్రభుత్వం మారితేనే, గాజా పరిస్థితిలో కాస్తంత మార్పు మొదలుకావచ్చు.

# స్టాక్ మార్కెట్‌లో భారీ ర్యాలీ.. 879 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్!

### రెండు రోజుల వరుస నష్టాలకు బ్రేక్

### మళ్లీ 22,500 స్థాయిని దాటిన నిఫ్టీ

### ఐటీ షేర్లలో పెరిగిన కొనుగోళ్లు

### కలిసొచ్చిన ముడి చమురు ధరల తగ్గుదల

### కనిష్ఠాల వద్ద కొనుగోళ్లకు ఆసక్తి చూపిన మదుపర్లు

దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం భారీ లాభాలతో ముగిశాయి. దీంతో రెండు రోజుల వరుస నష్టాలకు బ్రేక్ పడింది. ఐటీ షేర్లలో కొనుగోళ్లు పెరగడం, అన్ని రంగాల్లోనూ మదుపరులు ఆసక్తి చూపించడం, అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు తగ్గడం మార్కెట్లకు కలిసొచ్చాయి. దీంతో సెన్సెక్స్ 879 పాయింట్లు పెరగ్గా, నిఫ్టీ మళ్లీ 22,500 స్థాయిని దాటింది. బీఎస్ఈ సెన్సెక్స్ 879.09 పాయింట్లు లాభపడి 72,472.33 వద్ద ముగిసింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 288.65 పాయింట్లు పెరిగి 22,520.45 వద్ద స్థిరపడింది. ఇటీవల మార్కెట్లు భారీగా పడిపోవడంతో తక్కువ ధరలకు లభిస్తున్న షేర్లను కొనుగోలు చేసేందుకు మదుపరులు ఆసక్తి చూపించారు.నిఫ్టీలో అపోలో హాస్పిటల్స్ ఎంటర్‌ప్రైజ్, ఐటీసీ, ఐషర్ మోటార్స్ షేర్లు ఎక్కువగా లాభపడ్డాయి. ఐటీ షేర్లలో కొనుగోళ్లు పెరగడంతో నిఫ్టీ ఐటీ సూచీ ఇతర రంగాల కంటే మెరుగైన పనితీరు కనబరిచింది. మరోవైపు, నిఫ్టీ ఆయిల్ అండ్ గ్యాస్ సూచీ మాత్రం వెనుకబడింది.విస్తృత మార్కెట్లలోనూ కొనుగోళ్ల జోరు కనిపించింది. నిఫ్టీ మిడ్‌క్యాప్ సూచీ 1.56 శాతం పెరగ్గా, స్మాల్‌క్యాప్ సూచీ 0.54 శాతం లాభపడింది. అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గడం వల్ల ద్రవ్యోల్బణం, కంపెనీల నిర్వహణ వ్యయాలపై ఒత్తిడి తగ్గుతుందనే ఆశలు మదుపరుల్లో పెరిగాయి.ఇప్పుడు మదుపరుల దృష్టి సోమవారం విడుదలయ్యే దేశీయ వినియోగదారుల ధరల సూచీ (సీపీఐ) గణాంకాలపై ఉంది. ద్రవ్యోల్బణం వివరాలు వడ్డీ రేట్లపై రిజర్వ్ బ్యాంక్ నిర్ణయాలకు సంకేతాలు ఇవ్వనున్నాయి. రెండో త్రైమాసిక ఆర్థిక ఫలితాలు కూడా మార్కెట్ల తదుపరి దిశను నిర్ణయించడంలో కీలకం కానున్నాయి. ముఖ్యంగా ఐటీ కంపెనీల ఫలితాలు, కృత్రిమ మేధ (ఏఐ) ద్వారా ఆదాయం పెరుగుతుందన్న అంచనాలు ఈ రంగంపై ఆసక్తిని పెంచుతున్నాయి. మరోవైపు, రూపాయి కూడా సానుకూలంగా కదిలింది. అంతర్జాతీయ పరిణామాలు, పెట్టుబడుల ప్రవాహంపై ఆశల మధ్య డాలర్‌తో పోలిస్తే రూపాయి సుమారు 20 పైసలు బలపడి 96.73 స్థాయికి చేరింది.



# సీజేపీ నిరసన.. ఢిల్లీలో 57 మెట్రో స్టేషన్ల మూసివేత: సుప్రీంకోర్టు ఏమన్నదంటే?

### సీజేపీ నిరసనల నేపథ్యంలో ఢిల్లీలో కఠిన ఆంక్షలు

### మెట్రో, రైళ్లను నిలిపివేయడంపై సుప్రీంకోర్టు ఆగ్రహం

### ఈగను చంపడానికి సుత్తి వాడలేరంటూ కేంద్రానికి చురక

### ప్రయాణికుల ఇబ్బందులను పరిగణనలోకి తీసుకోవాలని సూచన

ఢిల్లీలో కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) తలపెట్టిన నిరసనల నేపథ్యంలో మెట్రో, రైలు సర్వీసులపై విధించిన కఠిన ఆంక్షల పట్ల సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. "ఈగను చంపడానికి సుత్తిని ఉపయోగించలేరు కదా" అంటూ ధర్మాసనం ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించింది. నిరసనల సాకుతో ప్రజా రవాణాను పూర్తిగా స్తంభింపజేయడం సరైన చర్య కాదని స్పష్టం చేస్తూ, ఈ ఆంక్షలను తక్షణమే పునఃసమీక్షించాలని ఆదేశించింది. సీపీఎం ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబీ దాఖలు చేసిన పిటిషన్‌పై శుక్రవారం సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపిస్తూ, "అన్ని రైళ్లను రద్దు చేశారు, మెట్రో స్టేషన్లను మూసివేశారు. ఇది శాంతియుత నిరసన అయినప్పటికీ, ప్రజలు ఎక్కడికీ వెళ్లలేని పరిస్థితిని కల్పించారు. అసలు దేశంలో ఏం జరుగుతోంది?" అని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ వాదనలతో ఏకీభవించిన న్యాయస్థానం, ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఆందోళన వ్యక్తం చేసింది. "యువకులు, వృద్ధులు నిత్యం ప్రయాణిస్తుంటారు. గుర్గావ్, నోయిడా వంటి ప్రాంతాల నుంచి వేలాది మంది జీవనోపాధి కోసం ఢిల్లీకి వస్తుంటారు. అందరికీ సొంత వాహనాలు ఉండవు కాబట్టి, వారి ప్రయోజనాల గురించి ఆలోచించాలి" అని సీజేఐ సూర్యకాంత్ వ్యాఖ్యానించారు. నియంత్రణకు, పూర్తిగా నిలిపివేయడానికి మధ్య వ్యత్యాసం ఉంటుందని కోర్టు గుర్తుచేసింది.భద్రతా చర్యలు తీసుకునే హక్కు అధికారులకు ఉన్నప్పటికీ, దాని కోసం ప్రజలకు రవాణా సౌకర్యం లేకుండా చేయడం తగదని స్పష్టం చేసింది. కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదిస్తూ, గత జులైలో జరిగిన సీజేపీ నిరసనల సందర్భంగా చోటుచేసుకున్న హింసాత్మక ఘటనలను ప్రస్తావించారు. అయితే, ప్రభుత్వంతో చర్చించి తగిన రీతిలో చర్యలు తీసుకుంటామని ఆయన కోర్టుకు హామీ ఇచ్చారు.శనివారం జరగనున్న నిరసనల దృష్ట్యా ఢిల్లీలోని 57 మెట్రో స్టేషన్లను మూసివేయడంతో పాటు పలు రైళ్లను రద్దు చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. అయితే, సుప్రీంకోర్టు జోక్యంతో మెట్రో రైళ్ల ఫ్రీక్వెన్సీని తగ్గించవచ్చని, కానీ సేవలను పూర్తిగా నిలిపివేయవద్దని ఆదేశించింది. రహదారుల మూసివేత నిర్ణయాన్ని కూడా పునఃసమీక్షించాలని సూచించింది.

**నేటి రాత్రి నుంచి మెట్రో స్టేషన్ల మూసివేత**

కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) తలపెట్టిన నిరసన కార్యక్రమం నేపథ్యంలో దేశ రాజధాని ఢిల్లీలో కఠిన భద్రతా ఆంక్షలు విధించారు. శనివారం జంతర్ మంతర్ వద్ద జరగనున్న ఆందోళన దృష్ట్యా, నేటి రాత్రి 9 గంటల నుంచి 57 మెట్రో స్టేషన్లలో ప్రవేశ, నిష్క్రమణ ద్వారాలను మూసివేయనున్నట్లు ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ ప్రకటించింది. తదుపరి ఆదేశాలు వచ్చేవరకు ఈ ఆంక్షలు కొనసాగుతాయని స్పష్టం చేసింది.ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సీజేపీ ఈ నిరసనకు పిలుపునిచ్చింది. ఓటర్ల జాబితా సవరణలో అవకతవకలు జరిగాయని, "ఓట్ల దొంగతనం" జరిగిందని ఆ పార్టీ ఆరోపిస్తోంది.

ఈ నేపథ్యంలో నిరసనకారులు పెద్ద సంఖ్యలో సున్నిత ప్రాంతాలకు చేరుకునే అవకాశం ఉందని ఢిల్లీ పోలీసులు భావిస్తున్నారు. భద్రతా కారణాల దృష్ట్యా మెట్రో స్టేషన్లను మూసివేయాలని, అవసరమైతే రైళ్ల ఫ్రీక్వెన్సీని తగ్గించాలని పోలీసు శాఖ డీఎంఆర్‌సీని కోరింది. పోలీసుల అభ్యర్థన మేరకు డీఎంఆర్‌సీ ఈ నిర్ణయం తీసుకుంది. రాజీవ్ చౌక్, సెంట్రల్ సెక్రటేరియట్, పటేల్ చౌక్, జన్‌పథ్, న్యూఢిల్లీ, మండీ హౌస్, ఐటీఓ, సుప్రీం కోర్ట్, కశ్మీరీ గేట్, కరోల్ బాగ్, హౌజ్ ఖాస్, లాజ్‌పత్ నగర్, షాహదరా, రిఠాలా, రోహిణి వంటి కీలక స్టేషన్లతో పాటు మొత్తం 57 స్టేషన్లలో ఈ ఆంక్షలు అమలులో ఉంటాయి. అయితే, న్యూఢిల్లీ మెట్రో స్టేషన్ మినహా మిగతా స్టేషన్లలో ఇంటర్‌ఛేంజ్ సౌకర్యం అందుబాటులో ఉంటుందని అధికారులు వెల్లడించారు.

# భారత్ ప్రతిష్ఠకు మానవతా ప్రదీప్తి

విదేశాలలోని భారతీయులు తమ ఉద్యోగ బాధ్యతలను పరిపూర్ణ నిబద్ధత, నిండు నిజాయితీతో నిర్వహిస్తారు.. తోటి ఉద్యోగులైన ఇతర దేశాల వారికి ఆదర్శప్రాయంగా వ్యవహరిస్తారు. కర్తవ్య పాలనలో భారతీయ ఉద్యోగుల నిమగ్నతే ప్రపంచ దేశాలలో భారత్ పేరు ప్రతిష్ఠలను సదా పెంపొందిస్తోంది. ఎడారిలో ఒంటెలను కాసే కాపరి నుండి ఆకాశంలో విమానాన్ని నడిపే పైలట్ దాకా ప్రతి ప్రవాస భారతీయుడూ అంకితభావంతో పని చేస్తాడు. ఇటీవల ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఫ్లై దుబాయి విమాన సంఘటనలో భారతీయుడు అయిన ఆ విమాన పైలట్ స్మిత్ మచ్చర్ ప్రదర్శించిన సమయస్ఫూర్తి, చొరవ, తెగువతో భారతదేశ ప్రతిష్ఠ మరింత పెరిగింది. ఉగ్రవాద పెనుభూతానికి ఎదురొడ్డి స్మిత్ చాకచాక్యంగా వ్యవహరించిన తీరును యావత్ ప్రపంచమూ కొనియాడింది. అరబ్బు సంప్రదాయంలో సాధారణంగా నుదిటపై ముద్దాడడం అనేది గౌరవభావాన్ని వ్యక్తపరుస్తుంది. తండ్రితో సమానమైన వారి పట్ల మాత్రమే అరబ్బులు అటువంటి గౌరవభావాన్ని చూపుతారు. అందునా రాజకుటుంబీకులు కేవలం తమ తండ్రి సమానులు లేదా ఇస్లాం ధార్మిక విద్వాంసులకు మాత్రమే ఆ ఉదాత్త గౌరవాన్ని ఇస్తారు. విమాన ఘటనలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న స్మిత్‌ను పరామర్శించిన సందర్భంగా దుబాయి యువరాజు శేఖ్ హాందాన్ ఆయనను ఈ విధంగా ముద్దాడి తన అభినందనలు తెలిపారు. అత్యంత అతి అరుదైన ఈ గౌరవం ఒక్క స్మిత్‌కు మాత్రమే కాకుండా సమస్త భారతదేశానికీ దక్కినట్టు భావించాలి. అబుధాబి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న స్మిత్‌ను దుబాయి యువరాజు అక్కడకు వెళ్లి పరామర్శించడం ఇక్కడ ప్రత్యేకంగా ప్రస్తావించవల్సిన విషయం. దుబాయి, అబుధాబి రెండు వేర్వేరు రాజ్యాలు. ఈ రెండింటిని రెండు వేర్వేరు రాజకుటుంబాలు పరిపాలిస్తున్నాయి. స్మిత్ పని చేసే ఫ్లైదుబాయి సంస్థ దుబాయి కేంద్రంగా పని చేయడమే కాకుండా, దుబాయి రాజకుటుంబం యాజమాన్యంలో ఉంది. దుబాయి యువరాజు ఇరుగు పొరుగు దేశాలలో ఒక అధికారిక పని మీద పర్యటించడమనేది అరుదైన సన్నివేశమేనని చెప్పవచ్చు. 'ఆయన మా బృందంలో ఒక భాగం, మా దేశ చరిత్రలో ఒక భాగం కావడం మాకు గర్వకారణం' అని దుబాయి యువరాజు తన సామాజిక మాధ్యమ ఖాతాలో స్మిత్‌ను కొనియాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అబుధాబి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పైలట్ స్మిత్‌తో విడియో కాల్‌లో మాట్లాడుతూ 'మీరు ఒక క్షణంలో తీసుకున్న పలు నిర్ణయాలు అనేక మంది ప్రాణాలను రక్షించాయి' అని ఆ సాహసోపేత భారతీయుడి సమయస్ఫూర్తిని ప్రశంసించారు. అత్యవసరంగా విమానం క్రిందకు దిగిన కొన్ని నిమిషాలలోపే ఆ ఘటనను ఉగ్రవాద చర్యగా ఇజ్రాయిల్ ప్రభుత్వం ప్రకటించగా, ఈ ఘటనతో ఉగ్రవాద బృందాలకు సంబంధం ఉందా లేదా అన్న విషయమై దర్యాప్తు చేస్తున్నట్టు యునైటెడ్ అరబ్ ఏమిరేట్స్ ప్రభుత్వం వెల్లడించింది. ఫ్లై దుబాయి విమాన ఘటనను అంతర్జాతీయ మీడియా ప్రముఖంగా ప్రస్తావించిన తర్వాత రాత్రివేళ సౌదీ అరేబియాలోని భారత్ ఎంబసీ తమ దేశ పౌరుడైన పైలట్ గాయపడి చికిత్స పొందుతున్నట్లుగా 'ఎక్స్' వేదికగా వెల్లడించింది. సున్నితమైన ఈ ఘటనపై గల్ఫ్ మీడియా అత్యంత జాగ్రత్తగా స్పందించింది.జోర్డాన్, ఇజ్రాయిల్, సౌదీ అరేబియా సరిహద్దుల మధ్య సంభవించిన ఫ్లైదుబాయి విమాన సంఘటనపై ఒక్కసారిగా మధ్యప్రాచ్యంతో పాటు సమస్త ప్రపంచ దేశాలూ ఉలిక్కిపడ్డాయి. ఇరాన్‌పై అమెరికాఇజ్రాయిల్ దాడులతో ఉద్రిక్తతలు నెలకొని ఉన్న నేపథ్యంలో ఈ విమాన సంఘటన అనేక సవాళ్ళను విసిరింది. ఇజ్రాయిల్, అమెరికా దేశాధినేతల దుందుడుకు చర్యలతో మధ్యప్రాచ్య దేశాలు తీవ్ర సంక్షోభంలో ఉన్నాయని అరబ్బులు భావిస్తున్న వేళ, ఇజ్రాయిల్‌తో ముడిపడి ఉన్న ఈ విమాన ఘటన చోటుచేసుకున్నది. అబ్రహం ఒడంబడిక తర్వాత దుబాయి మీదుగా ఇజ్రాయిల్‌కు విమానయానం సునాయాసమయింది. ప్రతి రోజూ పది ఫ్లైదుబాయి విమానాలు దుబాయి నుంచి ఇజ్రాయిల్‌కు రాకపోకలు సాగిస్తున్నాయి. అయితే ఈ సంఘటన అనంతరం ఇజ్రాయిల్‌కు తన విమాన సర్వీసులను ఫ్లైదుబాయి నిలిపివేసింది. మధ్యప్రాచ్య దేశాలలో అనేక సవాళ్ళను సంధించిన ఈ విమాన సంఘటనలో పైలట్ స్మిత్ సమయస్ఫూర్తి ఈ ప్రాంతంలోని ప్రవాస భారతీయుల ఉద్యోగ నిష్ఠను ప్రతిబింబించింది.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com